Postel No. MBN/08/2016-2018



పురాతనమైన సమస్తరోగాలకు
ఆయుర్వేద చికిత్స
మూల వ్యాధి, తెల్లమచ్చలు,పక్షవాతములతోపాటు అన్ని రకాల నొప్పులకు వనమూలికలతో వైద్యంచేయబడును.
శ్రీ దత్తత్రిలింగేశ్వరామాలయము
నారాయణపేట రోడు,ఊట్కూర్‌మండలం
మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895


# వార్తాతరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar సంపుటి :24 సంచిక :248 సంపాదకులు: కోటకొండ ఎడ్ల విజయరాజు మంగళవారం 30 డిసెంబర్ 2025 పేజీలు :12 వేల రూ5 /-




# సంపాదకీయం

## ప్రజాస్వామ్యం పరిఢవిల్లేనా?

ప్రజాస్వామ్య సౌధం నాలుగు స్తంభాలపై నిలిచి ఉంది. చట్టసభలు, కార్యనిర్వాహక శాఖ, న్యాయ వ్యవస, మీడియా. ఈ నాలుగు స్తంభాలలో ముఖ్యమైన చట్టసభలకు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరపవలసిన బాధ్యత ఎన్నికల కమిషన్, ప్రభుత్వాలదే. ముఖ్యంగా లోక్‌సభ శాసనసభలకు ఐదేళ్లకొకసారి లేదా కాస్త ముందుగా గాని ఎన్నికలు నిర్వహిస్తుండగా మిగిలిన స్థానిక సంస్థలను నిర్లక్ష్యం చేస్తూ నిర్వీర్యం చేస్తున్నారు. ఐదేళ్లు నిండిన తర్వాత వీటికి ప్రత్యేక అధికారులు నియమించి పాలన సాగిస్తున్నారే కానీ ఏదో ఒక కుంటిసాకుతో వాటికి ఎన్నికలు జరపడం లేదు. ఫలితంగా వాటికి రావలసిన కేంద్ర నిధులు విడుదల కాక అభివృద్ధి పడకేస్తున్న పరిస్థితి నెలకొంది. ఎన్నికలంటే రాజకీయ పార్టీలకు ఎక్కడలేని ఉత్సాహం వస్తుంది. ఏదో విధంగా అబద్ధపు ప్రచారాల తోనూ, అలవికాని హామీలతోనూ ఓటర్లను ఆకర్షించవచ్చు. తమ ఓటు షేర్ పెంచుకునే ప్రయత్నం చేయవచ్చు. అధికార పక్షం బలప్రదర్శనకు, అంతో ఇంతో అధికార దుర్వినియోగానికి మంచి అవకాశం. కాగా ప్రతిపక్షాలకు విమర్శల బాణాలు సంధించడానికి, అధికార పక్షాన్ని ఇరుకున పెట్టే దానికి సువర్ణ అవకాశం. పోటీ చేసే అభ్యర్థులకు నోటిఫికేషన్ విడుదలైన నాటి నుండి ఫలితాల ప్రకటన వరకు గొప్ప టెన్షన్. తెగించి ఖర్చు చేస్తున్నా అందుకు అనుకూలమైన ఫలితం వస్తుందో లేదో అన్న ఆందోళన వారిని ఆవహించి ఉంటుంది. ఎన్నికల కమిషన్ కంటపడకుండా ఖర్చు చేయాలి. అందరినీ 'సంతృప్తి' పరచుకుంటూ పోవడం అతడికి అత్యవసరం. ఈ మహా ప్రక్రియలో చివరి బకరా ఓటరు. ఆశించి భంగపడటం అతడి నైజం. అందుకే ఈ మధ్య అభివృద్ధి జరుగుతుందని, తమ జీవితాలు బాగుపడతాయని సగటు ఓటరు విశ్వసించడం లేదు. ఎన్నికల సమయంలో అభ్యర్థులు ఇచ్చే సొమ్మునే ఆశిస్తున్నాడు, దానికి ఆశపడుతున్నాడు. మన వ్యవస్థలో ఎన్నికల అక్రమాలు, నిబంధనల అతిక్రమణ గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. పోటీ అభ్యర్థులను బెదిరించడం, లొంగదీసుకునే ప్రయత్నం చేయడం, కొంతమంది అభ్యర్థులతో లోపాయకారి ఒప్పందాలు నేటి ఎన్నికల ప్రక్రియలో భాగమయ్యాయి. ముఖ్యంగా ఎన్నికల ముందు రోజు జరిగే అక్రమాలకు, దుర్మార్గాలకు అంతులేకుండాపోయింది. పోలింగ్‌నాడు కూడా ఓటరుకు తన ఓటు తాను వేసేంతవరకు నమ్మకం లేదు. అంటే ప్రతిచోట ఎన్నికల ప్రక్రియ అపహాస్యం అవుతుండగా ప్రజాస్వామ్యంపై విశ్వాసం సన్నగిల్లుతున్నది. ప్రజాస్వామ్యం ధనస్వామ్యంగా మారుతున్నది. జాతీయ స్థాయిలో కార్పొరేట్లు తమకు అనుకూలమైన ప్రభుత్వాల కోసం వందల వేల కోట్లు పార్టీలకు విరాళాలు ఇస్తూ ప్రజాస్వామ్యాన్ని పరిహసిస్తున్నాయి. గతంలో పెద్ద పదవులకు అంటే ఎంపి, ఎంఎల్ఎ లాంటి వాటికి విదేశాలలో ఉన్న వారు సైతం దేశానికి వచ్చి ఏదో ఒక పార్టీ టికెట్ సంపాదించి పోటీ చేయడం పదవులు అనుభవించడం మనకు అనుభవమే. ఈసారి సర్పంచ్ ఎన్నికలకు అభ్యర్థులు విదేశాల నుండి 'దిగుమతి' అవుతున్నారు. కొంతమంది తమ ఉద్యోగాలకు రాజీనామా చేసి లేదా పదవి విరమణ చేసి మరీ ఈ సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేశారు. అంటే వారికి 'సేవా తత్పరత' ఎక్కువవుతున్నది. మాతృభూమిని అభివృద్ధి చేయడానికి కంకణం కట్టుకున్నట్లు వారు చెప్పుకోవడం సంతోషమే. కానీ అది ఐదేళ్ల తర్వాత ఆ గ్రామ ప్రజలు ఇవ్వవలసిన తీర్పు మాత్రమే. మన దగ్గర మహిళా అభ్యర్థులు పదవులకు ఎంపికైనా కానీ వారి 'మగమహారాజు'లే పరిపాలిస్తుంటారు. అనధికార పరిపాలకులుగా చలామణి అవుతుంటారు. పదవులు మహిళలకు, అధికారాలు వారి భర్తలకు. కొన్ని సందర్భాలలో సమావేశాలకు సైతం వారి భర్తలే హాజరై చర్చల్లో పాల్గొంటూ నిర్ణయాత్మక శక్తిగా వ్యవహరించడం శోచనీయం. మాటల్లోని మహిళాభ్యున్నతి గడప దాటడం లేదు. తరతరాలుగా జీర్ణించుకొని పోయిన పురుషాధిక్యం సమాజంలో మహిళలకు అడుగడుగునా ఆటంకాలు ఏర్పరచుతూ తమ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూనే ఉంది. కొన్నిచోట్ల దళిత గిరిజన సర్పంచులపై ఆ గ్రామంలోని ఆధిపత్య కులాలు తమ పెత్తనం చెలాయిస్తుండటం చూస్తూనే ఉన్నాం. కొంతమంది మంత్రులు, ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రులు తమ నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ ఇతర నియోజకవర్గాలను చిన్నచూపు చూస్తారు లేదా నిర్లక్ష్యం చేస్తారు. వీరు రాష్ట్రం మొత్తానికి లేదా దేశం మొత్తానికి బాధ్యులు అనే విషయం మరవడం బాధాకరం. పదవి స్వీకారం నాడు ఏ వ్యక్తికి, ప్రాంతానికి అనుచితంగా లేదా పక్షపాతంతో వ్యవహరించబోమని దైవసాక్షిగా ప్రమాణం చేస్తారు. ప్రజలు ప్రశ్నించడం మానుకున్నారు. ప్రశ్నించిన వాడి ఉనికి ప్రశ్నార్థకమవుతున్నది. అందుకే అవినీతికి అంతులేకుండా పోతున్నది. న్యాయం అందడానికి, పొందడానికి కాలము, డబ్బు ఖర్చవుతున్నాయి. సామాన్యుడి సహనానికి పరీక్షగా మారింది. రాజకీయాలలో డబ్బు జోక్యం ఎక్కువైంది. అందుకే గతంలో లాయర్లు, డాక్టర్లు, ఉపాధ్యాయులు, మేధావులు, సంఘ సంస్కర్తలు రాజకీయాలు నడపగా నేడు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, మద్యం వ్యాపారులు, నేరచరితులు రాజకీయాలను ఆక్రమించారు, విలువలను పాతరేశారు. ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు కూడా రాజకీయాల పట్ల ఆకర్షితులవుతున్నారే కానీ వాటిని ప్రక్షాళన చేయలేకపోతున్నారు. అందులో విజయం సాధించలేకపోతున్నారు. రేపటి తరానికి దిశానిర్దేశం చేయలేకపోతున్నారు. రాజకీయ నాయకులకు, ఉద్యోగులకు లాగా ఒక నిర్దిష్టమైన అర్హత లేకపోవడం ఈ వ్యవస్థ దురదృష్టం. ఓటుకు ఈసారి గిరాకీ మరీ పెరిగింది. దూరతీరాలలో ఉన్న వారు సైతం తమ సొంత ఊరుకొచ్చి ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు అభ్యర్థుల ఖర్చుతో. ఒక పెద్ద మనిషి ప్రత్యేకించి విదేశాల నుండి విమానంలో విచ్చేసి తన హక్కును కాపాడుకొని ఓటు విలువ తెలియజేశాడు. నిన్నమొన్నటి ఎన్నికలలో ఒకచోట ఒక ఓటు విలువ 40 వేలు పలికినట్లుగా చదివాం. కొన్ని చోట్ల కోట్లు చేతులు మారుతున్నట్టుగా చదువుతున్నాం. అంతో ఇంతో ఈ దేశంలో ఎన్నికల సంస్కరణలకు శ్రీకారం చుట్టిన టిఎన్ శేషన్ సదాస్మరణీయుడు. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ దేశంలో జిల్లాకు ఒక శేషన్ కూడా సరిపోడేమో! ఆ పిల్లిమెడలో గంటకట్టేది ఎవరో? ఆశగా ఎదురు చూద్దాం. ఇక గ్రామాల్లో శాంతి నెలకొంటుందని, అవి అభివృద్ధి పథంలో సాగుతాయని కోరుకుందాం.

# నేడు విక్రమ్ సారాభాయి వర్ధంతి

## భారత అంతరిక్ష పితామహుడు విక్రమ్ సారాభాయి

విక్రమ్ సారాభాయి భారత అంతరిక్ష పరిశోధనకు మూల పురుషుడు. అందుకే ఈయన పేరుమీద అంటే విక్రమ్ సారాభాయ్ అంతరిక్ష పరిశోధనా కేంద్రం ఉంది. ఇది భారత అంతరిక్ష పరిశోధనా సంస్థకు చెందిన ప్రధాన కేంద్రం. ఇది భారత ఉపగ్రహ కార్యక్రమానికి చెందిన అంతరిక్ష వాహనాల (శాటిలైట్స్)ను తయారు చేస్తుంది. ఈ కేంద్రం కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురంలో ఉంది. ఈ కేంద్రం 1962 లో తుంబా ఈక్వటోరియల్ రాకెట్ లాంచింగ్ స్టేషనుగా మొదలైంది. 1971 డిసెంబరు 30న భారత అంతరిక్ష కార్యక్రమ పితామహుడైన డా. విక్రం సారాభాయ్ మరణం తర్వాత, ఈ కేంద్రానికి ఆయన పేరు పెట్టారు. ఈ కేంద్రంలోనే సౌండింగు రాకెట్లు, రోహిణి, మేనక లాంచర్లు, ఎస్సెల్వీ, ఏఎస్సెల్వీ, పిఎస్ఎల్వి, జిఎస్ఎల్వి మార్క్ 3 మొదలైన వాహక నౌకల రూపకల్పన కేంద్రమిది. విక్రమ్ సారాభాయి గత 1919 ఆగస్టు 12వ తేదీన గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాదులో జన్మించారు. వారి కుటుంబం ధనవంతులైన వ్యాపారస్తుల కుటుంబం. ఆయన తండ్రి అంబాలాల్ సారాభాయ్ అక్కడ పేరు పొందిన పారిశ్రామికవేత్త. ఆయనకు అక్కడ ఎన్నో మిల్లులు ఉండేవి. అంబాలాల్, సరళా దేవి దంపతులకు కలిగిన ఎనిమిది మంది సంతానంలో విక్రం సారాభాయ్ ఒకడు. తన ఎనిమిది మంది పిల్లలను చదివించడానికి విక్రం సారాభాయి తల్లి మాంటిస్సోరీ తరహాలో ఒక ప్రైవేటు పాఠశాలను ఏర్పాటు చేసింది. వీరి కుటుంబం స్వాతంత్ర్యోద్యమంలో క్రియాశీలకంగా పాల్గొంటూ ఉండటం మూలాన వారింటికి




మహాత్మాగాంధీ, మోతీలాల్ నెహ్రూ, రవీంద్రనాథ్ ఠాగూర్, మరియు జవహర్‌లాల్ నెహ్రూ మొదలైన ఎంతో మంది ప్రముఖులు తరచూ వస్తూ ఉండేవారు. వీరు విక్రం సారాభాయ్ వ్యక్తిత్వాన్ని ఎంతగానో ప్రభావితం చేశారు. అహమ్మదాబాదులోని గుజరాత్ కళాశాలలో మెట్రిక్ విద్యను పూర్తి చేసుకున్న విక్రమ్ సారాభాయ్... తరువాత పై చదువుల కోసం ఇంగ్లండులోని కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయానికి వెళ్లారు. 1940వ సంవత్సరంలో అక్కడ నాచురల్ సైన్సెస్‌లో, ట్రిపోస్‌లో ఉత్తీర్ణులయ్యారు. ఆ సమయంలో రెండవ ప్రపంచయుద్ధం ప్రారంభం కావటంతో భారతదేశానికి తిరిగివచ్చిన విక్రమ్ సారాభాయ్... బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌లో సర్ సీ.వీ.రామన్ పర్యవేక్షణలో కాస్మిక్ కిరణాలపై పరిశోధన మొదలుపెట్టారు. తదనంతరం రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత 1945వ సంవత్సరంలో తిరిగి కేంబ్రిడ్జి యూనివర్సిటీకి వెళ్లి పీహెచ్‌డీ పట్టాను సాధించుకుని 1947లో తిరిగి భారత్ చేరుకున్నారు. 1957లో రష్యా మొట్టమొదటి శాటిలైట్ అయిన స్పుత్నిక్‌ను ప్రయోగించినపుడు... భారత భవిష్యత్ అవసరాలకు శాటిలైట్ల అవసరం గురించి ఎంతో విషయ సేకరణ చేయటమేగాకుండా, ఆ శాటిలైట్ యొక్క ఆవశ్యకతను అప్పటి ప్రధానమంత్రి అయిన జవహర్‌లాల్ నెహ్రూకు వివరించి, ఆయనను ఒప్పించారు. ఆ పిమ్మట భారత అణుశక్తి వ్యవస్థ పితామహుడైన హోమీ బాబా పర్యవేక్షణలో ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పేస్ రీసెర్చ్ (ఐఎన్‌సీఓఎస్‌పీఏఆర్) సెంటర్‌ను ఆయన ఏర్పాటు చేశారు. తదనంతరం ఆయన ఆదర్శాలకు అనుగుణంగా ఇస్రో ఎన్నో విజయాలను సాధించి భారతదేశ ఖ్యాతిని ఇనుమడింపచేసింది. 'భారత అంతరిక్ష రంగ పితామహుడు'గా కీర్తి గడించిన సారాభాయ్ సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయనను 1962లో శాంతి స్వరూప్ భట్నగర్ అవార్డుతో, 1966లో పద్మ భూషణ్ అవార్డుతో సత్కరించింది. జాతీయ స్థాయిలోను, అంతర్జాతీయంగానూ అర్థవంతమైన పాత్ర పోషించగలగాలంటే, ఆధునిక శాస్త్ర విజ్ఞానాన్ని మానవ సమాజ సమస్యల పరిష్కారానికి ఉపయోగించుకోవడంలో మనం ఎవరికీ తీసిపోకుండా ఉండాలని చెప్పి, ఆ దిశగా కృషి చేసిన సారాభాయ్ 1971, డిసెంబరు 30వ తేదీన పరమపదించారు.

# టూరిజం, రిపబ్లిక్ డే లక్ష్యాలపై దృష్టి

**శ్రీనగర్, డిసెంబర్ 29:** న్యూ ఇయర్ రాబతోంది. కొద్ది రోజులోల వసంత కాలం వస్తుంది. ప్రస్తుతం జమ్మూ కశ్మీర్ మంచుతో అందాలు సంతరించుకుంది. ఈ తరుణంలో ఉగ్ర కదలికలు ఆందోళన కలిగిస్తున్నయి. సరిహద్దులో చొరబాటుల పెరుగుతున్నాయి. ప్రముఖ ఉగ్రవాదుల కదలికలతో హై అలర్ట్ నెలకొంది. టూరిజం సీజన్‌లో పహల్గాం లాంటి దాడులు జరపాలని ఉగ్రవాదులు కుట్రలు పన్నుతున్నారని ఇంటెలిజెన్స్ సమాచారం. అనంత్‌నాగ్ ప్రాంతంలో లతీఫ్ భట్ కదలికలను నిఘా వర్గాలు గుర్తించాయి. అతని దృశ్యాలు సీసీటీవీ ఫుటేజ్‌లో నమోదయ్యాయి. మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్‌గా ఉన్న లతీఫ్, కశ్మీర్ రెవల్యూషనరీ ఆర్మీలో కీలక నాయకుడు. అతనితోపాటు పాకిస్తాన్‌కు చెందిన హంజుల్లా కూడా సరిహద్దు దాటి భారీ కుట్రలు అమలు చేయడానికి చేరుకున్నాడని అనుమానం. ఈ ఇద్దరూ నెల రోజులుగా కశ్మీర్‌లో తిరుగుతూ తరచూ స్థావరాలు మారుస్తున్నారు. వారికి స్థానిక సహకారం ఉందా అని భద్రతా సంస్థలు దర్యాప్తు చేస్తున్నాయి. లష్కర్ ఎతోయిబా అనుబంధ సంస్థలు ఈ కార్యకలాపాలకు మద్దతు ఇస్తున్నాయని నిఘా సమాచారం. ఎల్‌లోసీ దగ్గర 80 గ్రామాల్లో భద్రతా దళాలు తీవ్ర తనిఖీలు చేపట్టాయి. 40 మంది పాకిస్తాన్ ఉగ్రవాదులు చొరబడినట్లు సమాచారం చేరుకుని, ఆర్మీ, సీఆర్‌పీఎఫ్, బీఎస్ఎఫ్, జెకె పోలీసు బలగాలు కలిసి గాలిపు చేపట్టాయి. ఎన్‌గర్ ప్రాంతంలో కూడా ఇదే రీతి చర్యలు. శీతాకాల వాతావరణం చొరబాట్లకు అనుకూలంగా ఉండటంతో, పాక్ ఐఎస్ఐ మద్దతుతో మరిన్ని ఆక్రమణలు జరగవచ్చని నిఘా వర్గాలు హెచ్చరిస్తున్నాయి. కొన్ని రోజుల క్రితం పాకిస్తాన్ 72 టెర్రర్ లాంచ్ ప్యాడ్లను పునఃస్థాపించడం ఈ కార్యకలాపాలకు సంకేతం. టూరిస్టు సీజన్ ప్రారంభానికి ఉగ్రవాదుల కదలికలు పెద్ద సవాల్. పహల్గాం లాంటి ప్రసిద్ధ ప్రదేశాల్లో దాడులు రూపొందించాలని ఉగ్రవాదులు ప్రణాబద్ధులవుతున్నారు. రిపబ్లిక్ డే వేడుకలను కూడా టార్గెట్ చేసే అవకాశం గుర్తించారు నిఘా వర్గాలు. భద్రతా దళాలు టూరిస్టు కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టాయి. ఈ చర్యలతో ప్రజలకు ఇబ్బంది జరిగినా, భద్రతను ప్రాధాన్యత ఇచ్చారు. ఈ కదలికలు ప్రాంతీయ స్థిరత్వాన్ని బెదిరిస్తున్నాయి. పాకిస్తాన్ మద్దతు, స్థానిక సహకారాలు గుర్తించి కట్టడి చర్యలు తీసుకోవాలి. ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్‌ను బలోపేతం చేసి, సరిహద్దు రక్షణను మెరుగుపరచడం కీలకం.

# పాకిస్తాన్ లో ఆపరేషన్ ధురంధర టెన్షన్..

దురంధర్.. భారత్ సృష్టించిన దురంధర్‌లు పాకిస్తాన్‌లో అలజడి సృష్టిస్తున్నారు. అల్లకల్లోలం సృష్టిస్తున్నారు. ఆందోళనలు రేకెత్తిస్తున్నారు. భయం పుట్టిస్తున్నారు. ఇది పాకిస్తాన్‌లో జరుగుతోంది. భారత్‌లో కూడా దురంధరుడి యాక్షన్స్ నడుస్తున్నాయి. దురంధర్ ఇటీవల వచ్చిన సినిమా. భారత దేశం విదేశీ గడ్డపై ఏరకంగా ఆపరేషన్లు నిర్వహిస్తుందో తెలుపుతూ వాస్తవానికి ఊహను జోడించి తీసిన సిరిమా. ఇప్పటి వరకు రూ900 కట్ల కొల్లగొట్టింది. ఈ సినిమాను ఆరు ముస్లిం దేశాలు నిషేధించాయి. నిషేధం ఉన్నా రూ.900 కోట్ల ఆదాయం సంపాదించింది. పాకిస్తాన్‌లో నిషేధం ఉన్నా.. 20 లక్షల మంది చట్టవిరుద్ధంగా డౌన్‌లోడ్ చేసి చూశారు. ఈ సినిమా దేశీయ హీరోయిజంను ప్రదర్శించడంతో పొరుగు దేశంలో ఆందోళనలు, భుజాలు తడుముకునే స్థితి నెలకొంది. నిషేధం ఉన్నా సినిమా ప్రజల మనసులో చేరి, పాకిస్తానీల్లో దేశ విధానాలపై ప్రశ్నలు లేవనెత్తింది. చట్టవిరుద్ధ మార్గాల ద్వారా చూసినవారు సంఖ్య పెరగడంతో, భారత ఆపరేషన్ల శక్తిని




గుర్తించారు. ఈ ఫెనామెనా సినిమా ప్రభావాన్ని రెట్టింపు చేసింది. వాస్తవ ఘటనలకు కల్పిత భాగాలు జోడించి తీర్చిన ఈ చిత్రం, పొరుగు దేశంలో మానసిక ఒత్తిడిని పెంచుతోంది. దశాబ్దాలుగా ఇండస్ట్రీని ఆధిపత్యం చేసిన ముగ్గురు ఖాన్ స్టార్లు ఇప్పుడు కంగారుపడుతున్నారు. ఈద్ రిలీజ్‌లకు పేరుగాంచిన ఒకరు 2026 సినిమాను పోస్ట్‌పోన్ చేశారు. మరొకరు ఏడాది బ్రేక్ ప్రకటించారు. మూడో ఖాన్ నాలుగేళ్ల ప్రాజెక్ట్‌తో రెండేళ్లు మౌనంగా ఉంటాడు. మాఫియా ప్రభావంతో దేశ రహస్యాలను దెబ్బతీసే చిత్రాలు తీశారని విమర్శించిన ఒక నటుడు, ప్రేక్షకుల జవాబుతో తిరిగి సరిదిద్దుకుంటున్నాడు. కశ్మీర్ ఫైల్స్, కేరళ ఫైల్స్, ఊరి వంటి చిత్రాల స్ఫూర్తితో 'దురంధర్' వచ్చింది. ఆదిత్య ధావల్ దర్శకత్వంలో టాప్ హీరో హీరోయిజం చూపించిన ఈ సినిమా, రహస్య సంస్థల త్యాగాలను హైలైట్ చేసింది. సాధారణ దర్శకులు టాప్ లిస్ట్‌లో చేరడంతో, కథల ఎంపికలో మార్పు సంభవిస్తోంది. మత సంబంధిత మాఫియా ప్రభావం తగ్గే అవకాశం కనిపిస్తోంది. దశాబ్దాల మాఫియా ఆధిపత్యానికి ఈ జాతీయవాద చిత్రాలు అడ్డుకట్ట వేస్తున్నాయి. దుబాయ్, కరాచీ నుంచి వచ్చే ఒత్తిడులు తగ్గుతూ, కథలు పేట్రియటిక్ టోన్‌తో మారుతున్నాయి. ఈ ధోరణి కొనసాగితే, బాలీవుడ్‌లో కొత్త యుగం ప్రారంభమవుతుంది. ప్రేక్షకుల మద్దతు ఈ మార్పును మరింత బలోపేతం చేస్తోంది.

# నూతన సంవత్సరం ఆనందంగా మొదలవ్వాలి

### నిర్లక్ష్యం వల్ల విషాదంగా మారకూడదు.

### జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

### వేడుకల పేరుతో ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే ఉపేక్షించం.

### జిల్లా వ్యాప్తంగా పటిష్ట పోలీస్ బందోబస్త్, పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు

**జగిత్యాల టౌన్ :** ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా పోలీసు యంత్రాంగం పక్కా కార్యాచరణతో ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. పిల్లలు, పెద్దలు అందరూ కుటుంబ సభ్యులతో కలిసి తమ ఇండ్లలోనే నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఎస్పి సోమవారం విజ్ఞప్తి చేశారు. నూతన సంవత్సరం ఆనందంగా ప్రారంభం కావాలి గాని, నిర్లక్ష్యం వల్ల విషాదంగా మారకూడదని ఎస్పీ పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా డిసెంబర్ 31వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి జిల్లా పోలీస్ యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉండి, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నిరంతర పెట్రోలింగ్‌తో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలీసుల అనుమతి లేకుండా ఎక్కడా నూతన సంవత్సర కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పోలీసుల సూచనలు, నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమాలు ప్రజ జీవనానికి భంగం కలిగించే విదంగా ఉంటే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని, డీజే లు నిషేధమని, వినియోగిస్తే సీజ్ చేసి, కేసులు నమోదు చేస్తామని, మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరమని, వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడంతో పాటు జైలు శిక్ష విధించబడుతుందని, ఇల్లు, ప్రవేట్ ఆస్తులపై, వీధి దీపాల పై రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం, మహిళలను ఇబ్బంది పెట్టిన, అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన




చర్యలు తీసుకుంటామని, న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలని, మైనర్లకు మద్యం అమ్మకూడదని, బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడుతామని, మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తామని ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.

Postel No. MBN/08/2016-2018



పురాతనమైన సమస్తరోగాలకు
ఆయుర్వేద చికిత్స
మూల వ్యాధి, తెల్లమచ్చలు,చర్మవ్యాధులతోపాటు అన్ని రకాల నొప్పులకు పసమూలికలతో వైద్యంచేయబడును.
శ్రీ దత్తత్రిలింగేశ్వరామాలయము
నారాయణపేట రోడ్డు,ఊట్కూర్‌మండలం
మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895



# వార్తాతరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar సంపుటి :24 సంచిక :248 సంపాదకులు: కోటకొండ ఎడ్ల విజయరాజు మంగళవారం 30 డిసెంబర్ 2025 పేజీలు :12 వెల రూ5 /-


## కొత్త ఏడాదిలో సేమ్ జోష్...

**హైదరాబాద్, డిసెంబర్ 29:**తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయింది. రెండో ఏడాది పాలనపై ప్రజలు అనేక అంచనాలు పెట్టుకున్నారు. ఆమేరకు పాలన అందించలేకపోయినా.. పార్టీకి ఈ ఏడాది కూడా బాగా కలిసి వచ్చింది. 2025లో ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పథకం ప్రారంభించారు. ఇక జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు, పంచాయతీ ఎన్నికల్లో పార్టీ విజయం సాధించింది. దీంతో పార్టీపై ప్రజల్లో పెద్దగా వ్యతిరేకత లేదు అన్న భావన హస్తం నేతల్లో నెలకొంది.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు



తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వం 2025 ప్రారంభంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించింది. మొదట స్థలం ఉండి ఇల్లు లేనివారిని ఎంపిక చేశారు. నియోజకవర్గానికి 3500 చొప్పున 119 నియోజకవర్గాల్లో లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేశారు. దీంతో లబ్ధిదారుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఇక ఈ ఏడాది ఉగాది నుంచి రేషన్‌కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ ప్రారంభించారు. దీంతో లబ్ధిదారుల్లో సంతోషం కనిపిస్తోంది. ఇదే ఏడాది కొత్త రేషన్‌కార్డుల జారీ మొదలు - మిగతా5లో

## 32.98 లక్షల మందికి ఇళ్లు రద్దు...

**ఖమ్మం, డిసెంబర్ 29:**తెలంగాణ ప్రభుత్వం నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు 'ఇందిరమ్మ ఇళ్ల' పథకాన్ని వేగవంతం చేసింది. రాబోయే రెండేళ్లలో 9 లక్షల ఇళ్లను అర్హులైన ఎల్-1 జాబితాలోని లబ్ధిదారులకు మంజూరు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. సొంత స్థలం ఉండి ఇల్లు లేని వారికి ప్రాధాన్యత ఇస్తూ, మిగిలిన వారికి తర్వాతి దశల్లో అవకాశం కల్పించనుంది. అయితే ఎల్-3 జాబితాలోని దాదాపు 32.98 లక్షల ఇండ్లను రద్దు చేసేందుకు యోచిస్తోంది.తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ ఇళ్ల' పథకం కార్యాచరణ వేగవంతమైంది. రాబోయే రెండేళ్లలో అర్హులైన లబ్ధిదారులకు పెద్ద ఎత్తున ఇళ్లను మంజూరు చేసేందుకు యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. ఈ పథకంలో భాగంగా ఏడాదికి 4.50 లక్షల ఇళ్ల చొప్పున.. రెండు సంవత్సరాల్లో మొత్తం 9 లక్షల ఇళ్లను పంపిణీ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే.. ఈ ప్రాధాన్యతను కేవలం ఎల్-1 జాబితాలో ఉన్న



లబ్ధిదారులకే పరిమితం చేయాలని నిర్ణయించడం గమనార్హం.ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం మొత్తం 77,68,134 దరఖాస్తులు వచ్చాయి. ఇంటింటి కుటుంబ సర్వే ద్వారా ప్రభుత్వం వీటిని నిశితంగా పరిశీలించి మూడు వర్గాలుగా (ఎల్-1, ఎల్-2, ఎల్-3) విభజించింది. సొంత స్థలం ఉండి, నివసించడానికి ఇల్లు లేని అత్యంత - మిగతా5లో

## డబ్బుల కోసం జీహెచ్‌ఎంసీని అడ్డగోలుగా విభజించారు

### బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్..

**హైదరాబాద్ డిసెంబర్ 29:**జీహెచ్‌ఎంసీని అడ్డగోలుగా విభజించారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. జీహెచ్‌ఎంసీ డీలిమిటేషన్ కేవలం డబ్బుల కోసం చేస్తున్నదనే అని అన్నారు. మర్చంట్ బ్యాంకర్ బ్రోకర్ చెప్పినట్లుగా రేవంత్ రెడ్డి చేస్తున్నారని మండిపడ్డారు.అసెంబ్లీలో



మీడియాతో కేటీఆర్ చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. జీహెచ్‌ఎంసీని మూడు ముక్కలు చేస్తున్నారని మండిపడ్డారు. ఫోర్త్ సిటీ అని పెట్టాడని.. దాన్ని కూడా తొందరలో ఏదో కార్పొరేషన్ చేస్తాడు కావచ్చని ఎద్దేవా చేశారు. ఏం చేసినా - మిగతా5లో

## కేటీఆర్ తీరుపై కాంగ్రెస్ విమర్శలు..

**హైదరాబాద్, డిసెంబర్ 29:**తెలంగాణ అసెంబ్లీలో సోమవారం నాడు అత్యంత ఆసక్తికరమైన, హుందాతనంతో కూడిన సన్నివేశం చోటుచేసుకుంది. అదే సమయంలో జరిగిన ఘటన రాజకీయంగా హాట్ టాపిక్ అవుతోంది. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలోకి వచ్చిన సందర్భంలో ప్రతిపక్ష నేత, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ వద్దకు వెళ్లి ఆయన యోగక్షేమాలను సరదాగా పలకరించారు. తెలంగాణకు తొలి ముఖ్యమంత్రిగా రెండు సార్లు బాధ్యతలు నిర్వహించిన అనుభవం ఉన్నప్పటికీ, కేసీఆర్ తన సంస్కారాన్ని చాటుకుంటూ రేవంత్ రెడ్డి రాకను గమనించి వెంటనే లేచి నిలబడి ప్రతి నమస్కారం చేశారు. రేవంత్ రెడ్డికి స్వయంగా షేక్ హ్యాండ్ ఇచ్చి తన హుందాతనాన్ని ప్రదర్శించారు. రాజకీయ విభేదాలను పక్కన పెట్టి, మరొకరి హోదాను గౌరవించుకుంటూ సాగిన ఈ



అరుదైన కలయిక సభలో అందరి దృష్టిని ఆకర్షించింది. రేవంత్ రెడ్డి చూపిన మర్యాద, కేసీఆర్ స్పందించిన తీరుపై ప్రస్తుతం సర్వత్రా - మిగతా5లో



## ఫోన్ ట్యాపింగ్ కేసులో తెరపైకి సంధ్య శ్రీధర్ రావు

**హైదరాబాద్, డిసెంబర్ 29:**భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కీలకమైన వ్యక్తుల ఫోన్ లు ట్యాప్ చేసినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం ఈ కేసును దర్యాప్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో నాడు ఇంటిలిజెన్స్ భాగంలో కీలకంగా పనిచేసిన ప్రభాకర్ రావు, భుజంగరావు, రాధా కిషన్ రావు, తిరుపతన్న ను అనేక దఫాలుగా ప్రత్యేక దర్యాప్తు బృందం విచారించింది. వీరు మాత్రమే కాకుండా ఓ మీడియా సంస్థను నిర్వహిస్తున్న శ్రవణ్ రావు అనే వ్యక్తిని కూడా విచారించింది. ప్రభాకర్ రావు ను ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం గదిలో అధికారులు విచారించారు. మిగతా వారిని కూడా విచారించడానికి అదే విధానాన్ని కొనసాగించారు. చార్జిషీట్, సుప్రీంకోర్టుకు అందించే నివేదికలో ఏమాత్రం తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంది ప్రత్యేక దర్యాప్తు బృందం. నిందితుల కన్ ఫెషన్ రిపోర్ట్ లో పలు అంశాలను పేర్కొనగా%ూ% వాటి ఆధారంగా తమ అనుమానాలను నివృత్తి చేసుకున్నారు. అంతేకాదు రిమాండ్ రిపోర్టులు, ఎఫ్ ఎస్ ఎల్ రిపోర్ట్ లో అంశాలతో సిట్ అధికారులు దాదాపుగా డ్రాఫ్టింగ్ పూర్తి చేశారు.సిట్ విచారిస్తున్న సమయంలో ప్రభాకర్ రావుకు సంబంధించిన మన వ్యవహారం కూడా వెలుగు వచ్చింది. ఫోన్ ట్యాపింగ్ ద్వారా ప్రభాకర్ రావు తనను ఇబ్బంది పెట్టారని సంధ్యా కన్వెన్షన్ ఎండి శ్రీధర్ రావు ప్రత్యేక - మిగతా5లో

## చెక్ డ్యాం ప్రాజెక్టుతో.... పేల్చేస్తున్నారు



**హైదరాబాద్, డిసెంబర్ 29:**తెలంగాణ శాసనసభ వేదికగా అధికార కాంగ్రెస్ , ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం జరిగింది. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు సభలో తీవ్ర గందరగోళానికి దారితీశాయి. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీని మరియు ఒక చెక్ డ్యాంను బాంబులు పెట్టి పేల్చేశారంటూ ఆయన చేసిన ఆరోపణలు సభను ఉలిక్కిపడేలా చేశాయి.సభలో చర్చ జరుగుతున్న సమయంలో కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన నిర్మాణాలను ప్రస్తుత ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా దెబ్బతీస్తోందని ఆరోపించారు. మేడిగడ్డ తరహాలోనే తన నియోజకవర్గ పరిధిలోని తనుగుల చెక్‌డ్యాంను కూడా బాంబు పెట్టి పేల్చేశారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. గత ప్రభుత్వానికి చెడ్డపేరు తేవడానికే ఇలా చేస్తున్నారని - మిగతా5లో

## హరీష్ రావుకు అంత అహంకారం ఎందుకు?



### ప్రశ్నించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్ డిసెంబర్ 29:** ఇరిగేషన్ లో తానే మాస్టర్ అని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అనుకుంటున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. హరీష్ రావు దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. హరీష్ రావు పై ఉత్తమ్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు.. హరీష్ రావుకు అంత అహంకారం ఎందుకు? అని.. ప్రశ్నించారు. ఎవరి హయాంలో ఏం జరిగిందో అన్ని పత్రాలు బయటపెడతామని, పాత జీవో కాపీలను మీడియాకు చూపెడతామని తెలియజేశారు. కృష్ణా జలాల్లో తాము 90టిఎంసిలు డిమాండ్ చేశామని, తాము 45 టిఎంసిలు అడిగామని దుష్ప్రచారం చేశారని విమర్శించారు. అబద్ధాల పునాదుల మీదే బిఆర్ఎస్ బతుకుతోందని, తెలంగాణకు అన్యాయం జరిగేలా తాను ఎందుకు లేఖ రాస్తానని ఉత్తమ్ ప్రశ్నించారు. సిడబ్ల్యూసికి రాసిన లేఖలో ఒక భాగాన్నే చూపిస్తున్నారని, కృష్ణా బేసిన్ పై అసెంబ్లీ ప్రజెంటేషన్ కు తాము సిద్ధమని సవాల్ విసిరారు. మేడిగడ్డ మరమ్మతులపై ఎల్అండ్ టికి నోటీసులిచ్చామని, మేడిగడ్డలో పలు పరీక్షలు, ఇతర తనిఖీలకు ఎల్అండ్ టి ఒప్పుకుందని పేర్కొన్నారు. త్వరలోనే మేడిగడ్డ పనులు మొదలవుతాయని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## సభలో మూడు నిమిషాలు కూడా వుండని కేసీఆర్



**హైదరాబాద్:**సోమవారం నాడు తెలంగాణ అసెంబ్లీ, శాసనమండలి సమావేశాలు ప్రారంభమయ్యాయి. సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. అయితే సభకు వచ్చిన మూడు నిమిషాలకే కేసీఆర్ వెళ్లిపోయారు. కనీసం దివంగత సభ్యుల సంతాప తీర్మానం వినకుండా జాతీయ గీతం అవ్వగానే వెళ్లి పోయారు.

## మహిళలకు మొబిలిటీ కార్డు...




**హైదరాబాద, డిసెంబర్ 29:**తెలంగాణలో మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం మహాలక్ష్మీ పథకాన్ని అమల్లోకి తెచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. మరో కీలక నిర్ణయం తీసుకుంది. మహాలక్ష్మి పథకాన్ని వినియోగించుకుంటున్న మహిళల కోసం కామన్ మొబిలిటీ కార్డ్ జారీ చేయనుంది.ప్రస్తుతం ఆధార్ కార్డుతో - మిగతా5లో



## అఖండ 2 అద్భుతమైన సినిమా

### కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**హైదరాబాద్:**ప్రతి ఒక్క హిందువుతోపాటు ప్రతీ భారతీయుడు తప్పకుండా చూడాల్సిన సినిమా అఖండ 2 అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అని అన్నారు. ధర్మాన్ని దారి తప్పిన వాళ్లకు ఈ సినిమా ఓ గుణపాఠమని చెప్పారు. సనాతన ధర్మాన్ని రక్షించే యోధుడు నరేంద్రమోదీ ఈ దేశాన్ని పాలిస్తున్నారు కాబట్టే కరోనా వంటి మహమ్మారికి విరుగుడుగా వ్యాక్సిన్ ను కనుగొని ప్రపంచానికి అందించగలిగామని - మిగతా5లో

వార్తాతరంగాలు



# కెసిఆర్ సభకు వచ్చింది ప్రజా సమస్యలు కోసం కాదు నెల జీతం కోసం

**ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**



**హైదరాబాద్ డిసెంబర్ 29:** మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు అసెంబ్లీకి వస్తున్నారని సోషల్ మీడియాలో బిఆర్ఎస్ శ్రేణులు భారీగా హైప్ చేశారని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. కెసిఆర్ సభకు వచ్చింది ప్రజా సమస్యలు కోసం కాదని నెల జీతం పాటు ఎంఎల్ఏ సభ్యత్వాన్ని కాపాడుకోవడం కోసం వచ్చారని చురకలంటించారు. అసెంబ్లీ ఆవరణంలో మీడియా పాయింట్ వద్ద బీర్ల మాట్లాడారు. కెసిఆర్ రెండు నిమిషాలు కూడా సభలో ఉండకుండానే వెళ్లిపోయరని, దళితుల పట్ల కెసిఆర్‌కు ఉన్న వివక్ష ఇప్పుడు అర్థం అవుతోందన్నారు. దళిత స్పీకర్‌ను అధ్యక్షా అనే సంబోధించాల్సి వస్తుందనే భయంతోనే కెసిఆర్ పారిపోయారని బీర్ల ఎద్దేవా చేశారు. దళితులపై కెసిఆర్‌కు ఎంత ప్రేమ ఉందో ఇప్పుడు అర్థం అవుతుందన్నారు. అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉండి కేవలం ఫార్మాలటీ కోసం రావడం అనేది బాధ్యతరాహిత్యం సూచిస్తుందని మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సోమవారం అసెంబ్లీ సమావేశాలకు హాజరైన విషయం తెలిసిందే. సభలో మూడు నిమిషాలు ఉండి వెళ్లిపోయారు. శాసన సభలో కెసిఆర్‌కు సిఎం రేవంత్ కరచాలనం చేసిన విషయం విధితమే.

## రాష్టంలో ఈ నెల 31వ తేదీ వరకు చలి తీవ్రత



**హైదరాబాద్ డిసెంబర్ 28:**రాష్ట్రం చలి గాలులతో గజగజ వణుకుతుంది. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పడిపోతుండటంతో ప్రజలు బయటకు రా వాలంటేనే జంకుతున్నారు. కనిష్ట ఉష్ణోగ్రతలకు తోడు చలి గాలులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ప డుతున్నారు. ఉదయం 11 గంటలు అయినా చలి తీవ్రత తగ్గకపోవడం, మధ్యాహ్నం ఒక్కసారిగా ఎండవేడి వాతావరణం, సాయంత్రానికే మళ్లి చలి ప్రారంభం కావడంతో చిన్నారులు, వృద్ధులు, మ హిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలో పలు జిల్లాల్లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాష్ట్రంలో ఈ నెల 31వ తేదీ వరకు ఈ చలి తీవ్రతం కొనసాగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆ తర్వాత ఉష్ణోగ్రతలు పెరిగి చలి తగ్గుముఖం పడుతుందని అంచనా వేస్తున్నారు. జనవరి నెల ప్రారంభంలో సాధారణ శీతాకాలం ఉన్నా, సంక్రాంతికి మళ్లీ చలి పెరిగి, చివరి వారం నుంచి తగ్గుముఖం పడుతుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. రాష్ట్రంలో క్రింది స్థాయి గాలులు ప్రధానంగా తూర్పు, ఆగ్నేయ దిశల నుండి వీస్తున్నాయి. దీంతో నాలుగైదు రోజులు రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు 3 నుండి 4 డిగ్రీలు తక్కువ నమోదయ్యే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదివారం, సోమవారం రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. రాష్ట్రంలో శనివారం ఉదయం వరకు కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లాల్లో 7.4 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు కాగా, సంగారెడ్డి 7.6, ఆదిలాబాద్ 8.8, రంగారెడ్డి 9.2, సిద్దిపేట 9.4, కామారెడ్డి 9.5, నిర్మల్ 10 డిగ్రీల ఉష్ణోగత్రల నమోదయింది. దీంతో పాటు ఆదివారం తొమ్మిది జిల్లాలకు వాతావరణ కేంద్ర ఆరంజ్ హెచ్చరికలు జారీ చేసింది.

## సీఎం, మంత్రులపై ఒత్తిడి తేవాలని ఛలో అసెంబ్లీ..

**హైదరాబాద్, డిసెంబర్ 29:**తెలంగాణ మాజీ సర్పంచులు తమ పెండింగ్ బిల్లుల కోసం చేపట్టిన 'చలో అసెంబ్లీ' ముట్టడి ఉద్రిక్తతలకు దారితీసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా, గతంలో గ్రామ పంచాయతీల్లో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు చెల్లించకపోవడంతో సర్పంచులు తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. ఈ క్రమంలో తమ బకాయిలను వెంటనే విడుదల చేయాలనే డిమాండ్‌తో అసెంబ్లీని ముట్టడించేందుకు రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులు హైదరాబాద్‌కు తరలివస్తున్నారు. అసెంబ్లీకి వెళ్లే మంత్రులు, ఎమ్మెల్యేలు తమ సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ (%జేఏసీ%) వ్యవస్థాపక అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ కోరారు. సర్పంచుల ఆందోళనను అడ్డుకునేందుకు పోలీసులు వివిధ జిల్లాల్లో అర్ధరాత్రి నుంచే అరెస్టులు ప్రారంభించడంపై జేఏసీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశానికి ఆదర్శంగా గ్రామాలను తీర్చిదిద్దేందుకు అప్పులు చేసి మరీ అభివృద్ధి పనులు చేసిన సర్పంచులు, నేడు బిల్లులు రాక ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా పాలన అని చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వంలో మాజీ సర్పంచులపై కక్ష సాధింపు చర్యలు చేపట్టడం ఏంటని వారు ప్రశ్నించారు. ఈ నిరసన కార్యక్రమంలో సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగయ్యతో పాటు పలు జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు. అసెంబ్లీని ముట్టడించేందుకు ప్రయత్నించిన మాజీ సర్పంచ్‌లను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లకు తరలిస్తున్నారు పోలీసులు. రాష్ట్ర ప్రభుత్వం మాజీ సర్పంచ్‌లకు రూ. 531 కోట్ల బిల్లులను చెల్లించాల్సి ఉంది. అసెంబ్లీ ఎదుట తమ పెండింగ్ బకాయిల కోసం డిమాండ్ చేస్తున్న సమయంలో ఓ మాజీ సర్పంచ్ అస్వస్థతకు లోనయ్యారు. ఆయన నేలపై పడిపోగా, పోలీసులు ఆయనను అంబులెన్సులో అక్కడి నుంచి తరలించారు. మిగతా సర్పంచులు మాత్రం తమకు బకాయిలు త్వరగా చెల్లించాలని, జీవితాలు నాశనం చేసుకున్నామంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. రెండేళ్లు గడిచినా పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

## ఇవాళ నిఘా వ్యవస్థ లేదా.. ఫోన్ ట్యాపింగ్ నడుస్తలేదా..

**ఫోన్ ట్యాపింగ్‌పై స్పందించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**హైదరాబాద్ డిసెంబర్ 29:**ఫోన్ ట్యాపింగ్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ముఖ్యమంత్రికి ఇంటెలిజెన్స్ వస్తుందని తెలిపారు. గూఢచారి వ్యవస్థ తొలి ప్రధాని నెహ్రూ నుంచి నేటిదాకా ఉందని గుర్తుచేశారు. శాంతి భద్రతలు, రాష్ట్ర రక్షణ కోసం ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని తెలిపారు. అసెంబ్లీలో మీడియాతో కేటీఆర్ చిట్ చాట్ చేశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆయన స్పందించారు. ఇవాళ నిఘా వ్యవస్థ లేదా.. ఫోన్ ట్యాపింగ్ నడుస్తలేదా అని ప్రశ్నించారు. ప్రతిపక్ష నాయకుల ఫోన్లు ట్యాపింగ్ చేయడం లేదా అని ప్రశ్నించారు. ట్యాపింగ్ నిజమైతే అధికారులు ఎందుకు ప్రెస్‌మీట్ పెట్టడం లేదని అడిగారు. ఇప్పుడు డీజీపీ కూడా అప్పుడు అధికారిగా ఉన్నారని గుర్తుచేశారు. ఆయనకు కూడా నిఘా వ్యవస్థ గురించి అన్ని తెలుసని చెప్పారు. నిఘా వ్యవస్థ ఏవిధంగా పనిచేస్తుందో ముఖ్యమంత్రికి అధికారులు చెప్పరని అన్నారు. వారికి ఉన్న నిబంధనల మేరకు, వారికి సమాచారం ఏవిధంగా వస్తుందో ముఖ్యమంత్రి అడగరని చెప్పారు. ఈ సిట్ వంటి డ్రామాలతో ప్రజల దృష్టిని ఎన్నిరోజులు మరలుస్తారని ప్రశ్నించారు. ఈ అటెన్షన్ డైవర్షన్‌తో ఎన్నిరోజులు కాలం వెల్లదీస్తారని నిలదీశారు. ఇన్నిరోజులు సిట్, విచారణ, కేసుల పేరుతో సాధించిందేంటని ప్రశ్నించారు. కనీసం ఒక్క దాంట్లో అయినా నిజం తెలిసిందా అని అడిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న డైవర్షన్లను ప్రజలు గమనిస్తున్నారని కేటీఆర్ తెలిపారు. అందుకే ప్రజలు సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేశారని అన్నారు. కాంగ్రెస్‌కు పరిపాలన రాదని ప్రజలకు తెలిసిపోయిందని తెలిపారు. కాంగ్రెస్ అప్పుల ప్రచారాన్ని కూడా ప్రజలు నమ్మడం లేదని పేర్కొన్నారు. కాగ్ లెక్కల నిజాలు కూడా ప్రజలకు తెలుసని అన్నారు. 24 నెలల్లో చేసిన రెండున్నర లక్షల కోట్ల అప్పుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు.

# గ్రేటర్ లో కాంగ్రెస్ దూకుడు

**హైదరాబాద్, డిసెంబర్ 29:**గ్రేటర్ రూపు మారింది. ఔటర్ వరకు విస్తరించింది. 20 మున్సిపాలిటీలు..ఏడు కార్పొరేషన్ల విలీనంతో%గ్రే%మహానగర విస్తీర్ణం పెద్దగా అయిపోయింది. దేశంలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్‌గా మారిపోతుంది. అయితే విలీనం తర్వాత గ్రేటర్‌ను మూడు ముక్కలు చేస్తారన్న టాక్ నడిచింది. కానీ గతంలో 150 వార్డులు ఉంటే..ఇప్పుడు 3 వందల వార్డులకు పెంచి ఆ చర్చను వెనక్కి నెట్టింది సర్కార్. డీలిమిటేషన్‌పై పొలిటికల్ పార్టీలు కస్సుబుస్సుమంటుండగానే..జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు అంటూ పోస్టింగ్‌లు ఇచ్చేసింది. అధికారులు కూడా ఎవరికి వారు పైరవీలు, లాబీయింగ్‌లు చేసి కోరుకున్న చోట పోస్టింగ్ తెచ్చుకున్నారు. అయినా విషయంలో ప్రభుత్వ వైఖరి ఏంటో స్పష్టత రావడం లేదు. గ్రేటర్ మొత్తాన్ని ఒకే మున్సిపల్ కార్పొరేషన్ కింద ఉంచుతారా లేక వంద వార్డులకు ఒక కార్పొరేషన్ కింద మూడు ముక్కలు చేస్తారా అన్నది ఇప్పటికీ డౌట్‌గానే ఉంది. విలీనం, విభజనపై గందరగోళం నడుస్తూ ఉండగానే..పోస్టింగులు, ఆఫీసులు..అంటూ అన్నీ చక్కబెట్టే ప్రయత్నం చేస్తోంది రేవంత్ సర్కార్. విలీనం, వార్డుల విభజన లెక్కేంటనేదానిపై విపక్ష పార్టీలకు క్లారిటీ వచ్చేలోపే సర్కార్ డెసిషన్స్ షాకింగ్ మారాయి. కలెక్టర్లు, వివిధ శాఖలకు బాస్‌లుగా పనిచేసిన అధికారులను కమిషనర్ కింద పోస్టింగ్ వేశారు. కొంతమందిని పూర్తిగా డిప్యూటీ కమిషనర్ పోస్ట్ నుంచి తొలగించి జాయింట్ కమిషనర్లుగా నియమించి



చర్చకు దారితీశారు బల్దియా బాస్. ఈ పోస్టింగ్‌లల్లో అవినీతి ఆరోపణలు వస్తున్నాయ్. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారి విషయంలో కఠిన చర్యలు తీసుకోకపోగా..అదే హోదాలో కంటిన్యూ చేయడం విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఇలా సర్కిల్స్, వార్డులు, జోనల్స్..అధికారుల పరిధిలు ఎన్నో సమస్యలున్నా..సర్కార్ మాత్రం స్పీడ్‌గా డెసిషన్స్ తీసుకోవడం వెనక ప్లానేంటన్నది హాట్ టాపిక్ అవుతోంది. గ్రేటర్‌లో విలీనం, విభజన విషయంలో ఇప్పటికీ చాలా సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని..అవేమి పట్టించుకోకుండా సర్కార్ ముందుకెళ్తుందని విపక్షాలు గగ్గోలు పెడుతున్నాయి. అయినా ఐ డోంట్ కేర్ అంటున్నారు సీఎం రేవంత్. అయితే విషయంలో రేవంత్ దూకుడు నిర్ణయాల వెనక పెద్ద స్కెచ్చే ఉందంటున్నారు. ఫిబ్రవరిలో పాలక వర్గం గడువు ముగుస్తుంది. దీంతో జనవరి చివరిలో ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చి షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు పెట్టి గ్రేటర్‌లో పాగా వేయాలని రేవంత్ ప్లాన్ అంటున్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కంటే ముందు. ఎలక్షన్స్ పెట్టి తీరాలని భావిస్తున్నారట. జనవరి చివరిలో ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వాలంటే అంతా లోపే మొత్తం సెట్ చేయాలని డిసైడ్ అయ్యారట. అందుకే విపక్షాలు ఎన్ని అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నా..లాస్ట్‌కు కొందరు కోర్టుకు వెళ్లినా అన్ని అడ్డంకులను దాటి వార్డుల విభజన..సర్కిల్స్, జోన్ల వారీగా అధికారులకు పోస్టింగ్ వంటి కీలక డెసిషన్స్ తీసుకున్నారని అంటున్నారు. అయితే మున్సిపల్ ఎన్నికలకు ప్రధాన అడ్డంకిగా మారిన బీసీ రిజర్వేషన్ల విషయంలో కూడా ఓ క్లారిటీకి వచ్చారట. బీసీ కోటా అంశం కోర్టులో ఉండటంతో చట్ట ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వడం సాధ్యం కాదు కాబట్టి..పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లాలనుకుంటున్నారట. జనవరి మధ్యలో సంక్రాంతి పండగ ముగిసిన వెంటనే మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ రిలీజ్ అయ్యే అవకాశం ఉందంటున్నారు. ఫిబ్రవరిలో మూడు విడతల్లో పోలింగ్ పెట్టేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారట. మార్చిలో విద్యార్థులకు ఎగ్జామ్స్ ఉండటంతో, ఫిబ్రవరి నెలాఖరుకల్లా ఎన్నికల ప్రక్రియను క్లోజ్ చేయాలని భావిస్తున్నారట. గ్రేటర్‌పై రేవంత్ వ్యూహం ఎంతవరకు వర్కౌట్ అవుతుందో చూడాలి మరి.

# రాజాసింగ్ రీ ఎంట్రీ....?

**హైదరాబాద, డిసెంబర్ 29:**తెలంగాణలో భారతీయ జనతా పార్టీ పరిస్థితి ముందు నుయ్యి.. వెనుక గొయ్యి అన్న చందంగా తయారైంది. మొన్నటి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఆశాజనకమైన ఫలితాలు సాధించినప్పటికీ, ఆ తర్వాత ఆశించిన స్థాయిలో పార్టీ పుంజుకోలేకపోవడం ఇప్పుడు కమలనాథులను కలవరపెడుతోంది. క్షేత్రస్థాయిలో కేడర్ ఉన్నా, వారిని నడిపించే నాయకత్వ లోపం, అంతర్గత కుమ్ములాటలు పార్టీని రోజురోజుకూ బలహీనపరుస్తున్నాయి. ఈ స్తబ్దతను బద్దలు కొట్టేందుకు ఇప్పుడు అధిష్టానం రంగంలోకి దిగింది. ముఖ్యంగా, ఫైర్ బ్రాండ్, గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ వంటి కీలక నేతలను తిరిగి పార్టీలో క్రియాశీలం చేయడం ద్వారా మళ్లీ పునర్జీవం పోసుకోవాలని భావిస్తోంది. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర నాయకత్వంపై తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్లు విశ్వసనీయ సమాచారం. అధికారంలోకి వచ్చే అవకాశాలు ఉన్న రాష్ట్రంలో ఎందుకింత నిర్లక్ష్యం? ప్రతిపక్షంగా ఎందుకు విఫలమవుతున్నారు? అంటూ మోదీ రాష్ట్ర నేతలకు గట్టిగానే క్లాస్ పీకినట్లు తెలుస్తోంది. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయకుండా, కేవలం గాలి వాటం విజయాలపై ఆధారపడటం సరికాదని ఆయన హెచ్చరించారు. దీంతో ఢిల్లీ పెద్దల ఆదేశాల మేరకు రాష్ట్ర నాయకత్వం ఆత్మశోధనలో పడింది. పార్టీ బలోపేతానికి ఉన్న ఏకైక మార్గం.. అలిగి దూరంగా ఉన్న పాతకాపులను, సిద్ధాంతపరంగా బలంగా ఉన్న నేతలను మళ్లీ దగ్గరకు చేర్చుకోవడమేనని డిసైడ్ అయ్యారు. తెలంగాణ బీజేపీ అంటే ఠక్కున గుర్తొచ్చే పేర్లలో రాజా సింగ్ ముందు వరుసలో ఉంటారు. కరుడుగట్టిన హిందూవాదిగా, గోషామహల్ టైగర్ గా ఆయనకున్న మాస్ ఫాలోయింగ్ అంతా ఇంతా కాదు. పార్టీ కష్టకాలంలో



ఉన్నప్పుడు ఒంటిచేత్తో సీటు గెలిపించిన చరిత్ర ఆయనది. అయితే, గత కొంతకాలంగా రాష్ట్ర నాయకత్వ పోకడ నచ్చక, తనకు తగిన ప్రాధాన్యత దక్కడం లేదనే ఆవేదనతో ఆయన పార్టీని తీవ్రంగా తప్పుబట్టారు. దీంతో ఆయన్ను పార్టీ సస్పెండ్ చేసింది. ఆయన మరే ఇతర పార్టీలో చేరకుండా అలాగే సొంతంగా పోరాడుతున్నారు. రాజా సింగ్ లాంటి నేత పార్టీకి దూరమవ్వడం అంటే.. పార్టీ తన కోర్ ఓటు బ్యాంకు అయిన హిందుత్వ ఓటు బ్యాంకు దూరం చేసుకోవడమేనని విశ్లేషకులు చెబుతున్నారు. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే యువత, క్షేత్రస్థాయిలో ఉండే హిందూ కార్యకర్తలు రాజా సింగ్ వైఖరికి మద్దతుగా నిలుస్తున్నారు. ఆయనను పక్కన పెట్టి పార్టీని నడపడం ఆత్మహత్యాసదృశ్యమని అనేకసార్లు రుజువైంది. రాజా సింగ్ లేని సభలు వెలవెలబోతుంటే, ఆయన అడుగుపెడితే వచ్చే ఊపు వేరుగా ఉంటుంది. ఈ విషయాన్ని ఇన్నాళ్లకు రాష్ట్ర నాయకత్వం గుర్తించినట్లుంది. రాజా సింగ్ ను తిరిగి పార్టీలో క్రియాశీలం చేసేందుకు, ఆయన అలక పాన్పు దింపేందుకు అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలో పార్టీని భ్రష్టుపట్టిస్తున్నారని, నిజమైన కార్యకర్తలకు న్యాయం జరగడం లేదని రాజా సింగ్ గతంలో బాహాటంగానే విమర్శలు చేశారు. ఆయన లేవనెత్తిన అంశాల్లో వాస్తవం ఉందని గ్రహించిన అధిష్టానం, ఆయన్ను బుజ్జగించి మళ్లీ ప్రధాన స్రవంతిలోకి తీసుకురావాలని రాష్ట్ర శాఖను ఆదేశించింది. రాజా సింగ్ రీ-ఎంట్రీ కేవలం ఒక వ్యక్తి రాక మాత్రమే కాదు.. అది పార్టీలో ఒక నూతన ఉత్తేజానికి నాంది అని కేడర్ భావిస్తోంది. హైదరాబాద్ లోనే కాకుండా, తెలంగాణ వ్యాప్తంగా ఆయన పర్యటిస్తే యువతలో మళ్లీ పార్టీ పట్ల ఆకర్షణ పెరుగుతుందన్నది రాజకీయ పండితుల విశ్లేషణ. నిజానికి రాష్ట్ర నాయకత్వంలో కొందరికి రాజా సింగ్ రాక ఇష్టం లేకపోయినా, ప్రస్తుత పరిస్థితుల్లో ఆయన అవసరం ఎంతైనా ఉందని ఒప్పుకోక తప్పని పరిస్థితి. కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేయాలన్నా, బీఆర్ఎస్ ను దీటుగా ఎదుర్కోవాలన్నా రాజా సింగ్ వంటి గట్టి గొంతుక పార్టీకి అత్యవసరం. అందుకే, విభేదాలను పక్కనబెట్టి ఆయన్ను సాదరంగా ఆహ్వానించేందుకు రంగం సిద్ధమైంది. మొత్తానికి, మోదీ వార్నింగ్ తో తెలంగాణ బీజేపీలో మార్పు మొదలైంది. రాజా సింగ్ ను తిరిగి చేర్చుకోవడం ద్వారా పార్టీ తన తప్పులను సరిదిద్దుకుంటున్నట్లు కనిపిస్తోంది. అయితే, ఇది కేవలం ఎన్నికల స్టంట్ లా కాకుండా, నిజమైన కార్యకర్తలకు, సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న నేతలకు పట్టం కట్టేలా ఉండాలి. రాజా సింగ్ రాకతోనైనా తెలంగాణ బీజేపీలో నిద్రాణంగా ఉన్న కేడర్ మేల్కొంటుందా? పార్టీ మళ్లీ రేసులోకి వస్తుందా? అనేది రాబోయే రోజుల్లో తేలనుంది. కానీ ఒక్కటి మాత్రం నిజం.. రాజా సింగ్ లేని తెలంగాణ బీజేపీ ఉప్పు లేని పప్పు లాంటిదే!

# ఫస్ట్ నుంచి నూమాయిష్...

**హైదరాబాద్, డిసెంబర్ 29:**బాగ్యనగర సంస్కృతికి నిదర్శనమైన నాంపల్లి నుమాయిష్ 85వ ఎడిషన్ జనవరి 1 నుంచి ప్రారంభం కానుంది. ఈ ప్రదర్శన ఫిబ్రవరి 15 వరకు మొత్తం 46 రోజుల పాటు కొనసాగుతుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. దేశవిదేశాలకు చెందిన సుమారు 2,000 స్టాళ్లను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నారు. ప్రవేశ రుసుము రూ.50 కాగా.. ఐదేళ్ల లోపు పిల్లలకు ఉచితం. సందర్శకుల కోసం ఉచిత పార్కింగ్, మెట్రో రాత్రి 12 గంటల వరకు అందుబాటులో ఉంటాయి. అగ్నిప్రమాదాల నివారణకు 82 ఫైర్ పాయింట్లు, ప్రత్యేక నిఘా టవర్లను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ సంస్కృతిలో విడదీయలేని భాగమైన ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ (నుమాయిష్) మరోసారి అలరించేందుకు సిద్ధమైంది. జనవరి 1వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఈ ప్రదర్శన గురించి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదివారం కీలక వివరాలను వెల్లడించారు. సుమారు 85 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ప్రదర్శన.. హైదరాబాద్ వాసులకు కేవలం షాపింగ్ వేదిక మాత్రమే కాదు.. ఒక భావోద్వేగంతో కూడిన వేడుక అని ఆయన పేర్కొన్నారు. 85వ నుమాయిష్ జనవరి 1 నుంచి ఫిబ్రవరి 15 వరకు మొత్తం 46 రోజుల పాటు వైభవంగా సాగనుంది. జనవరి 1న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ ప్రదర్శనను అధికారికంగా ప్రారంభిస్తారు. సాధారణ రోజుల్లో ప్రతిరోజూ సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10.30 గంటల వరకు ఉంటుంది. శని, ఆదివారాలు మరియు ప్రభుత్వ సెలవు దినాల్లో రాత్రి 11 గంటల వరకు సందర్శకులకు అనుమతి ఉంటుంది. ప్రవేశ రుసుము ఒక్కొక్కరికి 50 రూపాయలుగా నిర్ణయించారు. అయితే.. 5 ఏళ్లలోపు పిల్లలకు ప్రవేశం పూర్తిగా ఉచితం. ఈసారి నుమాయిష్‌లో గతంలో కంటే ఎక్కువ స్టాళ్లు, వైవిధ్యమైన ఉత్పత్తులు అందుబాటులో ఉండనున్నాయి. దేశ విదేశాలకు చెందిన ఉత్పత్తులతో మొత్తం 2,000 కంటే ఎక్కువ స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారు. సుమారు 1,050 మంది తయారీదారులు, కళాకారులు తమ నైపుణ్యాన్ని ఇక్కడ ప్రదర్శించనున్నారు. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే ఉద్దేశంతో వారికి స్టాళ్ల కేటాయింపులో ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చింది. రిజర్వ్ బ్యాంక్, అటవీ శాఖ, పర్యాటక




శాఖ వంటి ప్రభుత్వ విభాగాలు కూడా తమ సేవలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నాయి. సందర్శకుల కోసం 20కి పైగా ఫుడ్ కోర్టులు అందుబాటులో ఉంటాయి. ఇక్కడ హైదరాబాద్ ప్రత్యేక రుచులతో పాటు వివిధ ప్రాంతాల వంటకాలను ఆస్వాదించవచ్చు. సుమారు 25 లక్షల మంది సందర్శకులు వస్తారని అంచనా వేస్తున్న నేపథ్యంలో.. ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని 82 ఫైర్ పాయింట్లు ఏర్పాటు చేశారు. లక్షన్నర లీటర్ల సామర్థ్యం కలిగిన రెండు నీటి సంపులను సిద్ధం చేశారు. ప్రతి రెండు పాయింట్లకు ఒక అగ్నిమాపక సిబ్బంది పహారా కాస్తారు. పర్యవేక్షణ కోసం ప్రత్యేక వాచింగ్ టవర్లు, సీసీటీవీ కెమెరాలను అమర్చారు. 330 మంది వలంటీర్లు సందర్శకులకు సహకరించనున్నారునాంపల్లి, గాంధీ భవన్ మెట్రో స్టేషన్ల నుంచి రాత్రి 12 గంటల వరకు మెట్రో రైళ్లు అందుబాటులో ఉంటాయి. ఆర్టీసీ కూడా ప్రత్యేక బస్సులను నడిపిస్తోంది. సందర్శకుల కోసం ఉచిత పార్కింగ్ సౌకర్యాన్ని కూడా కల్పించారు. నుమాయిష్ కేవలం వ్యాపార కేంద్రం మాత్రమే కాదు.. ఒక విద్యా నిధి కూడా. ఈ ఎగ్జిబిషన్ ద్వారా వచ్చే ఆదాయంతో ఎగ్జిబిషన్ సొసైటీ సుమారు 19 విద్యా సంస్థలను నిర్వహిస్తోంది. ఇందులో దాదాపు 30 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. 2 వేల మంది సిబ్బంది పని చేస్తున్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఈ ప్రదర్శన కీలక పాత్ర పోషిస్తోంది. షాపింగ్, వినోదం , సామాజిక సేవల కలయికగా సాగే నాంపల్లి ఎగ్జిబిషన్, ఈ ఏడాది కూడా హైదరాబాద్ వాసులకు సరికొత్త అనుభూతిని అందించబోతోంది.

## చైనా మాంజను పట్టిస్తే ఐదు వేలు గిఫ్ట్...

**హైదరాబాద్:**చైనా మాంజ పట్టిస్తే 5 వేలు గిఫ్ట్ ఇస్తానని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ప్రకటించారు. చైనా మాంజ కారణంగా మనుషులతో పాటు పక్షులకు ప్రమాదాలు సంభవిస్తున్నాయని దానం అన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఎవరైన చైనా మాంజను విక్రయిస్తే ఉపేక్షించమని హెచ్చరించారు. ఏ షాపులో అయిన చైనా మాంజ అమ్ముతున్నట్లు సమాచారం ఇస్తే , విక్రయిస్తున్న వారిపై కేసులు నమోదు చేయిస్తామన్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని... వారికి తన నుండి 5 వేల నగదు బహుమతిగా ఇస్తానని దానం నాగేందర్ ప్రకటించారు.

## తెలంగాణ శాసనమండలి వాయిదా



తెలంగాణ శాసనమండలి వాయిదా పడింది. తిరిగి జనవరి 2న సమావేశం కానుంది. ఇవాళ ఉదయం 10.30కు ప్రారంభమైన సమావేశాల్లో తొలుత సంతాప తీర్మానాలు చేపట్టారు. మాధవరం జగపతిరావు, అహ్మద్ పీర్ షబ్బీర్లకు సభ నివాళులు అర్పించింది. అనంతరం మంత్రులు పలు కీలక ఆర్డినెన్సు, డాక్యుమెంట్లను సభలో ప్రవేశపెట్టారు. సభలో కార్యక్రమాలు ముగిసిన తర్వాత మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సభను వాయిదా వేశారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో...

# తెరపైకి సంధ్య శ్రీధర్ రావు

- మొదటి పేజీ తరువాయి

దర్యాప్తు బృందం అధికారులకు ఫిర్యాదు చేశాడు. తనను బెదిరింపులకు గురిచేసి భారత రాష్ట్ర సమితికి 12 కోట్లు ఎలక్టోరల్ బాండ్లు రాయించాడని శ్రీధర్ రావు ఆరోపించారు. అంతేకాదు, ఓ భూ వివాదంలో ప్రభాకర్ వియ్యంకుడు రవీందర్రావు కొంత డబ్బు కూడా వచ్చిందని శ్రీధర్ రావు సిట్ కు చేసిన ఫిర్యాదులో స్పష్టం చేశాడు. దీంతో రవీంద్రరావు సిట్ దర్యాప్తు చేసింది. మరోవైపు ప్రభాకర్ రావు పెద్ద కుమారుడు నిశాంత్ ను ఇప్పటికే సిట్ అధికారులు అనేక దఫాలుగా విచారించారు. నిశాంత్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. అక్కడికి వచ్చిన పెట్టుబడులు, ఇతర వ్యవహారాల గురించి పోలీసులు లోతుగా ఆరా తీస్తున్నారు. ప్రభాకర్ రావు, నిశాంత్ బ్యాంకు ఖాతాలను సిట్ అధికారులు లోతుగా



పరిశీలించారు.సిట్ దర్యాప్తు పూర్తయిన తర్వాత తదుపరి వ్యవహారాన్ని కొనసాగించడానికి అధికారులు కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తోంది. ప్రభాకర్ రావు విచారణ ముగియడంతో సిట్ చీఫ్ సజ్జనార్, ఇంటలిజెన్స్ చీఫ్ విజయ్ కుమార్, సిద్దిపేట సిపి ఎస్ఎం విజయ్ కుమార్ సహా సిట్ సభ్యులు భేటీ అయ్యారు. బంజారాహిల్స్ ప్రాంతంలోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లో ఈ కీలక సమావేశం నిర్వహించారు. ప్రభాకర్ రావు ను విచారించిన తర్వాత కేసు విషయంలో కీలకమైన నివేదిక సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తోంది. అంతేకాదు సుప్రీంకోర్టులో దాఖలు చేసే స్టేటస్ రిపోర్ట్ కూడా పూర్తి చేస్తున్నట్టు సమాచారం. ఒకవేళ కెసిఆర్ ను విచారణకు పిలిస్తే ఎటువంటి పరిణామాలు చోటు చేసుకుంటాయని అంశాలపై కూడా చర్చించినట్టు తెలుస్తోంది.

## కేటీఆర్ తీరుపై

# కాంగ్రెస్ విమర్శలు..

- మొదటి పేజీ తరువాయి

ప్రశంసలు కురుస్తున్నాయి.ఇదే సమయంలో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రవర్తనపై సోషల్ మీడియాలో భిన్నమైన చర్చ నడుస్తోంది. సభా నాయకుడైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ సమీపంలోకి వచ్చినప్పుడు, తమ పార్టీ అధినేత వద్దకు వచ్చి పలకరించగా కేసీఆర్ లేచి నిల్చుని షేక్ హ్యాండ్ ఇచ్చారు. అయితే కేటీఆర్, కౌశిక్ రెడ్డి కనీసం లేచి నిలబడకపోవడంపై కాంగ్రెస్ శ్రేణులు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఇది కేటీఆర్ అహంకారానికి నిదర్శనమని వారు ఆరోపిస్తుంటే, బీఆర్ఎస్ శ్రేణులు మాత్రం దీనిని గట్టిగా సమర్థిస్తున్నాయి.తన తండ్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తికి గౌరవం ఇవ్వాల్సిన అవసరం లేదని, రేవంత్ రెడ్డి చేసే నాటకాలకు కేటీఆర్ పడిపోరని వారు కౌంటర్ పోస్టులు పెడుతున్నారు. ఇలా కేసీఆర్, రేవంత్ ల స్నేహపూర్వక పలకరింపు ఎంత హాట్ టాపిక్గా మారిందో, కేటీఆర్ స్పందించని తీరు సైతం అంతే స్థాయిలో రాజకీయ చర్చకు దారితీసింది.

**సభ నుంచి ఎందుకు వెళ్లిపోయారో కేసీఆర్నే అడగండి: రేవంత్ రెడ్డి**

అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రతిపక్ష నేత కేసీఆర్ను మర్యాదపూర్వకంగా పలకరించడంపై సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ లాబీలో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. సభలోని ప్రతి సభ్యుడిని తాము గౌరవిస్తామని, అందులో భాగంగానే కేసీఆర్ను కలిసి పలకరించానని స్పష్టం చేశారు. కేసీఆర్ను తానేదో ఈరోజే కొత్తగా కలవలేదని, గతంలో ఆయన అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉన్నప్పుడు వెళ్లి పరామర్శించానని రేవంత్ గుర్తు చేశారు. సభ ప్రారంభమైన కొద్దిసేపటికే కేసీఆర్ అసెంబ్లీ నుండి వెళ్ళిపోవడంపై స్పందించారు. కేసీఆర్ సభ నుంచి అంత త్వరగా ఎందుకు వెళ్ళాల్సి వచ్చిందో ఆయన్నే అడగాలని మీడియా వారికి సూచించారు. ఇద్దరు నేతలు కలుసుకున్న సమయంలో ఏం మాట్లాడుకున్నారనే విషయంపై మీడియా ప్రతినిధులు ఆరా తీయగా, రేవంత్ రెడ్డి తనదైన శైలిలో సమాధానమిచ్చారు. తామిద్దరం వ్యక్తిగతంగా మాట్లాడుకున్న విషయాలను బయట అందరికీ ఎలా చెబుతామని సరదాగా వ్యాఖ్యానించారు.



శాసనసభ వేదికగా ఇద్దరు అగ్ర నేతలు కరచాలనం చేసుకుంటూ, యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడం సభలోని వారితో పాటు రాష్ట్ర ప్రజలను ఆకట్టుకుంది. రాజకీయంగా ఎన్ని విభేదాలు ఉన్నా, సభా సంప్రదాయాలను పాటిస్తూ ఒకరినొకరు గౌరవించుకోవడం మంచి పరిణామమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# మహిళలకు మొబిలిటీ కార్డు...

- మొదటి పేజీ తరువాయి

ప్రయాణిస్తున్న సమయంలో ఎదురవుతున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఈ స్మార్ట్ కార్డుల విధానాన్ని ప్రవేశపెడుతోంది. దీని రూపకల్పన కోసం ప్రభుత్వం ఇప్పటికే సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ)తో ఒప్పందం చేసుకుందిఈ స్మార్ట్ కార్డు కేవలం బస్ పాస్ మాత్రమే కాదు, బహుళ ప్రయోజనకారిగా ఉపయోగపడనుంది. మహిళలు బస్సుల్లో ఈ కార్డును ట్యాప్ చేసి ఉచితంగా ప్రయాణించవచ్చు. అంతేకాకుండా ఇందులో డబ్బులు లోడ్ చేసుకుని మెట్రో రైలు, ఎంఎంటీఎస్ వంటి ఇతర రవాణా సేవలను కూడా వినియోగించుకోవచ్చు. దీనివల్ల ప్రయాణికులు ప్రతిసారీ ఆధార్ కార్డును వెంట తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదు.ఈ కార్డుల జారీతో ప్రభుత్వానికి ప్రయాణికుల డేటా కచ్చితంగా అందుబాటులోకి వస్తుంది.




ఏయే మార్గాల్లో మహిళల రద్దీ ఎక్కువగా ఉందో గుర్తించి, దానికి అనుగుణంగా బస్సు సర్వీసులను సర్దుబాటు చేసే అవకాశం కలుగుతుంది. దీనివల్ల ఆర్టీసీకి నష్టాలు తగ్గడమే కాకుండా, రవాణా వ్యవస్థలో పారదర్శకత పెరుగుతుంది. భవిష్యత్తులో రేషన్, ఆరోగ్య సేవలు, ఇతర ప్రభుత్వ పథకాలను కూడా ఇదే కార్డుకు అనుసంధానించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ముందుగా మహిళలతో ప్రారంభించి, దశలవారీగా రాష్ట్ర ప్రజలందరికీ ఈ కార్డులను అందుబాటులోకి తీసుకురానున్నారు.మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటివరకు మహిళలు సుమారు 255 కోట్ల ఉచిత ప్రయాణాలు చేశారు. దీనికోసం ప్రభుత్వం ఆర్టీసీకి రూ. 8,500 కోట్లు చెల్లించింది. అయితే, ప్రయాణ సమయంలో ఆధార్ కార్డు చూపించడం వల్ల కండక్టర్లు, ప్రయాణికుల మధ్య తరచూ ఘర్షణలు తలెత్తుతున్నాయి. ఆధార్పై ఫోటోలు స్పష్టంగా లేకపోవడం, నకిలీ కార్డుల వినియోగం వంటి సమస్యలను అధిగమించేందుకు ప్రభుత్వం ఈ కొత్త విధానాన్ని తెరపైకి తెచ్చింది.

# అఖండ 2 అద్భుతమైన సినిమా

తెలిపారు. హైదరాబాద్ లోని బంజారాహిల్స్ ప్రసాద్ ల్యాబ్స్ లో ప్రముఖ దర్శకుడు బోయపాటి శ్రీనుతో కలిసి అఖండ 2 తాండవం సినిమాను బండి సంజయ్ వీక్షించారు. బీజేప రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, ముఖ్య అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్, అధికార ప్రతినిధి జె.సంగప్పసహా పలువురు బీజేపీ రాష్ట్ర నాయకులు బండి సంజయ్ తో కలిసి ఈ సినిమాను చూశారు. సినిమా అనంతరం బోయపాటితో కలిసి బండి సంజయ్ ఏమన్నారంటే: అఖండ 2 సినిమా చూడటం చాలా సంతోషంగా ఉంది. సంచలనాలకు మారుపేరు బోయపాటి శ్రీను. సమాజానికి ఉపయోగపడే సినిమాలు తీస్తున్నారు. పరమేశ్వరుడు ఆవహించడంతో ఈ సినిమా చేసినట్లున్నారు. కమర్షియల్ హంగులకు అద్భుతమైన సందేశాన్ని ఇస్తూ తీసిన సినిమా. సనాతన ధర్మం గురించి సినిమా చేయాలంటే చాలా ధైర్యముండాలి. ఈ దేశంపైన, సనాతన ధర్మం, సంస్కృతి, సాంప్రదాయాలపై దాడులు జరుగుతున్నా తట్టుకుని నిలబడిదంటే, దానికి కారణం మనం నమ్ముకున్న సనాతన ధర్మమే. ఆ నిరంతర చరిత్రను అద్భుతంగా సినిమా అఖండ తాండవం. దేశ సరిహద్దులను సైనికులు రక్షిస్తే..ధర్మాన్ని సమాజం రక్షించుకోవాలి. అన్యాయం జరుగుతుంటే మౌనంగా ఉండటం కూడా తప్పే. అన్యాయాన్ని ఎదురించి సమాజాన్ని రక్షించేవాడే గొప్ప. సనాతన ధర్మం గొప్పతనం వినడం కంటే అఖండ తాండవం సినిమా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క హిందువుపై, భారతీయుడిపై ఉంది. మిగిలిన ఈ జీవితాన్ని ధర్మం, దేశం కోసం అర్పించాలనే సినిమా అఖండ.భారత్ ఎప్పటికీ ప్రపంచంలోనే శక్తివంతమైన దేశం. కోవిడ్ తరుణంలో ప్రపంచమంతా దిక్కులు చూస్తుంటే..సనాతన ధర్మాన్ని రక్షించే యోధుడు ఈ దేశాన్ని పాలిస్తున్న సందర్భంలో కోవిడ్ వస్తే,ఏ విధంగా ఎదుర్కొన్నారో, ప్రపంచానికి వ్యాక్సిన్ అందించిన



దృశ్యాలను మనం కళ్లారా చూశాం. అంతటి యోధుడు నరేంద్రుడు భారత్ ను పాలిస్తున్నాడు కాబట్టే వ్యాక్సిన్ ను అందించగలిగినం. సైంటిస్టులను ప్రోత్సహించినం. కరోనా వ్యాక్సిన్ అందించిన భారత్ బయోటెక్ హైదరాబాద్ లో ఉంది. మోదీ స్వయంగా ఇక్కడికి వచ్చి వ్యాక్సిన్ ను పరీక్షించాడు.అఖండ తాండవం సినిమాను ప్రతి హిందువు, భారతీయుడు తప్పకుండా చూడాల్సిన సినిమా. బోయపాటి శ్రీనివాస్ దర్శకత్వంలో బాలక్రిష్ణ అద్భుతంగా నటించారు. బాలయ్య సినిమాల కోసం విద్యార్థులు, కాలేజీలు, యువకులు బెట్టింగులు పెట్టి మరీ వెళుతున్నారు. ఎన్టీఆర్ రూపంలో బాలయ్యను చూస్తున్నాం. అఖండ సినిమాలో బాలయ్యను చూస్తే శివుడే మన ముందు కన్పించినట్లుంది. అఖండ సినిమాను లీనమై చూశాం. ఎక్కడా రాజీపడకుండా అఖండ 2 సినిమా చూసిన బోయపాటి శ్రీనుకు ప్రత్యేక అభినందనలు. ఈ సినిమాను అందరం ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది.సనాతన ధర్మాన్ని కాపాడేలా మరిన్ని సినిమాలు రావాలి. ఈ దేశంలో అంతర్గతంగా జరుగుతున్న దాడులను, పరిస్థితులను ఆసరాగా చేసుకుని సినిమాలు తీసి ప్రజలను మేల్కోల్పాల్సిన అవసరం ఉంది. కొంత మంది ధర్మం విషయంలో దారి తప్పుతున్నారు. దేవుడు లేడు, హిందూ సనాతన ధర్మం లేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వారందరికీ అఖండ 2 సినిమా గుణపాఠం. అటు ఇటు దారి తప్పిన వాళ్లంతా హిందూ ధర్మమనే గొడుగు కిందకు రావాలని కోరుతున్నా.

## కొత్త ఏడాదిలో సేమ్ జోష్...

- మొదటి పేజీ తరువాయి

పెట్టారు. 2024లో దరఖాస్తులు స్వీకరించినా.. జారీ మాత్రం ఈ ఏడాది మొదలైంది. అర్హులందరికీ కార్డులు జారీ అయ్యాయి. దీంతో రేవంత్ సర్కార్పై సానుకూలత నెలకొంది. అయితే సన్నవడ్ల బోనస్ యాసంగిలో ఇవ్వలేదు. ఇక మహిళలకు రూ.2,500 నగదు, పింఛన్ల పెంపు హామీ నెరవేరలేదు.ఈ ఏడాది ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం అమలు చేశారు. మహిళా సంఘాలకు క్యాంటీన్లు, బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ యూనిట్లు ఇచ్చారు. మహిళల ఆర్థిక శక్తి పెంపే లక్ష్యంగా ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తోంది. దీంతో మహిళా సంఘాల్లో రూ.2,500 ఆర్థికసాయం అందలేదన్న ఆలోచన కలుగడం లేదు. ఇక ఉచిత బస్సు ప్రయాణం కొనసాగుతోంది. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ పథకాలు అమలవుతున్నాయి.2025లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు నిర్వహించారు. సిట్టింగ్ ఎమ్మెల్యే మరణంతో ఉప ఎన్నికలు వచ్చాయి. బీఆర్ఎస్ స్థానం అయిన జూబ్లీహిల్స్లో హస్తం పార్టీ విజయం సాధించింది. ఈ ఎన్నికలను సీఎం రేవంత్రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. సమష్టిగా పనిచేసి విజయం సాధించారు. ఇక డిసెంబర్లో నిర్వహించిన పంచాయతీ ఎన్నికల్లోనూ హస్తం పార్టీ సత్తా చాటింది. కాంగ్రెస్ మద్దతుదారులు అత్యధిక స్థానాల్లో విజయం సాధించారు. దీంతో కాంగ్రెస్ పార్టీలో కొత్త జోష్ కనిపిస్తోంది.స్థానిక సంస్థల్లో బీజీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రేవంత్రెడ్డి ప్రభుత్వం ప్రయత్నం చేసింది. అసెంబ్లీ తీర్మానం చేసి గవర్నర్కు పంపగా ఆయన ఆమోదం తెలుపలేదు. దీంతో చట్టరూపం దాల్చలేదు. అయినా రేవంత్ సర్కార్ జీవో ద్వారా రిజర్వేషన్ల అమలుపై జీవో ఇచ్చింది. అయితే దీనిని కోర్టులు కొట్టేశాయి. దీంతో రేవంత్ సర్కార్ ప్రయత్నించింది అన్న భావన బీసీల్లో నెలకొంది. దీంతో పంచాయతీ ఎన్నికలోల సానుకూల ఫలితాలు వచ్చాయి.ఇక బీఆర్ఎస్ నుంచి గెలిచి. కాంగ్రెస్లో చేరిన ఎమ్మెల్యేల విషయంలో త్వరగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీం కోర్టు స్పీకర్ను ఆదేశించింది. దీంతో గడ్డం ప్రసాద్కుమార్ విచారణ పూర్తి చేశారు. పార్టీ మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల వివరణ తీసుకున్నారు. కడియం శ్రీహరి, దానం నాగేందర్ మినహా 8 మంది వివరణ ఇచ్చారు. ఇందులో ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని స్పీకర్ బీఆర్ఎస్ ఫిర్యాదులను కొట్టేశారు. మరో ముగ్గురి విషయంలో త్వరలో నిర్ణయం తీసుకోనున్నారు.మొత్తంగా 2025 హస్తం పార్టీకి కలిసి వచ్చిందనే చెప్పాలి. ఎన్నికల్లో విజయాలు. పథకాల అమలులో జాప్యం జరిగినా వ్యతిరేకత లేకపోవడం, పాలన సాఫీగా సాగిపోవడంతో రేవంత్రెడ్డి ఊపిరి పీల్చుకున్నారు.

## 32.98 లక్షల మందికి ఇళ్లు రద్దు...

- మొదటి పేజీ తరువాయి



నిరుపేదలను ఎల్-1 జాబితాలో చేర్చారు. ఈ విభాగంలో 23,20,490 మంది దరఖాస్తుదారులు ఉండగా.. ప్రస్తుత, రాబోయే రెండేళ్ల కేటాయింపులు కలిపి మొత్తం 13.50 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది. మిగిలిన 9.70 లక్షల మంది దరఖాస్తుదారులకు తర్వాతి దశల్లో అవకాశం కల్పించనున్నారు.మరోవైపు.. ఇటు స్థలం, అటు ఇల్లు రెండూ లేని నిరుపేదలను ఎల్-2 జాబితాలో చేర్చారు. వీరి సంఖ్య సుమారు 21.49 లక్షలుగా ఉంది. వీరికి ఇంటి స్థలంతో పాటు రూ. 5 లక్షల నిర్మాణ సాయం అందించడంపై ప్రభుత్వం ఇంకా తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. స్థలాల లభ్యతను బట్టి బ్లాక్ల వారీగా ఇళ్లను నిర్మించి ఇవ్వాలనే యోచనలో కూడా అధికారులు ఉన్నారు. ఇక ఆదాయపు పన్ను చెల్లింపుదారులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఇప్పటికే సొంత ఇల్లు ఉన్నవారిని ఎల్-3 జాబితాలో చేర్చి వారిని అనర్హులుగా గుర్తించినట్లు సమాచారం. ఈ జాబితాలో సుమారు 32.98 లక్షల మంది ఉన్నారు. వీరికి ఇళ్ల కేటాయింపు రద్దు చేయనున్నట్లు సమాచారం.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గ్రేటర్ హైదరాబాద్ మినహా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 3,69,014 మందికి ఇళ్లు మంజూరు చేయగా.. అందులో 2.45 లక్షల ఇళ్ల నిర్మాణాలు వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి సమాన ప్రాతిపదికన ఇళ్లను కేటాయించాలని చూస్తోంది. కేవలం పాత దరఖాస్తులే కాకుండా, కొత్తగా వచ్చిన 1.66 లక్షల అర్జీలను కూడా పరిశీలిస్తోంది. పారదర్శకమైన ఎంపిక ద్వారా నిజమైన పేదలకు గూడు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ రెండేళ్ల కార్యాచరణను రూపొందించింది.

## డబ్బుల కోసం జీహెచ్ఎంసీని అడ్డగోలుగా విభజించారు

- మొదటి పేజీ తరువాయి

శాస్త్రీయంగా ఉండాలని.. కానీ ఇష్టమొచ్చినట్లు చేస్తే ఊరుకోరని తెలిపారు. వీటన్నింటికీ సమాధానం చెప్పాల్సి ఉంటుందని హెచ్చరించారు. జీహెచ్ఎంసీ డివిజన్ల విభజనపై సభలో చర్చకు పెట్టాలని డిమాండ్ చేశారు. చర్చలో అన్ని విషయాలపైనా తాము మాట్లాడతామని స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీలో కాంగ్రెస్, ఎంఐఎం ఏం చ్నేకుంటారో.. ఎవరికి లాభం చేకూర్చేలా చేసుకుంటారో వాళ్లిష్టమని అన్నారు. కానీ తమకు మాత్రం 2016లో జరిగిన జీహెచ్ఎంసీ ఎన్నిక చారిత్రాత్మక ఎన్నిక అని తెలిపారు. అలాంటి ఎన్నికలు ఇప్పటివరకు చూడలేదని.. మళ్లీ చూడబోమని చెప్పారు. గతంలో ఓల్డ్ సిటీలో కూడా బీఆర్ఎస్ రెండు సీట్లు గెలిచామని గుర్తుచేశారు. గతంలో మేం గెలిచిన సీట్లు ఇంకా ఎవరు గెలవలేరని వ్యాఖ్యానించారు.అసెంబ్లీలో కేసీఆర్కు సీఎం రేవంత్ రెడ్డి షేక్హ్యాండ్ ఇవ్వడంపైనా కేటీఆర్ స్పందించారు. కేసీఆర్ అంటే గౌరవం ఉంటే చాలని అన్నారు. తెలంగాణ తెచ్చిన నాయకుడివగా కేసీఆర్ పట్ల తెలంగాణలో ప్రతి ఒక్కరికీ గౌరవం ఉంటుందని తెలిపారు. ముఖ్యమంత్రికి సభలో కేసీఆర్ను కలిసేంత సంస్కారం ఉంటే చాలని.. ఇదే సంస్కారం బయట మాటల్లో కూడా ఉంటే బాగుండేదని వ్యాఖ్యానించారు. రాజకీయ ప్రత్యర్థులు ఒకరినొకరు పలకరించుకునేంత సానుకూల వాతావరణం ఉంటే మంచిదేనని అన్నారు.

## చెక్ డ్యాం ప్రాజెక్టుతో పేల్చేస్తున్నారు

- మొదటి పేజీ తరువాయి



ఆయన మండిపడ్డారు. కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తీవ్రంగా విరుచుకుపడ్డారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఇతర సభ్యులు లేచి నిలబడి అభ్యంతరం తెలిపారు. ఒక ప్రజాప్రతినిధి అయి ఉండి, బాంబులు పెట్టి పేల్చారు అనే పదజాలాన్ని ఎలా వాడతారని వారు ప్రశ్నించారు. సభలో అశాంతిని ప్రేరేపించే విధంగా ఉన్న కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలను వెంటనే అసెంబ్లీ రికార్డుల నుంచి తొలగించాలని స్పీకర్ను డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఉన్న మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు ఎన్నికల సమయంలో కుంగిపోయాయి. అది నిర్మాణ లోపం కారణంగానే కుంగిపోయిందని నిపుణులు నివేదిక ఇచ్చారు.ఈ అంశం రాజకీయంగా చర్చనీయాంశం కావడంతో పాడి కౌశిక్ రెడ్డి పేల్చేశారన్న ఆరోపణలను తెరపైకి తెచ్చారు. సభలో మర్యాదపూర్వక పదజాలం వాడాలని, నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదని అధికార పక్షం హెచ్చరించింది. ఈ పరిణామాలతో సభలో కొద్దిసేపు వాగ్వాదం చోటుచేసుకుంది.

వార్తాతరంగాలు మంగళవారం 30 డిసెంబర్ 2025

## పేట రూరల్ ఎస్సై పై చర్యలు తీసుకోవాలి

**డిజిపి కి ఫిర్యాదు**



**నారాయణపేట డిసెంబర్ 29:( స్కైన్యూస్)** ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన నారాయణపేట రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ రాముడు పై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డికి విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ప్రచార ప్రముక్ బాలస్వామి సోమవారం మధ్యాహ్నం హైదరాబాదులోని రాష్ట్ర డిజిపి కార్యాలయంలో డిజిపిని కలిస లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి అత్యుత్సాహం ప్రదర్శించిన నారాయణపేట రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ రాముడు పై చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు తగిన ఆధారాలు సమర్పించారు. ఎవరు ఏ స్థాయి వ్యక్తి అనే విచక్షణ మరిచిపోయి వ్యవహరించిన రాముడు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఒక పార్టీకి అనుకూ లంగా వ్యవహరిస్తూ ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించారని వివరించారు. ఇదే విషయమై ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ కు కూడా ఫిర్యాదు చేశానని చెప్పారు. అయిన వ్యవహార శైలిపై కేంద్ర దర్యాప్తు సంస్థలు కూడా పరిశీలిస్తున్నాయని పగుడాకుల బాలస్వామి తెలియజేశారు. ఫిర్యాదు విషయంలో డిజిపి గారు స్పందిస్తూ వెంటనే విచారణ జరిపిస్తామని చెప్పినట్లు బాలస్వామి తెలియజేశారు.

## కన్నకొడుకు నమ్మించి మోసం చేశాడని కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన తల్లి...



**గద్వాల, డిసెంబర్ 29(స్కై న్యూస్):** కన్నకొడుకు తల్లి నమ్మించి మోసం చేశాడని ఓ తల్లి ప్రజావాణిలో కలెక్టర్ కు పిర్యాదు చేసింది. సోమవారం పిర్యాదుల దినోత్సవ సందర్భంగా పట్టణంలోని సుంకలమ్మ మెట్టు వీదిలో నివాసం ఉంటున్న బోయ నర్సమ్మ భర్త చంద్రన్న అనే మహిళ ప్రజావాణిలో ఆమె గోడు వినిపించి తల్లడిల్లింది.ఆమె భర్త చంద్రన్న మరణించక ముందు అనారోగ్యంతో వున్న నా భర్తను, నన్ను జీవితాంతం వారి బాగోగులు చూసుకుంటానని నమ్మించి ఆమె భర్త పేరు పై వున్న స్వంత ఇంటిని తన కుమారుడు గిఫ్ట్ డీడ్ చేయించుకున్నాడని, తీర ఆమె భర్త మరణించాక తల్లీ అని చూడకుండా ఆమెను ఇంటి నుండి తరిమేసి బజారు పాలు చేశాడని రోదించింది. పక్షవాతంతో కాళ్ళు నడవలేక, మందులకు డబ్బులు లేక, చూసుకునే దిక్కులేక బ్రతుకు భారం అయిందని ఆవేదన వెల్లబుచ్చింది. నా సమస్య పై స్పందించి నాకు న్యాయం చేయాలని ఆమె అధికారులను కోరారు.

## మహిళల రక్షణ అందరి బాధ్యత..

**అడిషనల్ కలెక్టర్ శ్రీను**



**నారాయణపేట డిసెంబర్ 29: (స్కై న్యూస్)** మహిళల రక్షణ ప్రతి ఒక్కరి కర్తవ్యమని నారాయణపేట రెవిన్యూ అదనపు కలెక్టర్ శ్రీను అన్నారు.సోమవారంమహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పోష్ చట్టం గురించి జిల్లా అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన అడిషనల్ కలెక్టర్ శ్రీను మాట్లాడుతూ పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ, నిషేధం, పరిష్కార చట్టం, 2013 గురించి వివరించారు. మహిళలరక్షణ,మహిళాభివృద్ధి , మహిళా సాధికారత కోసం అందరం కృషి చేద్దామన్నారు.ఈ కార్యక్ర మంలో డీపీఆర్ఓ రషీద్, మహిళా సాధికారత కేంద్రం జిల్లా కోర్డినేటర్ నర్సింహులు, జెండర్ స్పెషలిస్టులు అనిత, నరసింహ, లీగల్ కౌన్సిలర్ రామాదేవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## డి ఈ ఓ పై చర్యలు తీసుకోవాలి




**నాగర్ కర్నూల్ డిసెంబర్ 29 (స్కై న్యూస్)** జిల్లాలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు కొమ్ముకాస్తూ ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడంలేదని అలాంటి జిల్లా విద్యాశాఖ అధికారిపై వెంటనే ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని బిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొంగరి రామకృష్ణ జిల్లా అధ్యక్షులు మద్దెల బండ సాయిబాబా డిమాండ్ చేశారు సోమవారం జిల్లా అదనపు కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పలు పర్యాయాలు ఫిర్యాదులు చేసిన చర్యలు తీసుకోకుండా ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని కార్యాలయానికి వెళ్లి విద్యాసంస్థలకు సంబంధించిన సమాచారం అడిగిన తప్పుడు సమాచారం అందిస్తున్నారని ఆరోపించారు. ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న సిబ్బందికి ఈఎస్ఐ పీఎఫ్ లాంటి సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని తప్పుడు సమాచారం అందిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు ప్రైవేటు పాఠశాల పాఠశాలల యాజమాన్యాలు వివాహరిస్తున్న తీరుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ప్రైవేటు పాఠశాలలను వ్యాపార కేంద్రాలుగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షులు రామచందర్ నాయకులు గణేష్ రాము తదితరులు పాల్గొన్నారు

## పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేని ని పరామర్శించిన తుంబూరు దయాకర్ రెడ్డి



**కొత్తగూడెం డిసెంబర్ 29( న్యూస్)**ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆసుపత్రిలో కాలుకు శస్త్ర చికిత్స చేయించుకున్న పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరావు ను సోమవారం రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డ్ ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జి తుంబూరుదయాకర్ రెడ్డి పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరు, ప్రస్తుత ఆరోగ్య స్థితిగతులపై అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# షాద్ నగర్ పట్టణంలో చికెన్, మటన్ మాంసపు దుకాణాల్లో ఎక్కడ చూసినా అపరిశుభ్రత..

నిద్రమత్తులో మున్సిపాలిటీ అధికార పరిశుభ్రత నిఘా వ్యవస్థ..పడకేసిన పాలన యంత్రాంగం..

షాద్ నగర్ పట్టణం లో చికెన్ మటన్ షాపులను పర్యవేక్షణ చేయాలని మున్సిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేసిన కన్స్యూమర్ కమిషన్ మీడియేటర్ డి. గోపాల్ నారాయణ



**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్, డిసెంబర్ 29 :-** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం మున్సిపాలిటీ ప్రాంతం లోని చికెన్, మటన్ షాపులలో పరిశు భ్రత లోపించిందని, చికెన్ మటన్ షాపులను పర్యవేక్షణ చేయాలని మున్సిపల్ కమిషనర్ కు కన్స్యూమర్ కమిషన్ మెంబర్ (మీడియేటర్) డి. గోపాల్ నారాయణ విజ్ఞప్తి చేసారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబంధిత అధికారుల చూసి చూడనట్లుగా నిర్లక్ష్య ధోరణి అవలంబించడంతో షాద్ నగర్ పట్టణంలో చికెన్, మటన్ మాంసపు దుకాణాల్లో ఎక్కడ చూసినా అపరిశుభ్రత రాజ్యమేలుతుందని డి. గోపాల్ నారాయణ తెలిపారు సంబంధిత అధికారులు, సానిటరీ ఇన్స్పెక్టర్, వెటర్నరీ అధికారుల నిర్లక్ష్యంతోనే మాంసపు దుకాణాల యజమానులు నిబంధనలను ఉల్లంఘించి శుభ్రత పాటించడం లేదని




ఆయన పేర్కొన్నారు ఆయన స్వయాన కొన్ని చికెన్, మటన్ షాప్ కు వెళ్లి చూడంతో పారిశుద్ధ్యం లోపించి దుర్వాసన రావడం జరిగిందని ఆయన అన్నారు పరిసర ప్రాంతమంతా చాలా అపరిశుభ్రంగా ఉందని ఆయన తెలిపారు పాన్ మసాలా గుట్కాలు తింటూ అక్కడే ఉమివేయడం చూసి షాప్ యజమానికి గిరాకి రాదని శుభ్రత పాటించాలి సూచనలుఇవ్వటం జరిగిందన్నారు ఇలాంటి దుకాణాలను నెలకు ఒకసారి ప్రత్యక్షంగా పర్యవేక్షించి పరిశీలించి వారి పై ఫైన్ వేయాలనీ మున్సిపాలిటీ సానిటరీ ఇన్స్పెక్టర్, మున్సిపల్ సూపర్వైజర్లు, వెటర్నరీ అధికారులకు, ఫుడ్ ఇన్స్పెక్టర్ లకు



ఆయన విజ్ఞప్తి చేశారు, చికెన్, మటన్ మాంసపు కోణాలలో అపరిశుభ్రత ఉండడంతో వినియోగదారులు అనారోగ్యానికి గురి అవుతారన్నారు పరిసరాల పరిశుభ్రత స్వచ్ఛత తోనే ఆరోగ్యం సాధ్యమవుతుందని ఆయన అన్నారు చికెన్ మటన్ దుకాణాలకు వినియోగదారులు కొనుగోలుకు వెళ్లినప్పుడు షాపులలో పరిశుభ్రత పాటిస్తున్నారా లేదా అని పరిశీలించే బాధ్యత కూడా ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు.

# ఉప్పల్ జోనల్ లో సర్కిల్ ఆఫీసులు లేకపోవడంతో ఇబ్బందుల్లో డిప్యూటీ కమిషనర్లు...

గ్రేటర్ విస్తరణలో సరిపడా సర్కిల్ ఆఫీసు గదులు, సిబ్బంది లేక ఇబ్బంది పడుతున్న కమిషనర్లు

కొత్త జోనల్ కార్యాలయాలతో ప్రజల సమస్యలు తీరేనా ? అధికారులు తీర్చేనా ?

గ్రేటర్ విస్తరణలో భాగంగా కొత్త సమస్యలు ఎదుర్కొంటున్న అధికారులు

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 29 (స్కై న్యూస్):** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ విస్తరణలో భాగంగా ఉప్పల్ జోన్ లో సరిపడా సర్కిల్ ఆఫీసు, సిబ్బంది లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న డిప్యూటీ కమిషనర్లు శ్రీహరి నిత్యానందులు అని సందర్శకులు అన్నారు. వివరాల్లోకి వెళితే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ విస్తరణలో భాగంగా 300 డివిజన్లు ఏర్పాటు చేస్తూ ఇచ్చినటువంటి ఉత్తర్వులను అనుసరించి ఏర్పాటు చేసిన సర్కిల్ ఆఫీసులలో జోనల్ ఆఫీస్ లో ఏర్పాటు చేయగా ఉప్పల్ జోన్ లో కొత్తగా ఏర్పాటు చేసినటువంటి నాచారం సర్కిల్ ఆఫీసు ఏర్పాటు చేయకపోవడంతో కాప్రా సర్కిల్ ఆఫీసులోనే ఇద్దరు అధికారులు కూర్చొని పలు రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సర్కిల్ ఆఫీస్ కు సరిపడ సెక్షన్ ఆఫీసుల గదులు లేకపోవడంతో కమిషనర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సందర్శకులు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా దీనిపై దృష్టి సారించి కొత్తగా ఏర్పాటు అయినటువంటి సర్కిల్ ఆఫీసులు ఏర్పాటు చేసి సిబ్బంది కొరత లేకుండా చూడాలని కార్యాలయాలకు వచ్చే సందర్శకులు తెలిపారు. కొత్త సర్కిల్ కార్యాలయాలు ఏర్పాటు చేశారు కానీ అధికారులకు సరిపడా సిబ్బంది లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, గతంలోనే సిబ్బంది కొరత ఉండేదని అది మరింత పెరిగిందని అధికారులు






సక్రమంగా కార్యక్రమాలు నిర్వహించాలంటే తగినంత సిబ్బంది ఉండాలని సిబ్బంది లేనట్లయితే అధికారులు ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని కార్యకలాపాలు జరిపించడంలో ఇబ్బందులు తప్పవని పదేపదే తెలిపారు. సర్కిల్ ఆఫీసులో ఏర్పాటులో సిబ్బంది సమకూర్చడంలో ప్రభుత్వం చొరవ చూపి కమిషనర్లకు ఇబ్బంది లేకుండా చూడాలని సర్కిల్ కార్యాలయాలకు వచ్చే ప్రజలు గ్రేటర్ కమిషనర్ ని ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రభుత్వ స్థలాల్లో మట్టి తవ్వకాలు, పురాతన బావుల కబ్జాపై కలెక్టర్‌కు ఫిర్యాదు..

**గద్వాల, డిసెంబర్ 29(స్కై న్యూస్):**జోగులాంబ గద్వాల జిల్లాలో ప్రభుత్వ భూముల అక్రమ తవ్వకాలు, పురాతన కట్టడాల పరిరక్షణపై సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ గళమెత్తింది. ఈ మేరకు అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు.?ప్రధాన సమస్యలు:?అక్రమ మట్టి తవ్వకాలు: గట్టు మండల కేంద్రంలో ప్రభుత్వ స్థలాల నుండి అక్రమంగా మట్టిని తవ్వి విక్రయిస్తున్నారని, దీనిపై గ్రామ పంచాయతీ తీర్మానం చేసినా అధికారులు స్పందించడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు.?చారిత్రక బావుల కబ్జా: గద్వాల మున్సిపల్ పరిధిలోని పురాతన కట్టడాల మెట్ల బావి అన్యాక్రాంతం అవుతున్నా పట్టించుకోవడం లేదని అసోసియేషన్ ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు.?శాంతి భద్రతల సమస్య: అక్రమాలను ప్రశ్నిస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులపై రాజకీయ అండదండలతో దాడులకు దిగుతున్నారని, ఇది శాంతి భద్రతల విఘాతానికి దారితీస్తోందని పేర్కొన్నారు.?తక్షణ చర్యలకు డిమాండ్:?గాంధీజీ కన్న 'గ్రామ స్వరాజ్యం' కల నెరవేరాలంటే గ్రామాల్లో జరుగుతున్న ఇటువంటి అక్రమాలను అరికట్టాలని, బాధ్యులపై కఠిన చర్యలు



తీసుకోవాలని సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు కె. మోహన్ రావు డిమాండ్ చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై పోలీస్ కేసులు నమోదు చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

# రతన్ టాటా సేవలు అజరామరం









**కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్**

**కొత్తగూడెం డిసెంబర్28( స్కై న్యూస్):**ప్రముఖ పారిశ్రామికవేత్త, భారతరత్న రతన్ టాటా దేశానికి చేసిన సేవలు మరువలేనివని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ కొనియాడారు. ఆదివారం కొత్తగూడెంలోని టాటా ఏఐఏ బ్రాంచ్ లో రతన్ టాటా 88వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ ముఖ్య అతిథిగా హాజరై, కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ రతన్ టాటా వంటి మహోన్నత వ్యక్తి భారతదేశంలో జన్మించడం మనందరి అదృష్టమని పేర్కొన్నారు. కేవలం వ్యాపారవేత్తగానే కాకుండా, తన సంపాదనలో సింహభాగాన్ని సేవా కార్యక్రమాలకు వెచ్చించి కోట్లాది మందికి ఆదర్శంగా నిలిచారని ఆయన గుర్తు చేశారు. లాభాల కంటే విలువలకే ప్రాధాన్యతనిచ్చిన గొప్ప మానవతా వాది రతన్ టాటా అని అన్నారు. భారత పారిశ్రామిక రంగాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడంలో ఆయన కృషి అనన్యం అని పేర్కొన్నారు. యువత ఆయన అడుగుజాడల్లో నడిచి దేశాభివృద్ధికి తోడ్పడాలనీ పిలుపునిచ్చారు. అనంతరం లీడర్లు, అడ్వైసర్లు 50 మందికి పైగా రక్త దానం చేశారు. రక్త దాతలను డీఎస్పీ అభినందిస్తూ వారికి సర్టిఫికేట్ ను అందించారు. ఈ కార్యక్రమంలో టాటా ఏఐఏ బ్రాంచ్ మేనేజర్ జక్కుల సతీష్, కొచ్చర్ల కమల రాణి బామ్ రాహుల్ వెంకటేష్, లీడర్లు, అడ్వైసర్లు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# పాపిరెడ్డి గూడ స్పాంజ్ ఐరన్ పరిశ్రమతో పచ్చని పంటలు నాశనం..

**మధురాపురం రైతు అమరనాథ్ రెడ్డి ఆందోళనతో వెలుగులోకి**


**రాత్రివేళ రహస్యంగా బయటకు కాలుష్యపు పొగగతంలో పోరాటం చేసిన న్యాయవాది దివంగత వీరేందర్ రెడ్డి, రైతులు,.**

**హైకోర్టు ఆదేశాలను సైతం బేఖాదర్ చేస్తున్న పరిశ్రమ నిర్వాహకులు కాలుష్యంతో ఎనిమిది గ్రామ పంచాయతీలు సతమతం**

**రోగాల బారిన బారిన పడుతున్న జనంప్రాణాలు కోల్పోతున్న పశుసంపద**






**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ డిసెంబర్ 29 :**-దశాబ్దాల కాలంగా కాలుష్య భూతం కోరలు చాస్తోంది పచ్చని పంటలను నాశనం చేస్తుంది ప్రజలను రోగాల వారిని పడేస్తోంది పాడి ఇచ్చే పశువులను పుట్టన పెట్టుకుంటుంది ఈ దారుణాన్ని ఆపాలని దశాబ్దాల కాలంగా రైతులు పోరాటం చేస్తూనే ఉన్నారు అయినా ఫలితం శూన్యం రాత్రివేళ రహస్యంగా బయటకు వస్తున్న పొగ కాలుష్యం పచ్చని పంటలను సర్వనాశనం చేస్తూ 8 గ్రామ పంచాయతీల పరిధిలో రైతులను నానా అవస్థలకు గురిచేస్తుంది కేశంపేట మండల పరిధిలోని ఇప్పలపల్లి వద్దగల స్పాంజ్ ఐరన్ కాలుష్య పరిశ్రమ ద్వారా రైతులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఇది ఫరూక్ నగర్ మండలం మధురాపురం గ్రామానికి చెందిన రైతు లక్మాపురం అమరనాథ్ రెడ్డి ఈ కాలుష్యాన్ని మళ్లీ ఒకసారి తెరపైకి తీసుకురావడంతో విషయాలు వెలుగులోకి వచ్చాయి ఈ సమస్య ఈనాటిది కాదు ఎప్పటినుంచో పోరాటాలు, ఉద్యమాలు జరుగుతున్నాయి అయినా పరిస్థితిలో ఎలాంటి మార్పు లేదు ఇక్కడి రైతాంగాన్ని కంటికి కునుకు లేకుండా చేస్తున్న ఇప్పలపల్లి స్పాంజ్ పరిశ్రమ తీరుతెన్నులపై ఒక్కసారి గతంలోనూ, వర్తమానంలోనూ ఈ పరిశ్రమ కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు తెర తీస్తే సకాలంలో కురవని వర్షాలు అతివృష్టితో ఇబ్బందులు చేతి కందని పంటలు అందిన సహకరించని ధరలు ఇలా నిత్యం రైతు జీవితం ఒక పోరాటమే అలాంటిది ఇప్పలపల్లి, పాపిరెడ్డి గూడ, వేముల నర్వ, మధురాపురం, శేరిగూడెం, తదితర పంచాయతీల ప్రజలు వీటితోపాటు కాలుష్యంతో కూడా నిత్య పోరాటం చేయాల్సిన పరిస్థితి విపరీతమైన పొగ కాలుష్యంతో చుట్టుముట్టు పండించిన పంటలు పూర్తిగా మసిబారిపోవడం, ధాన్యం నలుపెక్కిపోవడం, పత్తి రంగు మారిపోవడం, తాగునీరు కలుషితమై పశువులు చనిపోవడం, ప్రతి చెట్టు ఆకుపై నల్లని పొగలేనువులు పెరుగుపోవడం కిరణజన్య సంయోగ క్రియ జరగకపోవడం, ప్రజలు అనారోగ్యాల బారిన పడటం ఇది నిత్య దృశ్యంగా మారింది ఈ క్రమంలో రైతులు పలు పోరాటాలు చేసినా, అధికారులు పరిశీలన చేసినా, నాయకులు హడావిడి చేసినా చివరికి పరిశ్రమ యాజమాన్యం చేతి ఆమ్యామాలతో అంతా సర్దుకుపోయేది దీనితో పోరాటం చేసే రైతులకు తిరిగి అదే కాలుష్యం అదే కష్టం ఇది దశాబ్ద కాలంగా జరుగుతున్న చరిత్ర ఇదిలా ఉండగా రైతుల తరఫున వకాల్తా పుచ్చుకొని సీనియర్ న్యాయవాది దివంగత తాంద్ర వీరేందర్ రెడ్డి చేసిన పోరాటం ఎప్పటికీ గుర్తుంటుంది 8 గ్రామ పంచాయతీల రైతులను ఏకం చేసి పరిశ్రమపై యుద్ధం ప్రకటించిన ఆయన చివరికి హైకోర్టులో కూడా దీనిపై సవాలు చేశాడు రైతుల వాదనలు విన్న హైకోర్టు పరిశ్రమ కాలుష్యం నిజమేనని నిర్ధారించుకొని రైతులకు పరిహారాలు ఇవ్వాలని, కాలుష్య నివారణ యంత్రాలు వాడాలని పరిశ్రమకు సూచించింది కానీ ఈ రెండింటిలోనూ ఒక్కటి కూడా అమలులోకి రాలేదు తర్వాత కాలంలో అనారోగ్యం బారిన పడి దివంగత వీరేందర్ రెడ్డి కన్నుమూసిన తర్వాత పరిశ్రమ నిర్వాహకుల విచ్చలవిడితనం మరీ ఎక్కువైపోయింది ఇక తమను అడిగేది ఎవరులే అనుకొని విచ్చలవిడిగా కాలుష్యాన్ని వదులుతున్నారు పంటచేలను నాశనం చేస్తున్నారు ఇప్పుడు హైకోర్టు ఆదేశాలు కూడా మళ్లీ ఒకసారి బేఖాతర్ అవుతున్నాయి ప్రస్తుతం కురిసిన వర్షాలకు పంటలు మంచి దశలో ఉండి రైతులు సంతోషిస్తున్న తరుణంలో పరిశ్రమ వదులుతున్న కాలుష్యం నిద్ర లేకుండా చేస్తుంది. రాత్రి వేళల్లో రహస్యంగా వదులుతున్న పరిశ్రమ పొగ కారణంగా పచ్చటి ఆకులు నలుపు రంగుకు మారుతున్నాయని, ఈ దుర్వాసన భరించలేక రోగాల బారిన పడుతున్నామని, పశువులు కూడా మరణిస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మధురాపురం గ్రామానికి చెందిన రైతు లక్ష్మాపురం అమర్నాథ్ రెడ్డి దీనిపై స్పందిస్తూ గతంలో ఎన్నోసార్లు పోరాటం చేసిన ఫలితం లేకుండా పోయిందని అన్నారు. కొంతమంది యూనియన్ లీడర్లు, నాయకులు, గ్రామాల సర్పంచులు పరిశ్రమ వద్ద హడావిడి చేసి ఆ తరువాత పరిశ్రమ నిర్వాహకులకు ఏదో ఒక రూపంలో లొంగిపోతున్నారని ఆరోపించారు ఒక వీరేందర్ రెడ్డి మాత్రమే నిజాయితీగా పోరాటం చేశారని ఆయన గుర్తు చేశారు ఇకనైనా నాయకులు, అధికారులు స్పందించి పరిశ్రమల్లో కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు కాలుష్యం బారి నుండి తమను మళ్లీ కాపాడాలని రైతు అమర్నాథ్ రెడ్డి ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# కంది కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతుకు న్యాయం చేయాలి

**కే ఎస్ డిమాండ్**



**నారాయణపేట డిసెంబర్ 29: (స్కై న్యూస్)** నారాయణపేట మార్కెట్ యార్డులో కంది కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి. రైతులకు న్యాయం చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ డిమాండ్ చేసింది. సోమవారం నారాయణపేట కార్యాలయంలో జరిగిన జిల్లా సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఈ ప్రాంత రైతులు పత్తి తరువాత కంది పంట సాగు చేస్తారని అన్నారు. అయితే ఈ సారి కంది కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయక పోవడం వల్ల కనీస మద్దతు ధర పొందలేక పోవుచున్నారని అన్నారు. ఇది వరకే అధికారులకు విన్నవించినా ఏర్పాటు చేయలేదని అన్నారు. కంది క్వింటాలుకు 6వేల నుంచి 7 వేల ధర లభించడంలేదని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబ. జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శాసమల బాలప్ప జిల్లా సహా కార్యదర్శి మైపాల్ రెడ్డి ఓబులాపురం కోశాధికారి పటేల్ రంగారెడ్డి మండల అధ్యక్షులుగణప్ప శ్రీనివాస్ జాజపూర్ లక్ష్మీకాంత్ శాసనపల్లి కూర రాములు షేర్నపల్లి ఉట్కూరు మండల అధ్యక్షుడు ప్రవీణ్‌తి గ్రామ అధ్యక్షుడు నర్సప్ప తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరుఅరెస్టులపై ఉన్న శ్రద్ధ పాలనపై పెట్టాలి

**బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్ దేనికి..మజీ మండల అధ్యక్షులు హుస్సేన్**




**కొత్తగూడెం డిసెంబర్ 29 (స్కై న్యూస్):** టిఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్టు చేయడంలో ఉన్న శ్రద్ధ పాలనపై పెట్టాలని కొత్తగూడెం మండల మాజీ మండల అధ్యక్షుడు హుస్సేన్ అన్నారు. కొత్తగూడెం టూ టౌన్ పోలీసులు బీఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్టు చేయడాన్ని ఆయన ఖండించారు. కారణాలు లేకుండానే ప్రతిసారి బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలను అదుపులోకి తీసుకుంటున్నారని చెప్పారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, ఈ ప్రభుత్వం పాలనపై శ్రద్ధ చూపించాలని హితవు పలికారు. అరెస్ట్ అయిన వారిలో జిల్లా నాయకులు సంకుబాపన అనుదీప్, ధన్ బాద్ సర్పంచ్ రాందాస్, పూర్ణచంద్ర నాయక్ ఉన్నారు.

# ప్రాణాలు కాపాడడం పట్ల హర్షం....





**నాగర్ కర్నూల్ డిసెంబర్ 29( స్కై న్యూస్)** బ్రెయిన్ స్ట్రోక్ తో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్న రోగికి సకాలంలో సరైన వైద్యం అందించడంతో పాటు రోగిప్రాణాలను కాపాడడం పట్ల వ్యక్తం చేస్తున్నారు. తెలకపల్లి మండలం గోరేటిపల్లి గ్రామానికి చెందిన పార్వతమ్మ అస్వస్థతకు గురి కావడంతో గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారని ఆసుపత్రిలో అత్యవసర సేవల విభాగంలో విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కే శంకర్ వెంటనే స్పందించి చికిత్స ప్రారంభించడం జరిగిందని దీనితో ఆమె ప్రాణాలను కాపాడగలడం జరిగిందన్నారు మెదడుకు రక్త సరఫరాలో అంతరాయం ఏర్పడినట్లు స్కానింగ్ ద్వారా గుర్తించి అవసరమైన ఇంజక్షన్లను అందించి సేవలు అందించిన డాక్టర్ పట్ల వైద్యులు కామ కుటుంబ సభ్యులు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. వెంటనే స్పందించి చికిత్స అందించడం వల్ల ఎడమవైపు పని చేయని ముఖం చేయి కాలు మెల్లగా సాధారణ స్థితికి రావడంతో ఆమె ప్రాణప్రాయం నుండి బయటపడినట్లు చెప్పారు విజయవంతం కావడం పట్ల డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ శేఖర్ హెచ్ ఓ డి డాక్టర్ శశికళ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శంకర్ లను అభినందించారు ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ మాట్లాడుతూ స్ట్రోక్ వంటి అత్యవసర పరిస్థితుల్లో ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ఆసుపత్రికి తరలించాలని అలాంటి సందర్భంలోనే రోగుల ప్రాణాలను కాపాడడం సాధ్యమవుతుందన్నారు. ప్రస్తుతం ఆస్పత్రిలో అన్ని రకాల అత్యవసర వైద్య సదుపాయాలు అధునాతన వసతులు అందుబాటులో ఉన్నాయని ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వ వైద్య బృందం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు

# కొందుర్గు ఎంపీడీవో ఆఫీసులో అధికారుల నిర్లక్ష్య పర్వం

## మధ్యాహ్నం 12 అయినా కానరాని సిబ్బంది వస్తున్నాం అంటూ కాలయాపన..




**రంగారెడ్డి జిల్లా స్కై న్యూస్ డిసెంబర్ 29:**- కొందుర్గు ఎంపీడీవో ఆఫీసులో అధికారులు కార్యాలయానికి సమయపాలన ప్రకారంగా రాకుండా నిర్లక్ష్యం చేస్తూ ఆలస్యంగా రావడంతో ప్రజలు అధికారులను సిబ్బందిని ఎదురు చూడాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేసారు ప్రభుత్వ కార్యాలయాల్లో పనివేళలు అంటే అధికారులకు లెక్కలేకుండా పోతోంది ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన కొందుర్గు మండల పరిషత్ కార్యాలయం (ఎంపీడీవో) సోమవారం అధికారుల గైర్హాజరుతో వెలవెలబోయింది మధ్యాహ్నం గడియారంలో ముల్లు 12 గంటలు దాటుతున్నా, కార్యాలయంలో కుర్చీలు తప్ప అధికారులు ఎవరూ కనిపించకపోవడం గమనార్హం సార్ బాటలోని కిందిస్థాయి సిబ్బంది కూడా సమయం తక్కువ తినలేదన్నట్టు వాళ్లు కూడా ఉద్యోగాలకు ఆలస్యంగా వస్తున్నారు అసలు వస్తున్నారా లేదా కూడా తెలియదు అధికారులు సిబ్బంది ప్రజలకు సేవలు అందించాల్సిన సమయంలో దర్జాగా వస్తు కాలయాపన చేస్తున్న తీరును గమనించవచ్చు, రాష్ట్ర రాజధానికి కూత పెట్టు దూరంలో ఇలా పరిస్థితి ఉంటే ఇక మిగతా గ్రామాల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకుంటున్నారని భావిస్తున్నాం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు తమ పనుల నిమిత్తం ఉదయం 10 గంటలకే కార్యాలయానికి చేరుకున్నారు కానీ గంటలు గడుస్తున్నా కార్యాలయంలో ఏ ఒక్క అధికారి కూడా సీటులో లేరు కార్యాలయం లోపల అధికారులు లేకుండా కేవలం ఖాళీ కుర్చీలు దర్శనమిస్తుండటంతో దూరప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అధికారుల కోసం కార్యాలయ ఆవరణలో పడిగాపులు కాస్తూ జనం అసహనానికి గురవుతున్నారు దీనిపై కొంతమంది మీడియా ప్రతినిధులు, బాధితులు అధికారులను ఫోన్ ద్వారా వివరణ కోరగా వారి నుండి విడ్డూరమైన సమాధానం రావడం గమనార్హం మేము ఆఫీసుకే వస్తున్నాం కాకపోతే రావడానికి కొద్దిగా సమయం పడుతుంది అంటూ నిర్లక్ష్యంగా బదులిస్తున్నారు 12 గంటలు దాటినా ఇంకా ఆఫీస్ కు రాకపోవడం, పైగా సమయం పడుతుందని చెప్పడం అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని స్థానికులు మండిపడుతున్నారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 10:30 గంటలకే అధికారులు విధులకు హాజరు కావాల్సి ఉండగా, కొందుర్గులో మాత్రం అధికారులు తమ సొంత నిబంధనలను అమలు చేస్తున్నట్లు కనిపిస్తోంది ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉండకపోతే ఎలా?" అని సామాన్య ప్రజలు ప్రశ్నిస్తున్నారు అధికారుల ఇష్టారాజ్యం వల్ల సామాన్యుల సమయం, డబ్బు వృధా అవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు జిల్లా ఉన్నతాధికారులు, ముఖ్యంగా జిల్లా కలెక్టర్ ఈ విషయంపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు కార్యాలయానికి రాకుండా సమయం పడుతుందని సాకులు చెబుతున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, మండల పరిపాలనను గాడిలో పెట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజావాణికి 19 ఫిర్యాదులు



**నారాయణపేట డిసెంబర్ 29 (స్కైన్యూస్)** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 19 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ఎ . ఓ.తదితరులు పాల్గొన్నారు.

# 252 జీవోను సవరించాలి....

**జర్నలిజంలో అనునిత్యం మార్పులు**



**నాగర్ కర్నూల్ డిసెంబర్ 29( స్కై న్యూస్)**35 ఏళ్ల క్రితం ఉన్న జర్నలిజానికి ఇప్పటికీ చాలా మార్పులు వచ్చాయని ప్రస్తుతం ప్రజా సమస్యలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర హడక్ కమిటీ కన్వీనర్ పిల్లి రామచందర్సోమవారం టి డబ్ల్యూ జేఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా మూడవ మహాసభలు కొల్లాపూర్ మండల పరిధిలోని పర్యాటక కేంద్రమైన సోమశిల గ్రామంలో ఘనంగా మహాసభలు నిర్వహించుకున్నారు ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా ఈడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర హడక్ కమిటీ కన్వీనర్ పిల్లి రామచందర్రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిగ రఘురాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణరాష్ట్ర కార్యదర్శి సలీమామాజీ జిల్లా అధ్యక్షులు రామచంద్రయ్య పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీడియా అక్రిడేషన్ ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధన జీవో నెంబర్ 252 వల్ల జర్నలిస్టులకు నష్టం జరుగుతుందన్నారు ముఖ్యంగా చిన్న పత్రికల మనుగోడ కష్టమవుతుందని తెలిపారు 2.5 లక్షల సర్క్యులేషన్ న్యూస్ పేపర్లు ఉంటేనే అక్రిడేషన్ నిబంధనలు పెట్టడం సరైనది కాదన్నారు పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం మూడు యూనియన్లు కొనసాగుతున్నాయని అందులో టి డబ్ల్యూ జేఎఫ్ కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు నిరసన కార్యక్రమాలు అక్రిడేషన్ నిబంధనలకు వ్యతిరేకంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద నిరసనలు తెలపాల్సిన బాధ్యత ఉందన్నారు అవసరం వృత్తిపరమైన విలువలు జర్నలిజంలో విలువలు కాపాడాలని బెదిరింపులకు లొంగకూడదని తెలిపారు మహిళా జర్నలిస్టులకు తగిన గౌరవం రక్షణ ఉండాలని కోరారు జర్నలిజంలో వచ్చిన విప్లవాత్మక మార్పులు జర్నలిజంల వచ్చిన విప్లవాత్మక మార్పులు ప్రజా సమస్యలపై దృష్టి సారించాలన్నారు జర్నలిజంలో వచ్చిన విప్లవాత్మక మార్పులు ప్రజా సమస్యలపై ఫోకస్ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు అక్రిడేషన్ కోసం ఉన్న కఠినమైన నిబంధనలు జీవో 242 వంటివి తొలగించాలని దీనిపై పోరాటాల కొనసాగిద్దాం అన్నారునాగర్ కర్నూలు జిల్లా టి డబ్ల్యూ జేఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నికఅధ్యక్షునిగా ఏ పరిపూర్ణం కార్యదర్శిగా వెంకటస్వామి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారుఉపాధ్యక్షులుగా చారకొండ వెంకటేష్, రజిని బాబు మేకల శివ కోశాధికారిగా బాదం పరమేష్ జిల్లా కమిటీ సభ్యులు పరమేష్ గంధం బంగారయ్య మల్లేష్ సురేందర్ తరుణ్ లక్ష్మోజి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా తాటికొండ కృష్ణ చక్కర రామచందర్ జాతీయ కౌన్సిల్ మెంబర్లుగా సిపి మల్లికార్జున్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

# నూతన ఆవిష్కరణలకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం...

**నూతన సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులు**

**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 29( స్కై న్యూస్)** నూతన ఆవిష్కరణలకు వైజ్ఞానిక ప్రదర్శనలు మంచి వేదికలుగా పనిచేస్తున్నాయని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు సోమవారం జిల్లా కేంద్రంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండి కొత్త ఆలోచనలపై దృష్టి సారించి నూతన సాంకేతిక రంగాన్ని నిరంతరం అధ్యయనం చేస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. సైన్స్ అంటేనే వాస్తవాలకు ప్రతిబింబమని ప్రకృతిలో దాగి ఉన్న సత్యాలను సైన్స్ ద్వారా పరిశీలించవచ్చని వివరించారు ప్రతి ఒక్కరు జీవితంలో సైన్స్ ద్వారానే ఎదగడం జరుగుతుందన్నారు. దేశ విదేశాలకు నేడు అతి తక్కువ సమయంలో విమానాల ద్వారా ప్రయాణం చేయడం సాంకేతికత ద్వారానే సాధ్యమైందని ప్రతి ఒక్కరు పరిశోదాత్మక దృష్టితో విద్యను అభ్యసించాలని కోరారు అనంతరం విద్యార్థులు తయారుచేసిన చిత్ర ప్రదర్శనను పరిశీలించి వాటి వివరాలను తెలుసుకున్నారు ఈ



సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాస్థాయిలో నిర్వహిస్తున్న వైజ్ఞానిక ప్రదర్శనకు 360 ప్రదర్శనలు 93 ఇన్స్పైర్ ప్రదర్శనలు విద్యార్థులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు జిల్లాలో సైన్స్ పట్ల అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు ఈ ప్రదర్శనలో ప్రతిభను కనబరిచి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో విజేతలుగా నిలవడం జరిగిందన్నారు జిల్లాలోని బల్మూరు పాఠశాలకు



చెందిన చందు యువ శాస్త్రవేత్త అవార్డులు అందుకున్నట్లు వివరించారు ఈ కార్యక్రమం లో జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ రావు నోడల్ అధికారి కురుమయ్య సెక్టోరియల్ అధికారులు కిరణ్ కుమార్ వెంకటేశ్వర్లు వెంకటయ్య షర్ఫుద్దీన్ నూరుద్దీన్ శోభారాణి నరసింహులు శ్రీనివాస్ రెడ్డి తో పాటు మండల విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# సరుకులివ్వరూ..సహకరించరు

**ఆర్టీసీ సంస్థలో ఇదేం గోల్ మాల్**

వినియోగదారుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని సమయానికి అందించే దిశగా ఆర్టీసీలో సరుకు రవాణా వ్యవస్థను ఏర్పాటు చేశారు కానీ నిర్వహకుల అడ్డగోలు వ్యవహారంతో రవాణా వ్యవస్థతో వినియోగదారులు అడ్డగోలు అవస్థకు గురవుతున్నారు రంగారెడ్డి జిల్లాలోని షాద్ నగర్ ఆర్టీసీ బస్ డిపోలో కనిపించే దృశ్యమిది ఒక్కసారి వివరాల్లోకి వెళ్తే షాద్ నగర్ ఆర్టీసీ కార్గో కొరియర్సర్వీస్ మేనేజర్ గూడ్స్ వచ్చినా ఇన్ఫర్మేషన్ ఇవ్వకుండా ఎస్కేప్ చేస్తున్నారని కమిషన్ మెంబర్ గోపాల్ నారాయణ తెలిపారు షాద్ నగర్ ఆర్.టి.సీ కొరియర్ సర్వీస్ రెస్పాన్స్ సరిగ్గా లేదని ఆయన అన్నారు ప్రతి కొరియర్ ఐటమ్ గూడ్స్ బాక్స్ కు 30 రూపాయలు వసూలు చేస్తూ రిసిప్ట్ ఇవ్వడం లేదని అన్నారు విషయంలో స్వయానా కన్జూమర్ కమిషన్ గోపాల్ నారాయణ సమక్షంలో తేదీ 27-12-2025 సమయం 12 గం. లకు న అమౌంట్ వసూలు చేయడం జరిగినదని ఆయన ప్రశ్నించి నిలదీయగా అమౌంట్ వాపాసు ఇవ్వటం జరిగిందని ఆయన అన్నారు కొరియర్ అబ్బాయిలు సరైన రెస్పాన్స్ ఇవ్వకుండా కంజుమర్ ను చీటింగ్ చేస్తున్నారని ఈ కొరియర్ సెల్ పై ఆర్టీసీ డిఎం పర్యవేక్షణ చేయాలి లేనిపక్షంలో కంజూమర్ కమిషన్ నుంచి నోటీసులు ఇవ్వడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు అదేవిదంగా క్యాష్ తీసుకోవడం చట్టరీత్యా నేరం లేదా రిసెప్ట్ ఇవ్వాలి అని ఆర్.టి.సి డీ.ఎం కు విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన



పేర్కొన్నారు సమానుల బాక్సులను స్వయంగా కంజూమరే సర్వీస్ చేసుకోవడం అన్యాయమని ఆయన తెలిపారు



ఇప్పటికైనా షాద్నగర్ ఆర్టీసీ పార్సల్ గూడ్స్ సర్వీస్ సంస్థ సర్వీస్ మేనేజ్మెంట్ సరి చేసుకోవాలని ఆయన కోరారు లేనిపక్షంలో కన్జ్యూమర్ కమిషన్ నుంచి నోటీసులు పంపడం ఖాయమని ఆయన హెచ్చరించారు.

## జర్నలిస్టులకు డైరీలు అందజేసిన నాగరాజు



**జోగులాంబ గద్వాల, డిసెంబర్ 29(స్కై న్యూస్):**మల్దకల్ మండల ఆర్యవైశ్య సంఘ వ్యవస్థాపకులు మనసానీ నాగరాజు ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి సంబంధించిన నూతన డైరీలను, బ్యాగులను మల్దకల్ మండల జర్నలిస్టు సోదరులకు సోమవారం అందజేశారు. స్థానిక శ్రీకన్యకా పరమేశ్వరి దేవాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు బాదాం శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు భీమ రాయుడు తదితరులు హాజరు కాగా జర్నలిస్టులు అశోక్ శ్రీనివాసులు వెంకటేశ్వర్లు గోవర్ధన్ గౌడ్ మురళీధర్ గౌడ్ పాల్గొన్నారు.

## పెద్దపల్లి గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి

**మల్దకల్, డిసెంబర్ 29(స్కై న్యూస్):** మల్దకల్ మండలం నందు పెద్దపల్లి గ్రామంలో గొర్రెలకు మరియు మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా పెద్దపల్లి గ్రామ సర్పంచ్ కే శిరీష రాజశేఖర్ రెడ్డి హాజరై, పశువైద్యాధికారిని డాక్టర్ ఉష తో కలిసి గొర్రెల కాపారులకు ఉచిత నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరిగింది. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ అవకాశాన్ని గొర్రెలు మరియు మేకల పెంపకదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గ్రామంలో మొత్తం 400 గొర్రెలు మరియు 100 మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు త్రాగించడం జరిగింది.ఈ కార్యక్రమం లో పశువైద్య సిబ్బంది మధు, గ్రామస్తులు రాజశేఖర్ రెడ్డి, శ్రీశైలం,పాల వెంకటేష్,చిన్న రంగన్న మరియు గొర్రెల కాపారులు పాల్గొన్నారు.

## వావర్ స్వామియే శరణం అయ్యప్ప....

**దేవరకద్ర, అమరచింత డిసెంబర్ 29 (స్కై న్యూస్);** అమరచింత పట్టణానికి చెందిన షేక్ అహ్మద్ నజీర్ అహ్మద్ రిటైర్డ్ టీచర్ సోమవారం అయ్యప్ప స్వాములకు కు హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అయ్యప్పలకు బిక్ష వడ్డించారు.ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేస్తున్నామన్నారు.అనంతరం ఆలయ కమిటీ శాలువ తో సన్మానించారు.

# జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీసుల హెచ్చరిక!

**నూతన సంవత్సర వేడుకలు శాంతియుతంగా, సురక్షితంగా జరుపుకోవాలి ?**

**జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు**

**జోగులాంబ గద్వాల, డిసెంబర్ 29(స్కై న్యూస్):**నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలు భంగం కలగకుండా ఉండేందుకు, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ క్రింది నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని జోగులాంబ గద్వాల్ జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు గారు తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇవి అస్సలు చేయవద్దు:డ్రంక్ అండ్ డ్రైవ్: .మద్యం సేవించి వాహనం నడిపితే వాహనం సీజ్ చేయడంతో పాటు భారీ జరిమానా మరియు కేసు నమోదు చేయబడుతుంది.ర్యాష్ డ్రైవింగ్: బైక్ రేసింగ్‌లు, అతివేగంగా వాహనాలు నడపడం, సైలెన్సర్లు తొలగించి శబ్దం చేయడం నిషేధం. బహిరంగంగా మద్యం సేవించడం: రోడ్లు, పార్కులు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరం.డీజే నిషేధం: శబ్ద కాలుష్యం కలిగించే డీజేలు, అధిక శబ్దంతో మ్యూజిక్ సిస్టమ్‌లకు అనుమతి లేదు. అసభ్య ప్రవర్తన: రహదారులపై గుంపులు గుంపులుగా చేరి ఇతరులకు అసౌకర్యం కలిగించడం, అసభ్యంగా ప్రవర్తించడం నేరం.అనుమతి లేని ర్యాలీలు / వేడుకలు: పోలీసుల అనుమతి లేకుండా ర్యాలీలు, పార్టీల నిర్వహణకు వీలు లేదు.పబ్లిక్ ప్రాపర్టీకి నష్టం: రోడ్ సైన్‌బోర్డులు, స్ట్రీట్ లైట్లు తదితర ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగిస్తే కేసులు నమోదు చేస్తారు.ఇవి తప్పనిసరిగా గుర్తుంచుకోండి:పోలీసు అనుమతి తప్పనిసరి: ఏదైనా ఈవెంట్, పార్టీ లేదా సమావేశం



నిర్వహించాలంటే ముందస్తు అనుమతి తీసుకోవాలి.సైబర్ భద్రత: న్యూ ఇయర్ ఆఫర్ల పేరుతో వచ్చే ఫేక్ లింక్స్, కాల్స్‌కు స్పందించవద్దు. బ్యాంక్, ఓటీపీ వివరాలు ఎవరికీ ఇవ్వకండి. మైనర్లు: మైనర్లకు వాహనాలు ఇవ్వకండి. ఇలాంటి ఘటనల్లో తల్లిదండ్రులపై కూడా చర్యలు ఉంటాయి.హెల్మెట్ ు సీటుబెల్ట్: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించాలి.సహకారం: పోలీస్ తనిఖీలకు ప్రజలు సహకరించాలి. మీ క్షేమమే మా బాధ్యత:నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులు, మిత్రులతో కలిసి ఆనందంగా, బాధ్యతాయుతంగా జరుపుకోవాలని జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేస్తోంది. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించండి.

# పరిష్కరించకపోతే సమ్మె ఉధృతం

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 29 (స్కై న్యూస్)** సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో పనిచేస్తున్న కార్మికుల వేతనాల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య హెచ్చరించారు కలెక్టర్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మెకు ఆయన హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల వేతన సమస్యపై కలెక్టర్ మరియు జిఎస్డివో వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. గత పది నెలలుగా కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడం వల్ల అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని దాదాపు 60 మంది కార్మికులు ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్న అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని మండిపడ్డారు. దాదాపు 5 సంవత్సరాల క్రితం విధులలో చేరిన కార్మికులకు ఇచ్చే నియామక ఉత్తర్వులలో 21 500 ఇవ్వవలసి ఉండగా 13450 రూపాయలు మాత్రమే వేతనం చెల్లిస్తూ అవి కూడా గత పది నెలలుగా ఇవ్వకపోవడంతో అర్థాకలితో అలమటిస్తున్నారని వివరించారు. ఈఎస్ఐ పీఎఫ్ వంటి



సౌకర్యాలు లేకపోవడం వల్ల జీవితాలకు భద్రత లేకుండా పోయిందని విమర్శించారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మధు జిల్లా అధ్యక్షుడు యాదగిరి నాయకులు హరిబాబు నాగరాజు తిరుమలేష్ నవీన్ కుమార్ రామస్వామి కవిత చిన్నబాబు నాగార్జున అరుణ అంజనమ్మ ఉమా సైదమ్మ వరలక్ష్మి లక్ష్మి నిర్మల తదితరులు పాల్గొన్నారు

## విద్యతో పాటు క్రీడల్లో కూడా ముందుండాలి....

**ఎస్ఐ స్వాతి దేవరకద్ర**



**అమరచింత డిసెంబర్ 29 (స్కై న్యూస్);** అమరచింత పట్టణంలో జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల దేశాయి మురళీధర్ రెడ్డి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దేశాయి ప్రకాష్ రెడ్డి సేవాసమితి ఆధ్వర్యంలో సోమవారం మాజీ అడ్వకేట్ జనరల్ సీనియర్ న్యాయవాదులు దేశాయి ప్రకాష్ రెడ్డి గారి జన్మదిన వేడుకల్లో భాగంగా అమరచింత ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడలు ఆటల పోటీలు అమరచింత ఎస్సై స్వాతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ స్వాతి మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడల్లో కూడా ముందుండాలని, క్రీడలు మానసిక ఉల్లాసమని ఇస్తావని అన్నారు. అనంతరం దేశాయి ప్రకాష్ రెడ్డి సేవా సమితి అధ్యక్షులు సయ్యద్ కలాం పాష మాట్లాడుతూ దేశాయి ప్రకాష్ రెడ్డి జన్మదిన సందర్భంగా గత 15 సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా ముందుండాలని ప్రతిభ కనబరచాలని పాఠశాల విద్యార్థులకు కబడ్డీ కొక్కో రన్నింగ్ రింగ్ బాల్ వాలీబాల్ చిత్రలేఖనం ఉపన్యాస పోటీలు పాటల పోటీలు వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నట్లు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పద్మమ్మ శారదమ్మ ఉపాధ్యాయులు శ్రీనివాసులు ఉపాధ్యాయురాలు మమత జ్యోతి హరిత శ్రావణి ఆనందలక్ష్మిరాజేశ్వరి విమల షకీలా బేగం తదితరులు పాల్గొన్నారు.

## మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోట రాములుని హౌస్ అరెస్ట్ చేసిన చిన్న చింతకుంట పోలీసులు...

**చిన్న చింతకుంట డిసెంబర్ 29 (స్కై న్యూస్);** చిన్న చింతకుంట మండలం పర్దిపూర్ గ్రామం నుంచి పెండింగ్ లో ఉన్న మాజీ సర్పంచ్ ల బిల్లులు వెంటనే విడుదల చేయాలనీ తెలంగాణ అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న చిన్న చింతకుంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోట రాములుని సోమవారం చిన్న చింతకుంట పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.ఈ సందర్బంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కోట రాములు మాట్లాడుతూ అక్రమ హౌస్ అరెస్ట్ లతో మాజీ సర్పంచ్ ల ఉద్యమాన్ని ఆపలేరని,కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఎమ్మెల్యే మాజీ సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా కాలయాపన చేస్తుందని వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేయకుంటే అసెంబ్లీ సమావేశాలు జరగకుండా అడ్డుకుంటామని, అదే విధంగా మాజీ సర్పంచ్ లు అంతా కలిసి కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను గ్రామాల్లో తిరగకుండా అడ్డుకుంటామని అన్నారు.

## తపస్ జిల్లా అధ్యక్షుడు నర్సింహా కు ఘన సన్మానం...

**నారాయణపేట డిసెంబర్ 29: (స్కైన్యూస్)**నారాయణపేట జిల్లా నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన నర్సింహా ను సోమవారం ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.నారాయణపేట మండలం జాజాపూర్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న నరసింహ తపస్ నారాయణపేట జిల్లా అధ్యక్షులుగా ఎన్నికయ్యారుం.ఈ శుభ సందర్భంగా జాజాపూర్ గ్రామ సర్పంచ్ సంగీత ఉపసర్పంచ్ లక్ష్మణ్ కాంగ్రెస్



యువ నాయ కుడు రవీందర్ రెడ్డి,రాములుఆధ్వర్యంలో పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మా గ్రామంలో విధులు నిర్వహించే ఉపా ధ్యాయుడు జిల్లా అధ్యక్షు డిగా ఎన్నిక కావడం అభి నందనీయమనిఅన్నారు.పాఠశాలలో చక్కనివిధి నిర్వ హణతో పాటు అదనంగా ఉపాధ్యాయ సమస్యల కోసం పోరాడుతున్న తపస్ అధ్యక్షుని సేవలు కొని యాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయురాలు భారతి, ఉపాధ్యాయ బృందం విజయ, మధు సూదన్ రావు, లక్ష్మణ్, మంగళ, నిర్మల, శిరీష, రఘురామేశ్వర్ రెడ్డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ 141 వ జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చిన్న చింతకుంట డిసెంబర్ 29 (స్కై న్యూస్);** చిన్నచితకుట మండల కేంద్రంలో 141 వ జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులువై.నరేందర్ రెడ్డి పిలుపుమేరకు సోమవారం మండలంలోని వివిధ గ్రామాల నూతనంగా జెఎన్నుకోబడిన సర్పంచులు, ఉప సర్పంచులు,వార్డు మెంబర్స్ మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు చేసిన పాల్గొన్న ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జెండావిష్కరించి కాంగ్రెస్ పార్టీ 141 వ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో× పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సంఘ అభివృద్ధితోపాటు సేవా కార్యక్రమాలపై దృష్టి...

**మేర సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్ల పాండు**

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 29( స్కై న్యూస్)** జిల్లాలో మేరా సంఘం అభివృద్ధికి మరియు సామాజిక సేవా కార్యక్రమాలలో మేర సంఘం నాయకులు కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు తాళ్లపాటు కోరారు సోమవారం స్థానిక నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ జాతి ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేయడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో మేర కులస్తులకు ప్రాధాన్యత కల్పించే విధంగా చర్యలు తీసుకుంటానని వివరించారు. అధ్యక్షులుగా బోనగిరి లింగం కార్యదర్శిగా రాచర్ల శివకుమార్ కోశాధికారిగా పానుగంటి నరసింహ గౌరవ అధ్యక్షులుగా తాళ్ల బాలరాజు ఉపాధ్యక్షులుగా వెంపటి నటరాజ్ సహాయ కార్యదర్శిగా శ్రీనివాసులు సలహాదారులుగా రామ్మోహన్ రమేష్ ప్రచార కార్యదర్శిగా తాళ్ల యాదగిరి మహేష్ కార్యనిర్వాహక సభ్యులుగా చందు ఉదయ్ కుమార్ లను ఎన్నుకున్నారని తెలిపారు



# కూరలో ఉప్పు ఎక్కువ పడిందా?

ఆహార రుచిని పెంచడంలో ఉప్పు పాత్ర మెజారిటీ వంతు ఉంటుంది. ఉప్పు అస్సలు లేకపోయినా.. కొంచెం ఎక్కువ ఉప్పు ఉన్నా ఆహారం రుచి చెడిపోతుంది. ఎక్కువ ఉప్పు ఉన్నప్పుడు చాలా మంది తాము చేసిన కష్టమంతా వృధా అయిందని భావించి ఆహారాన్ని చెత్తలో పడేస్తుంటారు. ఆహార రుచిని పెంచడంలో ఉప్పు పాత్ర మెజారిటీ వంతు ఉంటుంది. ఉప్పు అస్సలు లేకపోయినా.. కొంచెం ఎక్కువ ఉప్పు ఉన్నా ఆహారం రుచి చెడిపోతుంది. ఎక్కువ ఉప్పు ఉన్నప్పుడు చాలా మంది తాము చేసిన కష్టమంతా వృధా అయిందని భావించి ఆహారాన్ని చెత్తలో పడేస్తుంటారు. ఆహారంలో ఎక్కువ ఉప్పు ఉంటే ఆందోళన గురికావలసిన అవసరం లేదు. ఈ కింది కొన్ని చిట్కాలను అనుసరించడం ద్వారా మీ వంట రుచిని సర్దుబాటు చేసుకోవచ్చు. ఎక్కువ ఉప్పు వల్ల వంటకం రుచి చెడిపోతే రుచిని సమతుల్యం చేయడానికి మీరు వంటకంలో పెరుగు వేయవచ్చు. వంటకంలో రెండు టేబుల్ స్పూన్ల పెరుగు వేసి రెండు నిమిషాలు ఉడికించాలి. ఇది ఉప్పు శాతాన్ని సమతుల్యం చేస్తుంది. ఇలా చేయడం వల్ల వంటకం రుచి కూడా మెరుగుపరుస్తుంది. మీరు వేయించిన శనగ పిండిని కూడా ఉపయోగించవచ్చు. మీ వంటకంలో పొరబాటున ఉప్పు ఎక్కువ పడితే వేయించిన శనగ పిండిని జోడించవచ్చు. ఇది అదనపు ఉప్పును సమతుల్యం చేస్తుంది. వంటకం రుచిని మెరుగుపరుస్తుంది. ఉడికించిన బంగాళాదుంపలను ఉపయోగించడం ద్వారా వంటలో ఉప్పదనాన్ని గరిష్ఠంగా తగ్గించవచ్చు. ఉప్పు ఎక్కువగా ఉంటే ఉడికించిన బంగాళాదుంపలను కోసి మీరు తయారుచేసిన వంటకంలో వేసి బాగా కలపాలి. ఇది ఉప్పును గ్రహిస్తుంది. మీరు వంటలో పచ్చి బంగాళాదుంప ముక్కలను కూడా ఇందులో వేయవచ్చు. వంటలో ఉప్పు శాతాన్ని సమతుల్యం చేయడంలో నిమ్మరసం కూడా సహాయపడుతుంది. ఉప్పు శాతం ఎక్కువగా ఉంటే వంటకంలో సగం నిమ్మకాయ రసం పిండి బాగా కలపాలి. ఇది అదనపు ఉప్పు శాతాన్ని సమతుల్యం చేస్తుంది. గ్రేవీ చాలా ఉప్పగా ఉంటే మీరు దానికి కొబ్బరి పాలు జోడించవచ్చు. మీరు కొబ్బరి పాలతో కొద్దిగా నీరు కలిపి గ్రేవీలో కలపవచ్చు. ఇది వంటకం రుచిని పెంచుతుంది. ఇలా చేయడం వల్ల అదనపు ఉప్పును సమతుల్యం చేస్తుంది. వంట ఉప్పగా అనిపిస్తే అందులో కొద్దిగా చక్కెర లేదా బెల్లం కలపాలి. చక్కెర తీపి ఉప్పు మొత్తాన్ని సమతుల్యం చేయడానికి సహాయపడుతుంది.

# చలికాలంలో ఐస్ క్రీమ్ తింటే ఏమవుతుంది?



ఐస్ క్రీమ్ అంటే ఎవరికీ ఇష్టం ఉండదు. టైమ్‌తో సంబంధం లేకుండా చాలా మంది ఎప్పుడు పడితే అప్పుడు ఇష్టంగా తింటారు. చాలా మంది చలికాలంలో ఐస్ క్రీమ్ తింటుంటారు. అసలు చలికాలంలో ఐస్ క్రీం తింటే నిజంగా జలుబు చేస్తుందా? బయట చలి చంపేస్తున్నా.. ఐస్ క్రీం పార్లర్ల దగ్గర జనం తగ్గరు. కొందరికి ఐస్ క్రీం తినడానికి సీజన్‌తో సంబంధం ఉండదు. అయితే చలికాలంలో ఐస్ క్రీం తింటే జలుబు, దగ్గు వస్తుంది అని ఇంట్లో పెద్దలు హెచ్చరిస్తుంటారు. ఇంతకీ ఈ మాటలో నిజమెంత..? వింటర్‌లో చల్లని ఆహారాలు తీసుకోవడం ఆరోగ్యానికి హానికరమా..? నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఐస్ క్రీం తినడం వల్ల నేరుగా జలుబు రాదు. జలుబు, ఫ్లూ వంటివి వైరస్‌లు లేదా బ్యాక్టీరియా వల్ల వస్తాయి కానీ, చల్లని ఉష్ణోగ్రత వల్ల కాదు. చల్లని ఆహారం కడుపులోకి వెళ్లిన వెంటనే, మన శరీరంలోని అంతర్గత వ్యవస్థ దానిని వేడి చేయడానికి ప్రయత్నిస్తుంది. కాబట్టి శరీర ఉష్ణోగ్రత అకస్మాత్తుగా పడిపోదు. ఐస్ క్రీం ఒత్తిడిని తగ్గించి, మానసిక స్థితిని ఉల్లాసంగా ఉంచే ఆహారం. అందుకే చాలామంది చలిలో కూడా దీనిని ఇష్టపడతారు. ఆరోగ్యంగా ఉన్నవారు ఐస్ క్రీం తింటే పెద్దగా ఇబ్బంది లేకపోయినా కొన్ని సమస్యలు ఉన్నవారు మాత్రం దూరంగా ఉండటం మంచిది. గొంతు సమస్యలు: ఇప్పటికే గొంతు నొప్పి లేదా ఇన్‌ఫెక్షన్ ఉన్నవారికి చల్లని ఐస్ క్రీం ఆ అసౌకర్యాన్ని మరింత పెంచుతుంది. అస్తమా, దగ్గు ఉన్నవారు: శ్వాసకోశ సమస్యలు లేదా తరచుగా దగ్గు వచ్చే వారికి చల్లని, చక్కెర కలిగిన ఆహారాలు కఫం ఉత్పత్తిని పెంచే అవకాశం ఉంది. తేమ లేకపోవడం: చలికాలంలో గాలిలో తేమ తక్కువగా ఉంటుంది. ఐస్ క్రీం తినడం వల్ల గొంతు లోపలి భాగం మరింత పొడిబారి, వైరల్ ఇన్‌ఫెక్షన్లకు దారితీయవచ్చు. ఐస్ క్రీంను గబగబా తినకుండా, చిన్న స్పూన్లతో నిదానంగా తినండి. దీనివల్ల నోటి ఉష్ణోగ్రత అకస్మాత్తుగా తగ్గదు. ఐస్ క్రీం తిన్న తర్వాత గ్లాసు గోరువెచ్చని నీరు లేదా పాలు తాగడం వల్ల గొంతు సాధారణ స్థితికి వస్తుంది. మీకు కొంచెం జలుబుగా అనిపించినా ఆ సమయంలో ఐస్ క్రీంకు దూరంగా ఉండటమే ఉత్తమం. మొత్తానికి చలికాలంలో ఆరోగ్యంగా ఉన్నవారు ఐస్ క్రీం తినడం సురక్షితమే. అయితే అది మితంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. అతి సర్వత్ర వర్జయేత్ అన్నట్లు.. పరిమితి దాటితే ఏదైనా ప్రమాదమే.

## గంటల కొద్దీ జిమ్‌లో కష్టపడక్కర్లేదు!

# రోజూ ఇలా నడిస్తే చాలు!



నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టడం అందరికీ సవాలుగా మారింది. ముఖ్యంగా బరువు తగ్గాలని, పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వును కరిగించాలని చాలామంది జిమ్‌లకు వెళ్లి గంటల కొద్దీ కష్టపడుతుంటారు. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టడం అందరికీ సవాలుగా మారింది. ముఖ్యంగా బరువు తగ్గాలని, పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వును కరిగించాలని చాలామంది జిమ్‌లకు వెళ్లి గంటల కొద్దీ కష్టపడుతుంటారు. అయితే, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా 'పిరమిడ్ వాకింగ్' అనే సరికొత్త ట్రెండ్ బాగా ప్రాచుర్యం పొందుతోంది. సాధారణ నడక కంటే ఎంతో ప్రభావవంతంగా పనిచేసే ఈ పద్ధతి ద్వారా తక్కువ సమయంలోనే అద్భుతమైన ఫలితాలను సాధించవచ్చని నిపుణులు చెబుతున్నారు. పిరమిడ్ వాకింగ్ అనేది ఒక రకమైన ఇంటర్వెల్ ట్రైనింగ్ వంటిది. ఇందులో నడక వేగాన్ని పిరమిడ్ ఆకారంలో క్రమక్రమంగా పెంచుతూ, మళ్ళీ తగ్గించడం జరుగుతుంది. ఉదాహరణకు, మొదట మూడు నిమిషాలు చాలా నెమ్మదిగా నడవాలి. ఆ తర్వాత మరో మూడు నిమిషాలు మధ్యస్థ వేగంతో, ఆ తదుపరి మూడు నిమిషాలు అత్యంత వేగంగా (బ్రిస్క్ వాకింగ్) నడవాలి. ఇలా వేగాన్ని పెంచిన తర్వాత, మళ్ళీ అదే క్రమంలో వేగాన్ని తగ్గిస్తూ రావాలి. అంటే వేగంగా ఉన్న నడకను మధ్యస్థానికి, ఆపై నెమ్మదిగా నడవడానికి మార్చాలి. ఇలా చేయడం వల్ల గుండె వేగం ఒకేలా కాకుండా మారుతూ ఉండటం వల్ల శరీరంలో జీవక్రియలు మెరుగుపడతాయి. ఈ పద్ధతి వల్ల కలిగే ప్రధాన లాభం ఏమిటంటే.. ఇది రక్త ప్రసరణను అద్భుతంగా మెరుగుపరుస్తుంది. శరీరంలోని ప్రతి భాగానికి ఆక్సిజన్ సరఫరా పెరగడం వల్ల కండరాలు బలోపేతం అవుతాయి. ముఖ్యంగా బెల్లీ ఫ్యాట్ అంటే పొట్ట దగ్గర ఉన్న మొండి కొవ్వును కరిగించడానికి ఈ నడక ఎంతో సహాయపడుతుంది. సాధారణ నడకలో మనం ఒకే వేగాన్ని పాటిస్తాం, దీనివల్ల శరీరం దానికి అలవాటు పడిపోతుంది. కానీ పిరమిడ్ వాకింగ్‌లో వేగం మారుతూ ఉండటం వల్ల శరీరం ఎక్కువ క్యాలరీలను ఖర్చు చేయాల్సి ఉంటుంది. దీనివల్ల బరువు తగ్గడం సులభతరమవుతుంది. డయాబెటిస్, రక్తపోటు వంటి సమస్యలతో బాధపడేవారికి కూడా ఈ పిరమిడ్ వాకింగ్ ఒక వరమనే చెప్పాలి. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, శరీరంలోని చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. మానసిక ఒత్తిడిని తగ్గించి, రోజంతా ఉత్సాహంగా ఉండేలా చేస్తుంది. దీనికోసం ప్రత్యేకమైన పరికరాలు లేదా జిమ్ సభ్యత్వాలు అవసరం లేదు. ప్రతిరోజూ ఉదయం లేదా సాయంత్రం మీ ఇంటి ఆవరణలో లేదా పార్కులో కేవలం 15 నుండి 20 నిమిషాల పాటు ఈ పద్ధతిని పాటిస్తే సరిపోతుంది. ఆరోగ్యంగా ఉండాలనుకునే వారికి ఇది ఒక సింపుల్ అండ్ బెస్ట్ ఛాయిస్.

# శీతాకాలంలో లభించే చవకైన పండు



పండ్లలో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. వీటిని తింటే ఆరోగ్యంగా ఉండవచ్చు.. ముఖ్యంగా.. శీతాకాలంలో లభించే పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని.. వీటిని డైలీ తినాలని సూచిస్తున్నారు ఆరోగ్య నిపుణులు.. అలాంటి పండ్లలో జామకాయ ఒకటి.. శీతాకాలంలో జామ పండు తినడం మంచిది.. పండ్లలో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. వీటిని తింటే ఆరోగ్యంగా ఉండవచ్చు.. ముఖ్యంగా.. శీతాకాలంలో లభించే పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.. అలాంటి పండ్లలో జామకాయ ఒకటి.. శీతాకాలంలో జామ పండు తినడం మంచిది.. ఎందుకంటే ఇందులో ప్రోటీన్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఈ పండులో విటమిన్ సి, ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటాయి. జామ పండులో అరటిపండు కంటే ఎక్కువ పొటాషియం, 5 గ్రాముల ఫైబర్, 3 గ్రాముల ప్రోటీన్ ఉంటాయి. ఈ పండు సాధారణంగా ప్రతిచోటా లభిస్తుంది.. అన్ని సీజన్లలో జామపండ్లు లభిస్తున్నప్పటికీ.. శీతాకాలంలో ఎక్కువగా లభిస్తాయి.. అంతేకాకుండా చౌకగా కూడా ఉంటాయి.. సాధారణంగా ఒక జామకాయ రూ.5 లేదా 10 కి లభిస్తుంది.. ఇంకా కేజీ రూ.50 వరకు లభిస్తాయి.. అయితే.. నాణ్యతను బట్టి కూడా ధర ఉంటుంది. శీతాకాలంలో అన్ని ప్రాంతాల్లో జామపండ్లు లభిస్తాయి. జామ పండు తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. ఇందులోని యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతాయి. జామ ఆకులు ఇన్సులిన్ నిరోధకతను మెరుగుపరుస్తాయి. జామ ఆకుల టీ తాగడం వల్ల మధుమేహ వ్యాధిగ్రస్తులలో భోజనం తర్వాత చక్కెర స్థాయిలు 10 శాతం తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు.ఇంకా జామపండ్లు గుండె ఆరోగ్యానికి తోడ్పడతాయి. యాంటీఆక్సిడెంట్లు గుండెను ఫ్రీ రాడికల్ నష్టం నుండి రక్షిస్తాయి.జామపండ్లు కొలెస్ట్రాల్, రక్తపోటును కూడా తగ్గిస్తాయి. వీటిలోని ఫైబర్ కంటెంట్.. బరువును తగ్గేలా చేస్తుంది.జామపండ్లు ముఖ్యంగా ఆరోగ్యకరమైన జీర్ణక్రియ, ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తాయి. ఈ పండులోని ఫైబర్ మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. ఇంకా కడుపును ఆరోగ్యవంతంగా ఉంచుతుంది. జామపండును ఎలాగైనా తినొచ్చు.. అల్పాహారంగా లేదా భోజనం తర్వాత జామపండును తినవచ్చు.. ఇంకా స్నాక్స్ రూపంలో కూడా తీసుకోవచ్చు.. ఇంకా జ్యూస్ చేసుకుని కూడా తాగొచ్చు..

# బిజినెస్

## ఐఫోన్ ఎస్ఈ సహా పలు మోడళ్లకు యాపిల్ గుడ్‌బై



టెక్ దిగ్గజం యాపిల్ ఈ ఏడాది అనేక రకాల స్మార్ట్‌ఫోన్ మోడళ్లతో పాటు ఐప్యాడ్, మ్యాక్, వాచ్, ఇతర డివైజ్‌లను గుడ్‌బై చెప్తోంది. థర్డ్ పార్టీ రిటైల్ స్టోర్లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లైన ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి చోట్ల ఆయా ఫోన్లు అందుబాటులో ఉంటాయి. కానీ, స్టాక్ పూర్తయిన తర్వాత అవి కూడా మార్కెట్ల నుంచి పూర్తిగా కనుమరుగయ్యే అవకాశం ఉంటుంది. యాపిల్ సంస్థ అమ్మకాల ఉంచి తొలగించిన స్మార్ట్‌ఫోన్‌లలో ఐఫోన్ ఎస్ఈ, 14, 14 ప్లస్, 15, 15 ప్లస్, 16 ప్రో, 16 ప్రో మ్యాక్స్ ఉన్నాయి. అలాగే, ఐఫోన్ ఎస్ఈ మోడల్ ఆగిపోవడం మూలంగా టచ్ ఐడీ, హోమ్ బటన్, స్మాల్ స్క్రీన్, ఎల్‌సీడీ డిస్‌ప్లే ఉన్న ఏ ఫోన్‌ను విక్రయించదు. ఐప్యాడ్‌లకు సంబంధించి ఐప్యాడ్ ప్రో(ఎం4 చిప్), ఐప్యాడ్ ఎయిర్ (ఎం2), ఐప్యాడ్(10 జనరేషన్), యాపిల్ వాచ్ అల్ట్రా 2, యాపిల్ వాచ్ సిరీస్ 10, యాపిల్ వాచ్ ఎస్ఈ (సెకెండ్ జనరేషన్) సహా మ్యాక్‌బుక్‌లో పలు డివైజ్‌లను కూడా అమ్మకాల నుంచి తొలగించింది. ఇతర పరికరాల్లో ఎయిర్‌పాడ్స్ ప్రో(సెకెండ్ జనరేషన్), విజన్ ప్రో(ఎం2 వెర్షన్) వంటి వాటి విక్రయాలను నిలిపేసింది.

## 10 నెలల్లో నాలుగు రెట్లు పెరిగిన రష్యా మద్యం దిగుమతులు



ఈ ఏడాది రష్యా నుంచి భారత్‌కు పెద్ద ఎత్తున మద్యం దిగుమతులు జరిగాయి. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది మొదటి 10 నెలల్లో భారత్‌కు రష్యా స్పిరిట్స్ ఎగుమతులు దాదాపు నాలుగు రెట్లు పెరిగాయని రష్యా వ్యవసాయ మంత్రిత్వ శాఖకు చెందిన ఫెడరల్ సెంటర్ ఫర్ అగ్రికల్చరల్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ డేటా పేర్కొంది.దీనివల్ల రష్యా ఎగుమతిదారులకు భారత్ ఆకర్షణీయమైన మార్కెట్‌గా మారిందని రష్యా మీడియా అభిప్రాయపడింది. రష్యాకు చెందిన ప్రముఖ ఆర్థిక, వాణిజ్య దినపత్రిక 'వెడొమోస్టి'.. రష్యా వోడ్కా, ఇతర ఆల్కహాలిక్ డ్రింక్స్ ఎగుమతిదారులకు భారత్ ఆకర్షణీయమైన మార్కెట్‌గా అభివృద్ధి చెందుతోంది. 2025, మొదటి పది నెలల కాలంలో రష్యా ఎగుమతిదారులు వోడ్కా, జిన్, విస్కీ, లిక్కర్‌లతో సహా సుమారు 520 టన్నుల స్పిరిట్‌ను భారత్‌కు రవాణా చేశారు. వీటి విలువ రూ. 8 కోట్లకు పైనే ఉంది. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే పరిమాణంలో మూడు రెట్లు, నగదు పరంగా నాలుగు రెట్లు ఎక్కువని వెల్లడించింది. మొత్తం ఎగుమతుల్లో వోడ్కా అగ్రస్థానంలో ఉంది. 10 నెలల్లో దీని ఎగుమతులు విలువ సుమారు రూ. 6.82 కోట్లుగా ఉన్నాయని వేడోమోస్టి పేర్కొంది.

# 2025లో అత్యధికంగా అమ్ముడైన కారుగా మారుతీ డిజైర్

భారత ఆటోమొబైల్ మార్కెట్లో ఎస్‌యూవీల హవా కొనసాగుతున్నప్పటికీ, 2025లో అందరినీ ఆశ్చర్యపరుస్తూ మారుతీ సుజుకీ డిజైర్ సెడాన్ అగ్రస్థానంలో నిలిచింది. ఈ ఏడాది అత్యధికంగా అమ్ముడైన కారుగా రికార్డు సృష్టించింది. ప్రముఖ ఎస్‌యూవీ మోడళ్లయిన హ్యుందాయ్ క్రెటా, టాటా నెక్సాన్‌లను వెనక్కి నెట్టి డిజైర్ టాప్ ప్లేస్‌కు చేరుకోవడం విశేషం. 2025లో ఇప్పటివరకు 1,95,416 యూనిట్ల డిజైర్ కార్లు అమ్ముడయ్యాయి. గత 41 ఏళ్లలో ఒక సెడాన్ మోడల్ అమ్మకాల్లో అగ్రస్థానంలో నిలవడం ఇది రెండోసారి మాత్రమే. దీని తర్వాత 1,87,968 యూనిట్ల అమ్మకాలతో హ్యుందాయ్ క్రెటా రెండో స్థానంలో, 1,81,186 యూనిట్లతో టాటా నెక్సాన్ మూడో స్థానంలో ఉన్నాయి.ప్రస్తుతం దేశీయ ప్యాసింజర్ వాహనాల మార్కెట్లో ఎస్‌యూవీల వాటానే 55 శాతంగా ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో టాప్-10 బెస్ట్ సెల్లింగ్ కార్ల జాబితాలో చోటు దక్కించుకున్న ఏకైక సెడాన్ మారుతీ డిజైర్ కావడం గమనార్హం. ఈ జాబితాలో 6 ఎస్‌యూవీలు, 2 హ్యాచ్‌బ్యాక్‌లు, ఒక ఎంపీవీ మోడల్ ఉన్నాయి. ఈ టాప్-10 జాబితాలో మారుతీ సుజుకీకి చెందిన 6 మోడళ్లు ఉండగా, టాటా మోటార్స్ నుంచి రెండు, మహీంద్రా, హ్యుందాయ్ నుంచి చెరొకటి ఉన్నాయి. జాబితాలో తర్వాతి స్థానాల్లో మారుతీ వ్యాగన్ ఆర్ (1,79,663), ఎర్టిగా (1,75,404), స్విఫ్ట్ (1,70,494), మహీంద్రా స్కార్పియో (1,61,103), మారుతీ ఫ్రాంక్స్ (1,59,188), బ్రెజ్జా (1,57,606), టాటా పంచ్ (1,57,522) ఉన్నాయి. ఇటీవల జీఎస్టీ తగ్గింపు, పండుగ సీజన్ ఆఫర్లు, ఇయర్ ఎండ్ డిస్కౌంట్ల కారణంగా కార్ల ధరలు తగ్గడం వంటి అంశాలు అమ్మకాలు పెరగడానికి దోహదపడ్డాయి.




## దేశంలో లక్షకు మించి పెట్రోల్ పంపులు



దేశీయంగా పెట్రోల్, డీజిల్ వినియోగానికి తగినట్లుగా, వాటి విక్రయ కేంద్రాల సంఖ్య అధికమవుతోంది. గత దశాబ్దకాలంలోనే దేశంలోని పెట్రోల్ పంపుల సంఖ్య రెట్టింపైందని చమురు మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ ఏడాది నవంబరు చివరికి 1,00,266 పెట్రోల్ పంపులున్నాయని.. 2015లో ఈ సంఖ్య 50,451 మాత్రమేనని వెల్లడించింది. వాహన కొనుగోళ్లు భారీగా పెరిగినందున, గ్రామీణ ప్రాంతాలతో పాటు జాతీయ రహదారుల వెంబడీ పెట్రోల్ పంపుల విస్తరణ అధికమవుతోంది. అమెరికా, చైనా తరవాత మనదేశమే అధికంగా పెట్రోల్ పంపులను కలిగిన దేశాల్లో అమెరికా (1,96,643), చైనా (1,15,228) తర్వాత మనదేశమే ఉంది. దేశీయంగా ప్రభుత్వరంగ సంస్థలైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ), భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్), హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్) ఆధ్వర్యంలోనే 90% పైగా పెట్రోల్ పంపులున్నాయి. ప్రైవేట్ రంగ సంస్థల్లో రష్యాకు చెందిన రాస్‌నెఫ్ట్ అనుబంధ సంస్థ నయారా ఎనర్జీ లిమిటెడ్ 6,921, రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ - బీపీ సంయుక్తంగా 2,114, షెల్ 346 పెట్రోల్ పంపులను నిర్వహిస్తున్నాయి. 2003-04లో 27 పెట్రోల్ పంపులతో మనదేశంలో ప్రైవేట్ సంస్థల కార్యకలాపాలు ఆరంభమయ్యాయి. 2015లో మొత్తం 50,451 పెట్రోల్ పంపుల్లో ప్రైవేటువి 2,967 (5.9%), కాగా.. ప్రస్తుతం వాటి వాటా 9.3 శాతానికి పెరిగింది. మన దేశంలో అత్యధికంగా 41,664 పెట్రోల్ పంపులను ఐఓసీ, 24,605 కేంద్రాలను బీపీసీఎల్, 24,418 పంపులను హెచ్‌పీసీఎల్ నిర్వహిస్తున్నాయి. మొత్తం పంపుల్లో గ్రామీణ ప్రాంతాల వాటా దశాబ్దం క్రితం 22% కాగా.. ఇప్పుడు 29 శాతానికి పెరిగింది. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా పెట్రోల్, డీజిల్‌తో పాటు సీఎన్‌జీ, ఈవీ ఛార్జింగ్ సదుపాయాలను కూడా ఈ కేంద్రాల్లో ఏర్పాటు చేస్తున్నారు.

## శాంసంగ్ ఇండియా ఐపీఓ లేనట్లే




దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ దిగ్గజ సంస్థ, శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ తన భారత వ్యాపారాన్ని స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదు చేసే ఆలోచన ప్రస్తుతానికైతే లేదని స్పష్టం చేసింది. తన అన్ని ఉత్పత్తుల్లో కృత్రిమ మేధ (ఏఐ)ను అందిపుచ్చుకోవడంతో పాటు, విక్రయాలు పెంచుకునేందుకు వినియోగదారు రుణ విభాగాన్ని మరింత విస్తరించాలని భావిస్తున్నట్లు తెలిపింది. శాంసంగ్ ఆగ్నేయాసియా ప్రెసిడెంట్, సీఈఓ జేబీ పార్క్ మాట్లాడుతూ 'భారత్‌లో తయారీని మరింత విస్తృతం చేయాలనుకుం టున్నాం. ఇక్కడ మొబైల్ ఫోన్ డిస్‌ప్లే తయారీ నిమిత్తం ,ఉత్పత్తి అనుసం ధానిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకానికి దరఖాస్తు చేసుకున్నామ'ని తెలిపారు. భారత విభాగాన్ని పబ్లిక్ ఇష్యూకు తెచ్చే అవకాశాలపై ప్రశ్నించగా..'లేదు. ఇప్పటికైతే అటువంటి ప్రణాళికలేమీ లేవు' అని స్పష్టం చేశారు. కార్పొరేట్ బాండ్లు, సంస్థాగత రుణాల ద్వారా నిధులు సమీకరిస్తామని అన్నారు. వడ్డీలేని రుణాలను గృహోపకరణాలకూ అందించాలని శాంసంగ్ భావిస్తున్నట్లు పార్క్ తెలిపారు. ప్రస్తుతం స్మార్ట్‌ఫోన్లను వడ్డీ రహిత నెలవారీ సులభ వాయిదాల్లో కొనుగోలు చేసుకునే అవకాశాన్ని సంస్థ కల్పిస్తోంది. మొత్తం స్మార్ట్‌ఫోన్ల విక్రయాల్లో 40 శాతానికి పైగా రుణం పైనే కొంటున్నారని పార్క్ తెలిపారు. ఇకపై ఎల్ఈడీలు, వాషింగ్ మెషీన్లు, రిఫ్రిజరేటర్ల వంటి వాటికీ ఈ సదుపాయాన్ని కల్పించాలనుకుంటున్నట్లు వివరించారు.

# ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన నితీశ్ కుమార్ రెడ్డి




ఐపీఎల్ 2026కి ముందు సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు శుభవార్త అందింది. స్టార్ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి ఫామ్‌లోకి వచ్చాడు. విజయ్ హజారే ట్రోఫీ 2025-26లో భాగంగా రైల్వేస్‌తో ఇవాళ (డిసెంబర్ 26) జరిగిన మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టాడు. ఫలితంగా అతని జట్టు ఆంధ్రప్రదేశ్ 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. పూర్తి వివరాల్లోకి వెళితే.. అలూర్ వేదికగా ఆంధ్ర, రైల్వేస్ జట్లు పోటీపడ్డాయి. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న ఆంధ్ర జట్టు ప్రత్యర్థిని 266 పరుగులకే (9 వికెట్ల నష్టానికి) కట్టడి చేసింది. సత్యనారాయణ రాజు (10-1-41-3), కేవీ నరసింహ రాజు (10-0-68-3), హేమంత్ రెడ్డి (6-0-34-2), నితీశ్ కుమార్ రెడ్డి (10-0-34-1) అద్భుతంగా బౌలింగ్ చేసి రైల్వేస్‌కు భారీ స్కోర్ చేయనివ్వలేదు. అయినా ఆన్ష్ యాదవ్ (59), రవి సింగ్ (76) అర్ధ సెంచరీలతో పోరాడటంతో రైల్వేస్ ఓ మోస్తరుకు మించిన స్కోర్ అయితే చేయగలిగింది. ఆ జట్టు తరఫున జుబైర్ అలీ (48), రాజ్ చౌదరి (22 నాటౌట్) కూడా పోరాడారు. మిగతా బ్యాటర్లలలో సూరజ్ అహూజా 7, ప్రథమ్ సింగ్ 6, ఉపేంద్ర యాదవ్ 7, అశుతోష్ శర్మ 8, కర్ణ్ శర్మ 7, రాహుల్ శర్మ 12 పరుగులు చేశారు. అనంతరం 267 పరుగుల లక్ష్య ఛేదనలో ఆంధ్ర సునాయాస విజయం సాధించింది. బంతితో రాణించిన నితీశ్ కుమార్ రెడ్డి, హేమంత్ రెడ్డి బ్యాట్‌తో కూడా సత్తా చాటారు. నితీశ్ 41 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో అజేయమైన 55 పరుగులు చేయగా.. హేమంత్ 35 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో అజేయమైన 41 పరుగులు చేసి జట్టును విజయతీరాలకు చేర్చారు. వీరికి ముందు రికీ భుయ్ (76) బాధ్యతాయుతమైన అర్ధ సెంచరీ చేసి గెలుపుకు పునాది వేశాడు. ఓపెనర్లు అశ్విన్ హెబ్బర్ (30), శ్రీకర్ భరత్ (25), వన్‌డౌన్ బ్యాటర్ షేక్ రషీద్ (40) పర్వాలేదనిపించారు. జట్టులో ప్రతి ఒక్కరు తలో చేయి వేయడంతో ఆంధ్ర జట్టు 44.4 ఓవర్లలో 4 వికెట్లు మాత్రమే కోల్పోయి విజయతీరాలకు చేరింది.

## ఫీల్డింగ్ చేస్తూ గాయపడిన ఐపీఎల్ స్టార్.. స్ట్రెచర్ మీద ఆస్పత్రికి తరలింపు..!

ఐపీఎల్‌లో మెరుపు ఇన్నింగ్స్‌లతో అలరించే అంగ్‌క్రిష్ రఘువంశీ అనుకోకుండా ఆస్పత్రి పాలయ్యాడు. దేశవాళీ టోర్నీలో ఆడుతూ గాయపడడంతో అతడిని దవాఖానకు తీసుకెళ్లారు. విజయ్ హజారే ట్రోఫీలో ముంబై తరఫున బరిలోకి దిగిన అంగ్‌క్రిష్ శుక్రవారం ఉత్తరాఖండ్‌తో మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తుండగా గాయపడ్డాడు. నడలేని స్థితిలో ఉన్న అతడిని స్ట్రెచర్ మీద బయటకు తీసుకొచ్చి.. సమీపంలోని ఎస్‌డీఎంహెచ్ ఆస్పత్రిలో చేర్పించారు. వన్డే ఫార్మాట్‌లో జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీలో ముంబైకి అంగ్‌క్రిష్ రఘువంశీ ఆడుతున్నాడు. జైపూర్‌లో శుక్రవారం ఉత్తరాఖండ్‌పై 11 పరుగులతో నిరాశపరిచిన అతడు.. ఫీల్డింగ్‌లో కష్టమైన క్యాచ్ అందుకునే క్రమంలో గాయపడ్డాడు. ఎలాగైనా బంతిని ఒడిసిపట్టేందుకు ప్రయత్నించిన ఈ యువకెరటం తల, భుజాలకు గాయాలయ్యాయి. దాంతో.. నొప్పితో మైదానంలోనే కూలబడిన అతడిని ఫిజియో వచ్చి పరీక్షించాడు. అయినా పరిస్థితి మెరుగవ్వకపోవడంతో సిబ్బంది స్ట్రెచర్ మీద అంగ్‌క్రిష్‌ను బయటకు తీసుకెళ్లారు. అనంతరం.. ఆస్పత్రిలో చేర్పించారు. ప్రస్తుతం అతడి ఆరోగ్యం నిలకడగా ఉందని సమాచారం. ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ బ్యాటింగ్ అస్త్రంగా పేరొందిన అంగ్‌క్రిష్ టాపార్డర్ బ్యాటర్. ఇప్పటివరకూ రెండు సీజన్లలో 22 మ్యాచులు ఆడిన ఈ చిచ్చరపిడుగు 463 పరుగులు సాధించాడు.



# స్పోర్ట్స్

## కోహ్లీ ఖాతాలో మరో మైలురాయి.. ఆస్ట్రేలియా దిగ్గజం 'ఆల్‌టైమ్ రికార్డు' గల్లంతు..!




వన్డే ఫార్మాట్లో రారాజుగా వెలుగొందుతున్న విరాట్ కోహ్లీ వరుసగా రికార్డులను బ్రేక్ చేస్తున్నాడు. సిడ్నీ వన్డేలో అర్ధ శతకంతో మొదలైన విరాట్ పరుగుల ప్రవాహం అవిఘ్నంగా కొనసాగుతోంది. బీసీసీఐ కోరిక మేరకు విజయ్ హజారే ట్రోఫీలోనూ ఆడుతున్న కింగ్ కోహ్లీ.. అక్కడా రికార్డుల దుమ్ముదులుపుతున్నాడు. తొలి మ్యాచ్‌లోనే శతకంతో రెచ్చిపోయిన భారత స్టార్.. గుజరాత్‌పై అర్ధ శతకంతో మరో రికార్డు పట్టేశాడు. లిస్ట్ %-% ఏ క్రికెట్‌లో అత్యధిక సగటు నమోదు చేశాడు. ఇటీవల కాలంలో సూపర్ ఫామ్ కొనసాగిస్తున్న కోహ్లీ విజయ్ హజారే ట్రోఫీతో తడాఖా చూపిస్తున్నాడు. వచ్చే ప్రపంచకప్ లక్ష్యంగా పదిహేనేళ్ల తర్వాత ఈ లీగ్‌లో ఆడుతున్న అతడు.. విధ్వంసక ఆటతో అందర్నీ ఫిదా చేస్తున్నాడు. శుక్రవారం గుజరాత్‌పై హాఫ్ సెంచరీతో కదం తొక్కిన విరాట్ మళ్లీ వంద కొట్టేలా కనిపించాడు. కానీ, 77 పరుగుల వద్ద వెనుదిరిగాడు. అయినా సరే.. అత్యధిక సగటుతో ఆస్ట్రేలియా మాజీ ఫినిషర్ మైఖేల్ బెవాన్ పేరిట ఉన్న ఆల్‌టైమ్ రికార్డును దాటేశాడు. 'నాటౌట్ కింగ్'గా పేరొందిన బెవాన్ సగటు లిస్ట్ ఏ క్రికెట్‌లో 57.86 కాగా.. కోహ్లీ 57.87తో అతడిని అధిగమించాడు. లిస్ట్ ఏలో సచిన్ టెండూల్కర్ రికార్డును బద్దలు కొడుతూ అత్యల్ప మ్యాచుల్లోనే 16 వేల క్లబ్‌లో చేరాడు విరాట్. ప్రస్తుతం 343 మ్యాచుల్లో 57.60 సగటుతో 16,130 రన్స్ బాదాడు. ఇందులో 58 సెంచరీలు, 84 అర్ధ శతకాలు ఉన్నాయి.

# రణ్‌వీర్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్.. రూ. 1000 కోట్ల క్లబ్‌లో చేరిన 'ధురంధర్'!

బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటించిన 'ధురంధర్' బాక్సాఫీస్ వద్ద చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. తాజాగా ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 1000 కోట్ల క్లబ్‌లో చేరి భారతీయ సినిమా రికార్డులను తిరగరాసింది. విడుదలైన కేవలం 21 రోజుల్లోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ. 1006.7 కోట్ల (గ్రాస్) వసూళ్లను సాధించినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఇప్పటివరకు ఇండియాలో రూ. 789.18 కోట్ల గ్రాస్ (రూ. 633.5 కోట్ల నెట్) వసూళ్లు రాబట్టిన ఈ చిత్రం ఓవర్సీస్ మార్కెట్‌లో రూ. 217.5 కోట్ల మార్కును దాటి దూసుకుపోతోంది. దీంతో అత్యధిక వసూళ్లు సాధించిన మొదటి 10 భారతీయ చిత్రాల జాబితాలో 'ధురంధర్' 9వ స్థానంలో నిలిచింది. అలాగే రణబీర్ కపూర్ 'యానిమల్' రికార్డులను ఈ చిత్రం అధిగమించింది. 'ఉరి' వంటి సెన్సేషనల్ హిట్ ఇచ్చిన ఆదిత్య ధర్ ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. రణ్‌వీర్ సింగ్‌తో పాటు సంజయ్ దత్, అక్షయ్ ఖన్నా, మాధవన్ వంటి దిగ్గజ నటులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటించారు. 1999 కాందహార్ విమానం హైజాక్, 2001 పార్లమెంట్ దాడి వంటి యదార్థ సంఘటనల ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కింది. మరోవైపు ఈ సినిమా సీక్వెల్ వచ్చే ఏడాది మార్చి 19న ఈద్ కానుకగా విడుదల కాబోతుంది. మొదటి భాగం కేవలం హిందీలోనే సంచలనం సృష్టించగా, రెండో భాగాన్ని తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో భారీగా విడుదల చేయనున్నారు.





## బాక్సాఫీస్ దగ్గర దుమ్మురేపుతున్న 'ఛాంపియన్' .. కెరీర్ బెస్ట్ ఓపెనింగ్స్‌తో రోషన్‌కి సాలిడ్ హిట్

యంగ్ హీరో రోషన్ మేక నటించిన తాజా చిత్రం 'ఛాంపియన్' థియేటర్లలో సూపర్ జోష్‌తో దూసుకెళ్తోంది. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమా నిన్న ప్రేక్షకుల ముందుకు రాగా, ఫస్ట్ షో నుంచే పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. దీంతో బాక్సాఫీస్ వద్ద 'ఛాంపియన్' కలెక్షన్స్ స్ట్రాంగ్‌గా నమోదు అవుతున్నాయి. ముఖ్యంగా రోషన్ కెరీర్‌లోనే ఈ సినిమాకు బెస్ట్ ఓపెనింగ్స్ రావడం విశేషంగా మారింది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, కేవలం నైజాం ఏరియాలోనే రూ. 2 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది. ఇక వరల్డ్ వైడ్ ఫస్ట్ డే కలెక్షన్స్ దాదాపు రూ. 4.5 కోట్ల గ్రాస్ వరకు చేరి అందరిని ఆశ్చర్యపరిచింది. రోషన్ గత చిత్రాలతో పోలిస్తే ఇదే అతడి కెరీర్‌లో అత్యధిక ఓపెనింగ్ రికార్డ్‌గా నిలిచింది. ఈ సినిమాకు స్వప్న సినిమాస్ వంటి పెద్ద బ్యానర్ సపోర్ట్, దర్శకుడు ప్రదీప్ అద్వైతం అందించిన పవర్‌ఫుల్ టేకింగ్ ప్రధాన బలాలుగా నిలిచాయి. అలాగే మలయాళ బ్యూటీ అనస్వరా రాజన్ నటనకు ప్రేక్షకుల నుంచి మంచి ప్రశంసలు లభిస్తున్నాయి. కథ, యాక్షన్ సీక్వెన్సులు, ఎమోషనల్ ఎలిమెంట్స్ సమతుల్యంగా ఉండటంతో సినిమా చూసినవాళ్లు బాగుందని చెప్పడం వల్ల వర్డ్ ఆఫ్ మౌత్ బలంగా స్ప్రెడ్ అవుతోంది. సోషల్ మీడియాలో కూడా 'ఛాంపియన్'కు పాజిటివ్ బజ్ కొనసాగుతోంది. రివ్యూలు అనుకూలంగా రావడంతో టికెట్ బుకింగ్స్ వేగంగా పెరుగుతున్నాయి. ఈ ప్రభావంతో వీకెండ్ కలెక్షన్స్ మరింత పెరిగే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సంగీత దర్శకుడు మిక్కీ జె మేయర్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాకి మరింత ఎనర్జీని అందించగా, మురళీ శర్మ, సంతోష్ ప్రతాప్ వంటి నటుల పర్ఫార్మెన్స్‌లు కథకు అదనపు బలం చేకూర్చాయి. మొత్తం మీద 'ఛాంపియన్' సినిమా రోషన్ మేక కెరీర్‌లో ఒక కీలక మైలురాయిగా నిలుస్తూ, బాక్సాఫీస్ వద్ద జెట్ స్పీడ్‌లా దూసుకెళుతుంది. ఇదే జోష్ కొనసాగితే ఈ చిత్రం రోషన్‌కు సాలిడ్ హిట్‌గా నిలవడం ఖాయమని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.



## మెగా ఫోన్ పట్టిన హీరోయిన్.. వరుణ్‌తో సినిమా!

టాలీవుడ్ హీరోయిన్లలో మల్టీపుల్ టాలెంట్ ఉన్నవారు కుడా ఉన్నారు. నటించడమే కాదు సినిమాను తెరకెక్కించే ప్రతిభావంతులు కూడా తెలుగు పరిశ్రమలో ఉన్నారు. ఇప్పటికే విజయ నిర్మల, జీవితతో సహా పలువురు హీరోయిన్లు దర్శకులుగా మారి బ్లాక్ బస్టర్ హిట్స్ అందించారు. తాజాగా మరో హీరోయిన్ మెగా ఫోన్ పట్టింది. ఆమే షగ్న శ్రీ వేణున్. ప్రభుత్వ జూనియర్ కళాశాల సినిమాతో హీరోయిన్ మెప్పించిన షగ్న.. తాజాగా ఓ సినిమాకు దర్శకత్వం వహిస్తోంది. ఇందులో వరుణ్ సందేశ్ హీరోగా నటిస్తున్నాడు. ఎస్ 2ఎస్ సినిమాస్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెంబర్ 2గా తెరకెక్కుతున్న ఈ మూవీ పోస్టర్‌ని తాజాగా రిలీజ్ చేశారు. పోస్టర్‌లో ఒక బ్లాక్ డ్రెస్ ధరించిన యువ జంట చేతిలో రోజా పూలతో ఉండటం, మరో యువకుడు ఈ జంటలోని యువతి చేయి పట్టుకుని కనిపిస్తుండటం ఆసక్తి కలిగిస్తోంది. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా మార్చిలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. త్వరలోనే ఈ సినిమా టైటిల్ ను మేకర్స్ అనౌన్స్ చేయబోతున్నారు. హార్ట్ టచింగ్ లవ్ స్టోరీగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో షగ్న శ్రీ వేణున్ హీరోయిన్‌గా కూడా నటిస్తుంది.

## ఆది సాయికుమార్ శంబాల.. తొలి రోజు ఎన్ని కోట్లంటే?



ఆది సాయికుమార్, అర్చనా అయ్యర్ జోడీగా నటించిన సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ శంబాల. యుగంధర్ ముని దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌లో రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి నిర్మించారు. ఈ సినిమా అభిమానుల అంచనాల మధ్య క్రిస్మస్ కానుకగా 25న థియేటర్లలో విడుదలైంది. తొలి రోజే ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. ఈ సినిమా మొదటి రోజు కలెక్షన్ల పరంగా అదరగొట్టింది. బాక్సాఫీస్ వద్ద ఫస్ట్ డే రూ.3.3 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ హీరో ఆది సాయికుమార్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ సినిమాకు మరిన్ని థియేటర్స్ యాడ్ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ చిత్రంలో రవి వర్మ, మీసాల లక్ష్మణ్, స్వాసిక విజయ్, షీజు మీనన్, శివకార్తిక్ కీలక పాత్రల్లో నటించారు. ఈ మూవీకి శ్రీచరణ్ పాకాల సంగీతమందించారు.ఖ

## ఓటీటీలోకి మలయాళ మిస్టరీ థ్రిల్లర్ 'ఎకో'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.!

ఎ మలయాళ చిత్ర పరిశ్రమ నుంచి వచ్చే థ్రిల్లర్ సినిమాలకు తెలుగు ప్రేక్షకుల్లో విపరీతమైన క్రేజ్ ఉంటుందన్న విషయం తెలిసిందే. ఇప్పటికే పలు సినిమాలు ఓటీటీ వేదికగా వచ్చి అలరించాయి. అయితే గతేడాది 'కిష్కింధ కాండం' సినిమాతో అందరినీ ఆశ్చర్యపరిచిన దర్శకుడు దిన్జిత్ అయ్యతన్ నుంచి వచ్చిన మరో అద్భుత దృశ్యకావ్యం ఎకో అలపుజా జింఖానా సినిమాతో సూపర్ హిట్ అందుకున్న యువ నటుడు సందీప్ ప్రదీప్ చిత్రంలో ప్రధాన పాత్రలో నటించగా.. వినీత్, నరైన్ కీలక పాత్రల్లో మెరిశారు. నవంబర్ 21న థియేటర్లలో విడుదలై విమర్శకుల ప్రశంసలు అందుకున్న ఈ చిత్రం, ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో సందడి చేసేందుకు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ ఈ చిత్ర డిజిటల్ హక్కులను సొంతం చేసుకుంది. న్యూ ఇయర్ కానుకగా డిసెంబర్ 31 నుంచి ఈ సినిమా మలయాళంతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. కేరళ మరియు కర్ణాటక సరిహద్దులోని కాట్టుకున్ను అనే అటవీ ప్రాంతం నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. అడవిలోని రహస్యాలు, మనుషులు మరియు వన్యప్రాణుల మధ్య ఉండే సున్నితమైన, అంతుచిక్కని బంధం చుట్టూ దర్శకుడు ఈ మిస్టరీని తెరకెక్కించాడు.



# దేశానికి గర్వకారణం 2025

**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ ఈ ఏడాది(2025)లో చివరిదైన తన రేడియో కార్యక్రమం 'మన కీ బాత్'లో ప్రసంగించారు. 2025 భారత్‌కు గర్వకారణంగా నిలిచిన ఏడాదిగా అభివర్ణించారు. ఈ సంవత్సరం దేశానికి అమితమైన ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చిందని పేర్కొన్న ఆయన.. ప్రతి భారతీయుడు గర్వంగా తలెత్తుకునే ఎన్నో ఘట్టాలు ఈ ఏడాదిలో చోటుచేసుకున్నాయన్నారు. దేశం అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ, ప్రపంచంలో తన స్థానాన్ని మరింత ఉన్నతంగా నిలబెట్టుకున్నదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని 'ఆపరేషన్ సిందూర్'ను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇది దేశ భద్రతకు సంబంధించి ఒక కీలకమైన మలుపుగా నిలిచిందని, భారత్ తన భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడదనే స్పష్టమైన సందేశాన్ని ఈ ఆపరేషన్ అందించిందని అన్నారు. ఈ విజయంతో దేశ ప్రజల్లో భారత సైన్యం సామర్థ్యంపై నమ్మకం మరింత బలపడిందని అన్నారు. క్రీడారంగంలో భారత్ సాధించిన విజయాలను గుర్తు చేసిన ప్రధాని.. 2025 భారత క్రీడా చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించదగిన సంవత్సరం అని అన్నారు. భారత పురుషుల క్రికెట్ జట్టు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకోవడం,



మహిళల క్రికెట్ జట్టు వన్డే వరల్డ్ కప్‌ను తొలిసారిగా సాధించడం దేశానికి అమితమైన ఆనందాన్ని ఇచ్చిందన్నారు. పారా అథ్లెట్లు కూడా అంతర్జాతీయ వేదికలపై పతకాలు సాధించి, దేశ ప్రతిష్ఠను పెంచారని ప్రధాని పేర్కొన్నారు. విజ్ఞాన, సాంకేతిక రంగాల్లోనూ భారత్ గణనీయమైన పురోగతి సాధించిందని, అంతరిక్ష పరిశోధనల్లో భారత శాస్త్రవేత్తలు సాధించిన విజయాలు ప్రపంచ దృష్టిని ఆకర్షించాయన్నారు. భారత అంతరిక్షయాత్రికుడు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లడం దేశానికి గర్వకారణమని అన్నారు. సాంస్కృతికంగా, ఆధ్యాత్మికంగా కూడా 2025 విశేషమైన సంవత్సరమని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహించిన వేడుకలు జాతీయ ఐక్యతను ప్రతిబింబించాయన్నారు. మహా కుంభమేళా ప్రపంచాన్ని ఆకర్షించే స్థాయిలో విజయవంతంగా జరిగిందన్నారు. అయోధ్యలో రామమందిరానికి సంబంధించిన ఘట్టాలు కోట్లాది మంది హృదయాల్లో భావోద్వేగాలను రేకెత్తించాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పర్యావరణ సంరక్షణ విషయంలోనూ భారత్ ముందడుగు వేసిందని, జంతు సంరక్షణ చర్యలతో చిరుతపులుల సంఖ్య పెరగడం దేశం సాధించిన విజయాలకు ఉదాహరణలని ప్రధాని అన్నారు. ప్రసంగం ముగింపులో ప్రధాని మోదీ.. 2025 భారత్‌కు మరింత ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చిన సంవత్సరం అని పునరుద్ఘాటించారు. ఈ విశ్వాసంతోనే దేశం 2026లోకి అడుగుపెడుతున్నదని, కొత్త ఆశలు, కొత్త సంకల్పాలతో భారత్ ముందుకు సాగుతున్నదని అన్నారు.ప్రతి పౌరుడు దేశ అభివృద్ధిలో భాగస్వామిగా మారాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

# మోదీ పాలనతో ప్రమాదంలో రాజ్యాంగం, ప్రజాస్వామ్యం

**ఢిల్లీ:** కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయాల వల్ల ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్ నిలదొక్కుకుందని వ్యాఖ్యానించారు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే. సమాజాన్ని ముందుకు నడపడమే కాంగ్రెస్ ఆలోచన. దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఆర్ఎస్ఎస్ పాత్ర లేదు. మోదీ ప్రభుత్వం కాంగ్రెస్ తీసుకువచ్చిన సంస్కరణలను తక్కువ చేస్తోంది అంటూ ఘాటు విమర్శలు గుప్పించారు. ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ 140వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురు కాంగ్రెస్ సీనియర్ నేతలు హాజరయ్యారు. అనంతరం, మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ..'కాంగ్రెస్ ఏర్పాటయ్యాక, ద్వేష స్వాతంత్ర్యం కోసం ఆంగ్లేయులతో పోరాటం చేశాం. స్వతంత్ర పోరాటంలో ఎన్నో త్యాగాలు, మరెన్నో బలిదానాలు జరిగాయి. దేశానికి స్వాతంత్రాన్ని తెచ్చుకున్నాం. స్వాతంత్ర పోరాటాన్ని మహాత్మా గాంధీ ముందుండి నడిపించారు. ఆయన నేతృత్వంలో రైతులు, కూలీలు, మహిళలు కలిసి



వచ్చారు. ప్రస్తుతం రాజ్యాంగం, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డాయి. కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయాల వల్ల ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్ నిలదొక్కుకుంది. సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ దేశ స్వరూపాన్ని మార్చింది. ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకొని దేశాభివృద్ధి కోసం కాంగ్రెస్ పని చేసింది. సమాజాన్ని ముందుకు నడపడమే కాంగ్రెస్ ఆలోచన. మోదీ ప్రభుత్వం కాంగ్రెస్ తీసుకువచ్చిన సంస్కరణలను తక్కువ చేస్తుంది. బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రజల గురించి ఆలోచించడం లేదు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఆర్ఎస్ఎస్ పాత్ర లేదు. ప్రజల హక్కులను నాశనం చేస్తున్నారు. కాంగ్రెస్ ఆవిర్భావం నుంచి నేటి వరకు ఎన్నో ఒడిదొడుకులను చూసింది. దేశ ప్రజల హక్కుల కోసం కాంగ్రెస్ పని చేస్తూనే ఉంటుంది. ప్రజా వ్యతిరేక విధానాలపై బలంగా సమాధానం ఇవ్వాలి. రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కోసం కాంగ్రెస్ కార్యాలయం ఇందిరా భవన్ కేంద్ర బిందువు కానుంది. ప్రజాస్వామ్యం కాపాడేందుకు అందరూ కలిసి రావాలి, పెద్ద ఎత్తున పోరాటం జరగాలి. కాంగ్రెస్ కథమైంది అంటున్నారు, మా దగ్గర అధికారం లేకపోవచ్చు. కానీ, ఆలోచనలు ఆకాంక్షలు అలాగే ఉన్నాయి. కాంగ్రెస్ ధర్మం పేరుతో ఓటు అడగలేదు. కాంగ్రెస్ పోరాటం చేయకుంటే రాజ్యాంగాన్ని ఎవరు రక్షిస్తారు అని వ్యాఖ్యలు చేశారు.

# పెళ్లయిన 10 నెలలలోపే బిడ్డను కంటే భారీగా జరిమానా


నాగరికత పేరుతో నగరాల్లో సహజీవనం చేయడం, వివాహానికి ముందే గర్భం దాల్చడం, ప్రేమ పెళ్లిళ్లు సర్వసాధారణంగా మారిపోయాయి. ఇలాంటి వ్యవహారాలను తమ గ్రామంలోకి అడుగుపెట్టకుండా చేసేందుకు చైనాలోని యునాన్ రాష్ట్రం లిన్‌కాంగ్ జిల్లాలోగల ఓ గ్రామస్థులు కఠినమైన నిబంధనలు పెట్టుకున్నారు. ఈ మేరకు గ్రామ పెద్దలు ఓ తీర్మానం చేశారు. ఆ నిబంధనల ప్రకారం.. గ్రామంలో ఎవరైనా వివాహం కాకుండా కలిసి ఉంటే ఏటా 500 యువాన్లు (సుమారు రూ.6 వేలు) జరిమానాగా చెల్లించాలి. అదేవిధంగా పెళ్లి కాకుండానే గర్భం దాల్చిన యువతి 3,000 యువాన్లు (రూ.38,472) పంచాయతీకి కట్టాలి. పెళ్లయిన తర్వాత 10 నెలల లోపే బిడ్డను కంటే కూడా అంతే మొత్తం ఫైన్ చెల్లించాలి. అదేవిధంగా ఇతర ప్రాంతానికి చెందిన వ్యక్తిని వివాహం చేసుకుంటే 1,500 యువాన్లు (సుమారు రూ.19 వేలు), దంపతులు గొడవపడి గ్రామ పెద్దల వద్దకు వస్తే ఇద్దరూ చెరో 500 యువాన్లు (సుమారు రూ.6 వేలు), మద్యం సేవించి గ్రామంలో గొడవ చేస్తే 3 వేల నుంచి 5 వేల యువాన్లు (రూ.38,472 నుంచి రూ.64,120), నిరాధార ఆరోపణలు, పుకార్లు సృష్టిస్తే 500



నుంచి 1,000 యువాన్లు (రూ.6,412 నుంచి రూ.12,824) జరిమానా చెల్లించాలని పెద్దలు నిర్ణయించారు. ఈ మేరకు ఓ బోర్డును తయారు చేసి గ్రామంలోని పంచాయతీ కార్యాలయం ముందు ఏర్పాటుచేశారు. సంప్రదాయ కుటుంబ విలువలు, నైతికతను కాపాడాలనే ఉద్దేశంతో ఈ నియమాలు అమలు చేస్తున్నట్లు వారు తెలిపారు. అయితే అందుకు సంబంధించిన ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో వెంటనే ఆ బోర్డును తొలగించారు.

# భారత్ దెబ్బకు పాక్ సైనికులు వణికిపోయారు

**ఇస్లామాబాద్:** దాయాది దేశం పాకిస్తాన్ అసలు రంగు బయట పడింది. లోన లొటారం పైన పటారం అన్న చందంగా ఇన్ని రోజులు ఆపరేషన్ సిందూర్‌పై పాక్ నేతలు చేసిన వ్యాఖ్యలతో ఒక్కసారిగా బొక్కబోర్లాపడ్డారు. భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్ సైన్యం బంకర్లలో దాక్కున్నారని ఏకంగా ఆ దేశ అధ్యక్షుడే ఒప్పుకోవడం సంచలనంగా మారింది. దీనికి సంబంధించిన వీడియో బయటకు వచ్చింది. పాకిస్తాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ తాజాగా ఓ బహిరంగ కార్యక్రమంలో మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్తాన్‌పై భారత్ దాడులు చేసింది. ఈ సందర్భంగా భారత్ దెబ్బకు పాకిస్తాన్ సైన్యం బంకర్లలో దాక్కున్నారు. ప్రాణాలు కాపాడుకునేందుకు అండర్ గ్రౌండ్‌లోకి వెళ్లారు. నన్ను కూడా బంకర్లలో దాక్కోవాలని సలహా ఇచ్చారు. కానీ, నేను అలా చేయలేదు అంటూ కామెంట్స్ చేశారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. మరోవైపు.. ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్ దాడులపై పాకిస్తాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్, ఆసిమ్ మునీర్ ఓవరాక్షన్ కామెంట్స్ చేసిన విషయం తెలిసిందే. ఆపరేషన్ సిందూర్‌ను పాక్ సైన్యం ధీటుగా ఎదుర్కొందని భారత్ యుద్ధ విమానాలనే కూల్చివేసినట్టు వ్యాఖ్యలు చేశారు. ఇక, తాజాగా జర్దారీ వ్యాఖ్యలతో పాక్ నేతలు, అధికారుల గాలి తీసినట్టు అయ్యింది. కాగా, పాకిస్తాన్ ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో సతమవుతోంది. ఆపై అధ్యక్షుడు జర్దారీ చేసిన ఈ ప్రకటన పాకిస్తాన్ బలహీనమైన స్థితిని హైలైట్ చేస్తుంది. తీవ్రమైన ఆర్థిక సంక్షోభం, పెరుగుతున్న ద్రవ్యోల్బణం, అప్పులతో సతమతమవుతున్న పాకిస్తాన్‌కు పటిష్టమైన ఆర్థిక వ్యవస్థ, దీర్ఘకాలిక సైనిక సంసిద్ధతకు సామర్థ్యం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో, పాకిస్తాన్ సైన్యం బంకర్లలో దాక్కోవడం దాని అంతర్గత అభద్రతా భావాన్ని, ఒత్తిడిని బహిర్గతం చేసింది.



**భారత్ దాడులు..**

ఇదిలా ఉండగా.. పహల్గాం ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్తాన్‌కు చావుదెబ్బ తగిలింది. పాక్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి మరీ దాడి చేయడంతో పెద్ద సంఖ్యలో ముష్కరులు హతమయ్యారు. ఉగ్రవాద స్థావరాలు, శిక్షణా కేంద్రాలు నేలమట్టమయ్యాయి. పాక్ వైమానిక కేంద్రాలు, యుద్ధ విమానాలు సైతం ధ్వంసమయ్యాయి. ఆపరేషన్ సిందూర్‌తో జరిగిన నష్టాన్ని పూడ్చుకోవడం ఇప్పట్లో సాధ్యం కాదని సాక్షాత్తూ పాకిస్తాన్ సైన్యమే చెబుతోంది. భారత సైన్యం సత్తా ఏమిటో పొరుగు దేశానికి తెలిసొచ్చింది. దాంతో ముందు జాగ్రత్త చర్యగా పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే) సరిహద్దు అయిన నియంత్రణ రేఖ(ఎల్ఓసీ) వద్ద భద్రతను కట్టుదిట్టం చేసింది. కీలక ప్రాంతాల్లో కౌంటర్%-%డ్రోన్ వ్యవస్థలను మోహరించింది. మరోసారి కవ్వింపు చర్యలకు పాల్పడితే సిందూర్ మళ్లీ ప్రారంభమవుతుందని భారత ప్రభుత్వం ఇప్పటికే హెచ్చరించింది. అందుకే ఆపరేషన్ సిందూర్ 2.0 భయం పాకిస్తాన్‌ను వెంటాడుతోంది.

## త్వరలోనే భారత్ నుంచి మలేరియాను పూర్తిగా తొలగిస్తాం




భారత్ నుంచి మలేరియాను త్వరలోనే పూర్తిగా తొలగిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. నేడు అహ్మదాబాద్‌లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నిర్వహించిన ఆలిండియా మెడికల్ కాన్ఫరెన్స్‌లో ఆయన ప్రసంగించారు. భారత్‌లో మలేరియా కేసులు 97 శాతం తగ్గాయని, అతి త్వరలో దేశం నుంచి పూర్తిగా మలేరియాను తరిమేస్తామని అన్నారు. ఆయుష్మాన్ భారత్, మిషన్ ఇంద్రధనుష్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల వల్లే ఈ విజయం సాధ్యమైందని ఆయన చెప్పారు. వికసిత్ భారత్-2047 లక్ష్యాన్ని సాధించాలంటే ఆరోగ్యవంతమైన ప్రజలు అవసరమని, అందుకు డాక్టర్లు.. ప్రభుత్వ పథకాల లక్ష్యం నెరవేరేలా కలిసి పనిచేయాలని కోరారు. భారత్ ఆరోగ్య రంగంలో తీసుకుంటున్న చర్యలు ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని చెప్పారు. దేశంలో గడిచిన ఐదేళ్లలోనే డెంగ్యూ మరణాల రేటును 1 శాతం, ప్రసూతి మరణాల సంఖ్య 25 శాతం తగ్గిందని షా వెల్లడించారు. 2014లో రూ.37 వేల కోట్లుగా ఉన్న కేంద్ర ఆరోగ్య బడ్జెట్ ఇప్పుడు రూ.1.28 లక్షల కోట్లకు పెరగడమే ఈ విజయాలకు కారణమని పేర్కొన్నారు.

## సబ్‌మెరైన్‌లో ప్రయాణించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



దేశ ప్రథమ పౌరురాలు, త్రివిధ దళాల సుప్రీం కమాండర్ ద్రౌపది ముర్ము జలాంతర్గామిలో ప్రయాణించారు. కర్ణాటకలోని కార్వార్ నౌకాదళ స్థావరం నుంచి కల్వరి శ్రేణి జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్‌షీర్ లో బయలుదేరారు. రాష్ట్రపతి వెంట నౌకాదళాధిపతి అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి ఉన్నారు. కల్వరి క్లాస్ జలాంతర్గామిలో రాష్ట్రపతి ముర్ము ప్రయాణించడం ఇదే తొలిసారి. గతంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం కల్వరి శ్రేణి సబ్‌మెరైన్‌లో ప్రయాణించారు. ఆ తర్వాత సబ్‌మెరైన్‌లో ప్రయాణిస్తున్న రెండో రాష్ట్రపతిగా ముర్ము గుర్తింపు పొందారు.

## జమ్మూలో 30 మంది పాకిస్థాన్ ఉగ్రవాదులు.. అప్రమత్తమైన భద్రతాబలగాలు..!



జమ్మూ ఏరియా లో 30 మందికి పైగా పాకిస్థానీ ఉగ్రవాదులు నక్కినట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. దాంతో భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి. ఉగ్ర స్థావరాలు గుర్తించడానికి కొండలు, అడవులు, మారుమూల లోయల్లో గాలింపు చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఉగ్రవాదులను ట్రాక్ చేయడానికి డ్రోన్లు, థర్మల్ ఇమేజర్లు, గ్రౌండ్ సెన్సార్లను మోహరించినట్లు అధికారులు తెలిపారు. జమ్మూలో ఉష్ణోగ్రతలు తీవ్రంగా పడిపోవడంతో ఉగ్రవాదులపై నిరంతర నిఘా కోసం పర్వత ప్రాంతాల్లో తాత్కాలిక నిఘా స్థావరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మరోవైపు జమ్మూ కశ్మీర్‌లో మంచు కురుస్తుండటంతో చొరబాట్లకు ఇదే అదునుగా భావించిన ఉగ్రమూకలు అంతర్జాతీయ సరిహద్దును దాటుకుని దేశంలోకి చొరబడేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ విషయాన్ని సరిహద్దు భద్రతా దళం అధికారులు వెల్లడించారు. అయితే ఉగ్రవాదుల చొరబాటు యత్నాలను తమ దళాలు తిప్పికొడుతున్నాయని అన్నారు. సరిహద్దుల్లో ఉగ్ర కదలికల నేపథ్యంలో కశ్మీర్‌లోని గుల్మార్గ్, సోనామార్గ్, దాల్ లేక్ ప్రాంతాలతో సహా పలు సున్నితమైన ప్రదేశాల్లో భద్రతా దళాలు, స్థానిక పోలీసులు ప్రత్యేక బృందాలను మోహరించినట్లు తెలిపారు.

## కొత్త పెళ్లి జోష్.. పార్టీ మత్తు నదిలో దూకుడు

**తిరువొత్తియూరు:** కన్యాకుమారి జిల్లా కలియక్కావిలై దగ్గరలోని మెదుగుమ్మల్ ప్రాంతానికి చెందిన ఇవాంజెరీ (28), లాయర్ అయిన ఇతనిపై పలు కొట్లాట కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. నెల క్రితం సాహినియా (25) అనే లాయర్‌ను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. కొత్త వరుడు ఇవాంజెరీ, ఈ సంవత్సరం క్రిస్మస్ పండుగను స్నేహితులతో కలిసి ఉత్సాహంగా జరుపుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఇందుకోసం 24వ తేదీన స్నేహితులతో కుళిత్తురైలోని ఓ ప్రైవేట్ మద్యం బార్‌కు వెళ్లి మద్యం విందులో పాల్గొన్నారు. అక్కడ అందరూ ఉత్సాహంగా మద్యం తాగారు. దీంతో మత్తులో ఉన్న ఇవాంజెరి మద్యం బార్ వెనుకకు వెళ్లాడు. మద్యం మత్తులో ఉన్న అతను అకస్మాత్తుగా తామ్రపరణి నదిలోకి దూకాడు. తర్వాత నీటిలో కొట్టుకుపోయాడు. దీంతో దిగ్భ్రాంతి చెందిన స్నేహితులు ఈ విషయాన్ని అగ్నిమాపక కేంద్రానికి తెలియజేశారు. స్థానిక అగ్నిమాపక సిబ్బంది శుక్రవారం సాయంత్రం ఓ ప్రాంతంలో అతడి మృతదేహాన్ని గుర్తించారు.



VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137